ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

రాజమహేంద్రవరం  fb.com/vaartha

Published from Rajahmundry, Vijayawada, Hyderabad, Visakhapatnam, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

27-8-2024 మంగళవారం సంపుటి: 30 సంచిక: 209 పేజీలు: 12 వెల: 6.50



ముంచేస్తున్న 'గాలి' 2లో
2030 నాటికి 76 నగరాల్లో భారీగా పెరగనున్న వాయు కాలుష్యం


భారత్‌లోని ఇద్దరు దౌత్యవేత్తలపై బంగ్లా వేటు 5లో


## 100 రోజుల ప్రణాళికతో
# పరిశ్రమలు కొత్తపుంతలు

### ఎంఎస్ఎంఇల అనుమతులకోసం కొత్త సింగిల్ విండో విధానం

### కొత్తగా మూలపేట, కుప్పం, చిలమత్తూరు, దొనకొండలో ఇండస్ట్రియల్ క్లస్టర్లు

### మరో 100 పారిశ్రామిక పార్కులు ఏర్పాటు: సిఎం చంద్రబాబు



**విజయవాడ.ఆగస్టు26,ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో పారిశ్రామిక రంగాన్ని అభివృద్ధి దిశలో వేగవంతంగా ముందుకు నడిపించడానికి శాయ శక్తుల కృషి చేస్తున్నట్లు సిఎం చంద్రబాబు నాయుడు స్పష్టం చేసారు. వంద రోజుల ప్రణాళి కను సిద్ధం చేసుకుని పారిశ్రామిక రంగంలో కొత్త పాలసీలు (విధానాలు) అమలులోకి తీసుకునే దిశలో ప్రభుత్వం అడుగులు పడుతున్నాయని చంద్రబాబు వెల్లడించారు. పారిశ్రామిక రంగాభివృద్ధి రాష్ట్ర ప్రభుత్వంపై ఆయన కార్యాలయం నుంచి విడుదలైన ప్రకటనలో పలు అంశాలు ప్రస్తావించారు. రాష్ట్రంలో నూతన పారిశ్రామిక పాలసీని రూపొందించే దిశలో దేశంలో పేరొందిన పారిశ్రామిక వేత్తలు, ఆయా రంగాల నిపుణులతో ప్రత్యేక టాస్క్‌ఫోర్సును రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ముఖ్యమంత్రి చంద్రబాబు చైర్మన్‌గా, కో-చైర్మన్ టాటా గ్రూప్ చైర్మన్ ఈ టాస్క్‌పోర్సు పని చేస్తోంది. నూతన ఇండస్ట్రియల్, ఎంఎస్ఎంఇ, ఫుడ్ ప్రాసెసింగ్, ఎలక్ట్రానిక్. ఐటీ అండ్ క్లౌడ్, టెక్స్‌టైల్, టూరిజం పాలసీలు తీసుకురానున్నారు. మెడ్‌టెక్ జోన్ సాధించిన విజయం స్పూర్తితో రాష్ట్రంలో మరో వంద పారిశ్రామిక పార్కులు తీసుకురావడానికి ఏర్పాట్లు చకచకా జరిగిపోతున్నాయి.

రాష్ట్రంలో కొత్తగా కుప్పం, మూలపేట, చిలమత్తూరు, దొనకొండలలో కొత్త ఇండస్ట్రీ క్లస్టర్స్ ఏర్పాటుకు ప్రణాళికలు సిద్ధం చేసారు. నూతనంగ ఏర్పాటుచేసే ఈ క్లస్టర్లులో ఎలక్ట్రానిక్స్, ఫార్మా, ఫుడ్ ప్రాసెసింగ్, హార్డ్‌వేర్ సంస్థలకు ప్రాధాన్యం ఇవ్వనున్నారు. ఇప్పటికే ఏర్పాటు చేసిన నక్కపల్లి, కొపర్తి, ఓర్వకల్లు, కృష్ణపట్టణంలో ఇండస్ట్రియల్ పార్కులు తమ ప్రభుత్వ అభివృద్ధి చేయనున్నట్లు సిఎం చంద్రబాబు తెలిపారు. పరిశ్రమలు, సేవలు, పర్యాటక రంగాల అభివృద్ధి ద్వారా ఉపాధి. మెరుగు కానున్న ప్రజల జీవన ప్రమాణాలు. క్వాలిటీ ప్రొడక్టవిటీ ద్వారా గ్రోత్. పారిశ్రామిక ప్రగతి సాధించిన రాష్ట్రాల్లో నిరంతర వృద్ధి. పారిశ్రామిక ప్రగతిపై కూటమి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి. రాష్ట్రంలో పెద్ద సంఖ్యలో యువతకు ఉపాధి కల్పించి వారి జీవన ప్రమాణాలను పెంచాలన్నదే లక్ష్యం. గత ఐదేళ్ల పాలనలో పారిశ్రామిక ప్రగతి సంగతి దేవుడెరుగు, ఉన్న పరిశ్రమలను రాష్ట్రంనుంచి తరిమివేయడంతో పెట్టుబడి >>2



## 1 నుంచి రాష్ట్రంలో
# రెవెన్యూ సదస్సులు
### - మంత్రి ప్రసాద్ రెడ్డి

**విజయవాడ ఆగస్టు 26 ప్రభాతవార్త ప్రతినిధి:** సెప్టెంబర్ 1 నుంచి రాష్ట్ర వ్యాప్తంగా రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తామని మంత్రి మండిపల్లి రాం ప్రసాద్‌రెడ్డి వెల్లడించారు. రెవెన్యూ శాఖలో ఆన్‌లైన్ ట్యాంపరింగ్, రికార్డుల తారుమారుపై గ్రామస్థాయిలో బాధితుల నుంచి అధికారులు ఫిర్యాదులు తీసుకొని పరిష్కరిస్తారని చెప్పారు. గడిచిన ఐదేళ్లలో రెవెన్యూ పరంగా ప్రజలు అనేక సమస్యల్ని ఎదుర్కొన్నారని అన్నారు. ఈ సభల్లో గ్రామస్థాయి అధికారుల నుంచి కలెక్టర్ వరకు పాల్గొంటారని చెప్పారు. టిడిపి కేంద్ర కార్యాలయంలో ప్రజాదర్బార్ నిర్వహించిన మంత్రి అక్కడికి వచ్చిన ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ప్రతి సమస్యను స్థానిక అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించనున్నట్లు తెలిపారు. రెవెన్యూ శాఖలో చోటు చేసుకున్న ప్రతి అక్రమాన్ని వెలుగులోకి తీస్తామన్నారు. అక్రమార్కుల భరతం పడతామన్నారు. రాష్ట్రంలో గత ప్రభుత్వ హయంలో భారీగా భూకబ్జాలు జరిగాయన్నారు. గత ప్రభుత్వ దోపిడి, దుర్మార్గపు చర్యలకారణంగా భూ సంబంధ సమస్యలపై ముఖ్యమంత్రి చంద్రబాబుకు, తనకు రోజుకు వేలకొద్ది అర్జీలు వస్తున్నాయని చెప్పారు. వైఎస్సార్సీ నేతలు తమ భూములను ఆక్రమించారంటూ రాష్ట్ర నలుమూలల నుండి ప్రజల నుండి ఫిర్యాదులు వచ్చాయన్నారు. 22 ఏ సెక్షన్ను వైఎస్సార్సీ నేతలు దుర్వినియోగం చేసి పెద్ద ఎత్తున భూ అక్రమాలకు పాల్పడ్డారని చెప్పారు. రీ సర్వే పేరుతో తమ వారికి లాభం చేకూర్చేలా వైఎస్సార్సీ నేతలు భూ రికార్డులను తారుమారు చేశారని ప్రతి రోజూ ఫిర్యాదులు వస్తున్నాయన్నారు. వీటన్నింటికీ పరిష్కారం చూపేందుకు ప్రతి గ్రామంలోనూ రెవిన్యూ సదస్సులు జరపాలన్న సిఎం చంద్రబాబు ఆదేశాలమేరకు పెద్ద రెవిన్యూ గ్రామాల్లో రోజంతా చిన్న రెవిన్యూ గ్రామాల్లో సగం >>2

## గనుల శాఖ మాజీ ఎండి వెంకట రెడ్డిపై
# విచారణ



### దర్యాప్తు ముమ్మరం చేసిన ఎసిబి

### గనుల తవ్వకాలు, విక్రయాలలో భారీగా అక్రమాలు జరిగినట్లు ఆరోపణలు

**విజయవాడ ఆగస్టు 26 ప్రభాతవార్త ప్రతినిధి:** గత ప్రభుత్వ హయంలో పలు అవినీతి, అక్రమాలకు, ఆర్థిక అరాచకత్వానికి సహకరించారనే ఫిర్యాదులు ఎదుర్కొంటున్న గనులశాఖ పూర్వ ఎండి విజి వెంకటరెడ్డిపై ఎసిబి విచారణకు ముమ్మరం చేసింది. ఇందుకు అవినీతి నిరోధక చట్టపరిధిలో అనుమతి లభించింది. దీంతో ఎసిబి ఆయన అక్రమాలపై విచారణ చేపట్టేందుకు అవినీతి నిరోధక చట్టంలోని సెక్షన్ 17ఏ కింద అనుమతి తీసుకుని చర్యలు చేపట్టింది. గత ప్రభుత్వ హయాంలో ఇసుక తవ్వకాలు, విక్రయాలు, టెండర్లు, ఒప్పందాలు ఇలా అన్ని దశల్లోనూ వెంకటరెడ్డి అక్రమాలకు పాల్పడ్డారన్న ఆరోపణలు ఉన్నాయి.

నాటి ప్రభుత్వ పెద్దల ఆదేశాలకు అనుగుణంగా ప్రైవేటు సంస్థలకు అనుచిత లబ్ధి చేకూర్చి ప్రభుత్వ ఖజానాకు భారీగా నష్టం కలిగించారన్న ఫిర్యాదులున్నాయి. ఇసుకకాంట్రాక్ట్ సంస్థలైన జెసికెసి, ప్రతిమ ఇన్‌ఫ్రా సంస్థల ఉల్లంఘనల్లో వెంకటరెడ్డి ప్రమేయంతో పాటు, సుప్రీంకోర్టు, హైకోర్టు ఎన్జీటీల్లో తప్పుడు సమాచారంతో కూడిన అఫిడవిట్ల సమర్పణ తదితర అంశాలపై ఎసిబి ప్రాథమిక విచారణ కొనసాగిస్తోంది. ఇప్పటికే పలు కీలక ఆధారాలను సేకరించింది.

వెంకటరెడ్డి గత రెండు నెలలుగా పరారీలోనే ఉన్నారు. సస్పెన్షన్ నోటీసులు అందజేయడానికి గనుల అధికారులు వెళ్లినా సరే ఆయన నివసించే చిరునామాల్లో ఎక్కడా అందుబాటులో లేరు. ఈ నేపథ్యంలో ఆయన కదలికలపై కూడా ఎసిబి గురిపెట్టింది. ఈనేపథ్యంలో ఈ నెల1న ఆయన్ను సస్పెండ్ చేసిన రాష్ట్ర ప్రభుత్వం ఆ అక్రమాలపై ఎసిబి విచారణకు ఆదేశించిన సంగతి తెలిసిందే. ఏ ప్రభుత్వ ఉద్యోగిపైనైనా విచారణ జరపాలంటే సంబంధిత దర్యాప్తు సంస్థ అవినీతి నిరోధక చట్టంలోని సెక్షన్ 17 ఏ ప్రకారం ముందస్తు అనుమతి తీసుకోవాలి. ఈ మేరకు ఎసిబి అధికారులు ఈ సెక్షన్ కింద ప్రభుత్వ ప్రధాన >>2

# సభ్యత్వంలో బిజెపి రికార్డు



సోమవారం రాజమహేంద్రవరంలో బిజెపి సభ్యత్వ కార్యక్రమంలో పాల్గొన్న ఎంపి పురందేశ్వరి

### దేశంలో 18 కోట్ల మంది సభ్యులున్న ఏకైక పార్టీ

### 2014లోనే ప్రపంచంలో అతిపెద్ద పార్టీగా అవతరణ

### రాజమహేంద్రవరంలో సభ్యత్వ నమోదు ప్రారంభించిన పార్టీ అధ్యక్షురాలు పురందేశ్వరి

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, ఆగస్టు 26, ప్రభాతవార్త:** యావత్ భారతదేశంలో 18 కోట్లు సభ్యత్వాలు ఉన్న ఏకైక పార్టీ బిజెపి అని, బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు, రాజమండ్రి ఎంపి దగ్గుపాటి పురందేశ్వరి అన్నారు. తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరం బిజెపి కార్యాలయంలో ఎంపి పురందేశ్వరి ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపి పురందేశ్వరి మాట్లాడుతూ రాజ్యాంగం ప్రకారం ప్రతీ మూడు సంవత్సరాలకు ఒకసారి సభ్యత్వ నమోదు జరగడం సర్వసాధారణమని, ఆరు సంవత్సరాల కొకసారి సంపూర్ణంగా సభ్యత్వ నమోదు కార్యక్రమం పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నామన్నారు. 2014లో నిర్వహించిన సభ్యత్వ నమోదులో ఆన్‌లైన్‌ల్లో సభ్యత మొదటి సారిగా ప్రవేశపెట్టామని తెలిపారు. ప్రజల వద్దకు భారతీయ జనతా పార్టీ సిద్ధాంతాలు బిజెపి దేశానికి చేసిన సేవలను పలు అంశాలు సభ్యత్వ నమోదు సమయంలో అప్పట్లో వివరించడం జరిగిందని తెలిపారు. చైనాకు సంబంధించిన కమ్యూనిష్టు పార్టీ ప్రపంచంలోనే తొమ్మిది కోట్ల మంది సభ్యుల తోటి అతిపెద్ద పార్టీగా ఉంటే 2014లో భారతీయ జనతా పార్టీ 11 కోట్ల మంది కొత్త సభ్యులు నమోదు చేసి ప్రపంచంలోనే అతిపెద్ద పార్టీ భారతీయ జనతా పార్టీ ఆవిర్భవించిందని పురందేశ్వరి వివరించారు.

ఏలాంటి అవినీతి మరక లేకుండా ప్రజాహితంగా పనిచేశామని యావత్ భారతదేశంలో ఈ రోజుకి సభ్యుల సంఖ్య 18 కోట్ల మంది ఉన్నారని, 1980లో ఇద్దరి పార్లమెంట్ సభ్యులతో మొదలైన ప్రస్థానం, 240 మంది పార్లమెంట్ సభ్యులను గెలిపించుకోవడం జరిగిందన్నారు. ఇండియా ప్రతి పక్ష కూటమి దుష్ప్రచారాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లారని భారతీయ జనతా పార్టీ అధికారంలోకి తీసుకొస్తే సంపూర్ణంగా రాజ్యాంగాన్ని రద్దు చేస్తారని దుష్ప్రచారం చేశారని చర్చిల్ని, మసీదుల్ని కూల్చేస్తారని రిజర్వేషన్లు తీసివేస్తారని కావాలని దుష్ప్రచారం చేశారని అందువల్లనే సీట్లు తగ్గాయని పురందేశ్వరి తెలిపారు. భారతీయ జనతా పార్టీ రాజ్యాంగం మార్చే ప్రశక్తే లేదని రాజ్యాంగానికి కట్టుబడి పనిచేసే పార్టీ భారతీయ జనతా పార్టీ అన్నారు. ఏనాడు మసీదులు, చర్చిలు కూల్చాలని గాని, రిజర్వేషను ఎత్తివేయాలని గాని బిజెపి ఎప్పుడు ఆలోచించలేదన్నారు.

జమ్ము కాశ్మీర్లో ఇండి అలైన్స్‌లో భాగంగా కాంగ్రెస్, నేషనల్ కాన్ఫరెన్స్, పిడిపి ఉమ్మడి మేనిఫెస్టో తీసుకొచ్చారని మమ్మల్ని అధికారంలోకి తీసుకొస్తే 370 ఆర్టికల్ని మళ్లీ తీసుకొస్తామని చెప్పారన్నారు. దేశాన్ని విభజించాలనే ఆలోచన ధోరణి వాళ్లదని పురందేశ్వరి విమర్శించారు. సిఎఎ, త్రిపుల్ తలాక్ రద్దు, వక్ బోర్డు అమెండ్మెంట్స్ అనేక నిర్ణయాలను బిజెపి తీసుకుందన్నారు. ఈ కార్యక్రమంలో సోము వీర్రాజు, అనపర్తి ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## వచ్చే నెల మరో 75
# అన్న క్యాంటీన్లు

### పరిశ్రమలతోనే ఆర్థిక పరిస్థితి మెరుగు: మంత్రి నారాయణ

**తిరుమల,ఆగస్టు 26, ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో కార్మిక, కర్షక, నిరుపేదలకు మూడుపూటలా కడుపునిండా అన్నంపెట్టేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్న క్యాంటీన్లు ఏర్పాటు ముఖ్య ఉద్దేశ్యమని రాష్ట్ర పురపాలకమంత్రి పి.నారాయణ తెలిపారు.

రాష్ట్రంలో ఎన్‌డిఎ కూటమి ,టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండునెలల్లో 100 అన్న క్యాంటీన్లు తెరచి పేదలకు అన్నం పెడుతుండటం ఆనందంగా ఉందన్నారు. సెప్టెంబర్ 13నాటికి మరో 75అన్నక్యాంటీన్లు ప్రారంభమవుతాయని తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌కు పరిశ్రమలు తీసుకు వచ్చేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కృషి చేస్తున్నారని, రాష్ట్రానికి పరిశ్రమలుతోనే ఆర్థికంగా అభివృద్ధి, యువతకు ఉపాధి ఉద్యోగాలు లభిస్తాయన్నారు. సెప్టెంబర్‌నాటికి టిడిఆర్ బాండ్ల అక్రమాలు తేలుస్తామన్నారు. >>2

## సినర్జీస్ ఘటనలో మరో ఇద్దరు
# మృతి

### వారి కుటుంబాలకు కోటి పరిహారం

**విశాఖపట్నం ఆగస్టు 26, ప్రభాతవార్త:** సినర్జీస్ ప్రమాదంలో గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మరో ఇద్దరు సోమవారం మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. శనివారం చికిత్స పొందుతూ జార్ఖంగ్‌కుకు చెందిన రొయ్య అంగిరియా (22) మృతి చందగా మరో ఇద్దరు సోమవారం మృతి చెందారు. మరొకరు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. శుక్రవారం పరవాడ ఫార్మాసిటీలో సెనర్జిస్‌లో యాక్టివ్ ఇన్‌గ్రేడియంట్స్‌లో ప్రమాదం జరిగింది ఈ సంఘటనలో నలుగురు కార్మికులు రోయా అంగిరియా, కె.సూర్యనారాయణ, పి.లాల్‌సింగ్, కె.వైభవ్ తీవ్ర గాయాల పాలైయ్యారు. దీంతో వారిని చికిత్స కోసం వీరిని ఇండస్ ఆసుపత్రిలో చేర్పించారు.

**మృతుల కుటుంబాలకు రూ.కోటి పరిహారం**

సినర్జీస్ కంపెనీ బాధితులకు పరిహారం ఇస్తున్నట్లు హోంమంత్రి అనిత తెలిపారు. ఈ ప్రమాదంలో మృతి చెందిన ముగ్గురి కుటుంబాలకు రూ.కోటి చొప్పున పరిహారం ఇస్తున్నట్లు చెప్పారు. అచ్యుతాపురం సెజ్, పరవాడసినర్జీస్ కెంపెనీ ఈ రెండు ప్రమాదాల్లోనూ బాధితులను ఆదుకున్నది కూటమి ప్రభుత్వ మేనన్నారు. కార్మికుల కుటుంబాలను అడ్డం పెట్టు కొని వైఎస్సార్సీ నేతలు రాజకీయం చేస్తున్నారని విమర్శించారు. ప్రమాదం జరిగిన కొన్ని గంటల్లోనే సిఎం చంద్రబాబువచ్చి బాధితులకు భరోసా కల్పించారని గుర్తుచేసారు.

# ఘాట్‌లో ఘోర ప్రమాదం



ప్రమాదంలో నుజ్జునుజ్జయిన కారు

### కారును ఢీకొన్న లారీ

### ఐదుగురు అక్కడికక్కడే మృతి

### కర్నూలు-చిత్తూరు జాతీయ రహదారిపై గువ్వల చెరువు వద్ద దుర్ఘటన

**రామాపురం, ఆగస్టు 26, ప్రభాతవార్త:** కర్నూలు - చిత్తూరు జాతీయ రహదారిలోని రామాపురం మండలం గువ్వలచెరువు ఘాట్‌రోడ్డులోని నాలుగో మలుపు వద్ద కారు లారీని ఢీకొని వెంకటమ్మ, నాగలక్ష్మి, నాగయ్యతో పాటు లారీ డ్రైవరు కార్ డ్రైవరు మృతి చెందినట్లు రామాపురం ఎస్ఐ వెంకటసుధాకర్‌రెడ్డి తెలిపారు. పోలీసుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. వైఎస్ఆర్ జిల్లా చక్రాయపేట మండలం కొండివారిపల్లె కుప్పం గ్రామానికి చెందిన చిన్న వెంకటమ్మ భర్త సత్యనారాయణ ఇటీవల చనిపోగా వెంకటమ్మ తన వరుసకు కోడలు ఐన నాగలక్ష్మి తమ్ముడు నాగయ్యతో కలిసి కారు బాడుగకు తీసుకుని కారులో వేంపల్లె, కడప నుండి చక్రాయపేటకు వెళుతుండగా గువ్వలచెరువు ఘాట్‌రోడ్డు వద్దకు రాగానే రాయచోటివైపు నుంచి కడప వైపు వెళ్తున్న అమరరాజా బ్యాటరీకి చెందిన లారీ ఢీకొని డ్రైవర్‌తో సహా ఐదుగురు మర >>2

# 25 మంది మావోయిస్టుల లొంగుబాటు



**బీజాపూర్, ఆగస్టు 26:** ఛత్తీస్‌గఢ్‌లోని బిజాపూర్‌జిల్లాలోపెద్ద సంఖ్యలోనక్సలైట్లు పోలీసుల ఎదుట లొంగిపోయారు. వీరిలో ఐదుగురిపై మొత్తంగా 28 లక్షల రూపాయల రివార్డు ఉన్నట్లు పోలీసులు వెల్లడించారు. కమ్యూనిస్టుపార్టీ ఆఫ్ ఇండియా (మావోయిస్టు)కు చెందిన వీరంతా గంగ్లూర్, బైరామ్‌గఢ్ ఏరియా కమిటీల్లో క్రియాశీలకంగా పనిచేసేవారని వీరిలో ఇద్దరు మహిళలు కూడా ఉన్నట్లు బిజాపూర్ ఎస్పీ జితేంద్రకుమార్‌యాదవ్ తెలిపారు.

శంబటిమడ్కం(23), జ్యోతి పునెం(27) మహేశ్ తేలంపై ఒక్కొక్కరి తలపై రూ.8 లక్షలచొప్పున రివార్డు ఉందన్నారు. శంబటి అనే మహిళ 2012నుంచి ఉద్యమంలోచురుగ్గా ఉండేవారని 2020లో సుక్మా జిల్లాలో 2021లో బిజాపూర్‌లో భద్రతా సిబ్బందిపై జరిగిన భారీ దాడుల ఘటనల్లో ఆమెపాత్ర ఉందని తెలిపారు. విష్ణుకర్తమ్ అలియాస్‌మోను, జైదేవ్ >>2



## రహదారి భద్రతకు
# ప్రత్యేక చర్యలు

### ప్రమాదాల నివారణపై దృష్టిపెట్టిన ప్రభుత్వం

**విజయవాడ ఆగస్టు 26 ప్రభాతవార్త ప్రతినిధి:** రహదారి ప్రమాదాల నివారణపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టిని పెట్టింది. రాష్ట్రంలో ఎక్కువగా ప్రమాదాలు జరుగుతున్న ప్రాంతాలను గుర్తించి అక్కడ ప్రత్యేక భద్రతా చర్యలు తీసుకుంటుందని సిఎం చంద్రబాబునాయుడు తెలిపారు. గత కొన్నేళ్లుగా తరచూ ఒకే ప్రాంతంలో పలు ఘోర ప్రమాదాలు జరిగాయి. అలాంటి 47 ప్రధాన బ్లాక్ స్పాట్లను గుర్తించిన అధికారులు వీటి నివారణకు తక్షణమే 2.87 కోట్ల నిధులు ఇవ్వాలని అడిగినా వైఎస్సార్సీ ప్రభుత్వం ఇవ్వలేదు. కనీసం రోడ్లపై వేసే రంగులకూ నిధులు విదల్చని దుస్థితి. నిధులు అధికారాలు లేక, రోడ్ సేఫ్టీ కౌన్సిళ్లు నిర్వీర్యమయ్యాయి. ప్రమాదం జరగని, ప్రాణాలు పోనీ రోజంటూలేదు. గత ఐదేళ్లలో వైఎస్సార్సీ ప్రభుత్వ నిర్లక్ష్యంతో గంటకు ఇద్దరు రోజుకు 58 మంది, నెలకు 1700 ఏడాదికి సగటున 20వేలకు పైగానే ప్రమాదాల కారణంగా రోడ్డున పడ్డారు. రహదారులు రోజూ నెత్తురోడుతున్నా అడ్డుకట్ట వేయడంలో గత ప్రభుత్వం ఘోరంగా విఫలమైంది. నివారణపై కనీస శ్రద్ధ చేపలేదు. వాహనదారులకు భద్రత భరోసా కల్పించే విధిని విస్మరించారు. ప్రభుత్వం నుంచి నిధులు రాక పనులు పూర్తికాక రోడ్లు ప్రమాదాలకు నిలయాలయ్యాయి. దీంతో ఇప్పటికీ రోడ్లపై రక్తపాతం కొనసాగుతూనే ఉంది. కూటమి ప్రభుత్వం రహదారి ప్రమాదాల నివారణపై దృష్టి పెట్టింది.

సిఎం చంద్రబాబు రోడ్ సేఫ్టీ కౌన్సిళ్ల బలోపేతానికి నిర్ణయించారు. తరచూ ప్రమాదాలు జరిపే ప్రదేశాలను గుర్తించి భద్రతా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. తనిఖీలు, జరిమానాలు ద్వారా వచ్చే సొమ్ములో 30 శాతాన్ని రోడ్ సేఫ్టీ కౌన్సిల్‌కు నిధిగా కేటాయించాలన్నా నిబంధనలు ఉన్నా జగన్ సర్కార్ పట్టించుకోలేదన్నారు. అందుకే ఏటా కనీసం 100కోట్ల రూపాయలు రోడ్‌సేఫ్టీ కౌన్సిల్‌కు జమ చేయాలని తొలి విడతగా 40 కోట్లనిధులు విడుదల చేస్తున్నట్లు సిఎం తెలిపారు. దీంతో రోడ్ సేఫ్టీ కౌన్సిల్ ద్వారా త్వరలోనే బ్లాక్ స్పాట్ల నిర్మూలన కార్యక్రమాన్ని చేపట్టమన్నారు. రోడ్లపై అతి వేగంగా వస్తోన్న వాహనా >>2




మంచినీటిని పరిశీలిస్తున్న మంత్రి సవిత

# తీరు మారకపోతే కఠిన చర్యలు

>> ఆమె అసహనం వ్యక్తం చేశారు. స్టాక్ రిజిస్టర్లలో సరుకుల వివరాలు చూపకపోవడంపై మండిపడ్డారు. నెల రోజుల నుండి సరుకుల వివరాలు రిజిస్టర్‌లో పొందుపర్చకపోవడంపై మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. బియ్యం బస్తాలను పరిశీలించగా పురుగులు వుండడాన్ని మంత్రి గమనించారు. ఇటువంటి బియ్యాన్ని పిల్లలకు వండి పెడుతున్నారా అని వార్డెన్‌పై ఫైర్ అయ్యారు. బియ్యాన్ని బాగా శుభ్రం చేసిన తరువాత విద్యా ర్థులకు వండి పెట్టాలని ఆదేశించారు. రిజిస్టర్లు సక్రమంగా నిర్వహిం చకపోతే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. మెను సక్రమంగా అమలు చేయాలన్నారు. అనంతరం విద్యార్థుల విశ్రాంతి గదులను, బెడ్లను పరిశీలించారు. హాస్టల్‌లో విద్యుత్ సదుపాయంతో పాటు ఫ్యాన్లు లేకపోవ డంపై మంత్రి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గాలి వెలుతురు లేకుండా విద్యార్థులు ఎలా పడుకుంటారని వార్డెన్‌ను నిలదీశారు. తక్షణం గదుల్లో ఫాన్యులు, విద్యుత్ సదుపాయం కల్పించాలని మంత్రి ఆదేశించారు.

**భయం లేకుండా నాకు ఫిర్యాదు చేయండి :** రెసిడె న్షియల్ సిబ్బందిని బయటపెట్టి తరగతి గదుల తలుపులు వేసి విద్యార్థులతో మంత్రి సవిత మాట్లాడారు. సిఎం చంద్రబాబునాయుడు మీ బాగోగుల కోసం లక్షల రూపాయలు వెచ్చిస్తున్నా రని ప్రతి రూపాయి కూడా మీకు చేరాలన్నది తమ ప్రభుత్వ ఉద్దేశ్యమన్నారు. భోజనం సరిగా పెడుతున్నారా చదువు బాగా చెబుతున్నారా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఏఏ ఆటలు ఆడుతున్నారని ఆరా తీశారు. ఏ చిన్న సమస్య వచ్చినా తనతో చెప్పాలని విద్యార్థులకు మంత్రి సూచించారు. సమస్యలను స్వయంగా తన ఫోన్ నెంబర్‌కు కాల్ చేసి చెప్పాలని విద్యార్థులకు మంత్రి ఫోన్ నెంబర్ ఇచ్చారు. భయం లేకుండా ఏ సమస్య వున్నా తన దృష్టికి తీసుకరావాన్నారు. మన రాజధాని ఏది, మన ముఖ్యమంత్రి ఎవరూ, మన విద్యాశాఖామంత్రి ఎవరూ అని విద్యార్థులను అడిగి మంత్రి సవిత తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఏలేశ్వరం గురుకుల పాఠశాల విద్యార్థులంతా క్షేమం: మంత్రి డోలా

**విజయవాడ ఆగస్టు 27 ప్రభాతవార్త ప్రతినిధి:** కాకినాడ జిల్లా ఏలేశ్వరం గురుకుల పాఠశాల విద్యార్థుల అస్వస్థత ఘటనపై రాష్ట్ర సాంఘిక సంక్షేమ మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి విచారం వ్యక్తం చేశారు. ఘటనపై కాకినాడ జిల్లా కలెక్టర్ అధికారులతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకుని విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించాలని మంత్రి ఆదేశించారు. ఘటనపై ఎప్పటిప్పుడు అధికారులతో మాట్లాడి విద్యార్థుల ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులంతా క్షేమంగా ఉన్నారని, విద్యార్థుల తల్లిదండ్రుల ఆందోళన చెందాల్సిన అవసరం లేదని మంత్రి డోలా శ్రీ బాల వీరాం జనేయ స్వామి అన్నారు.

విద్యార్థులు అందరికి మెరుగైన వైద్యం అందుతుందన్నారు. ఈ ఘటనపై విచారణ జరుగుతుందన్నారు. ఈ గురుకుల ఆశ్రమాన్ని తనిఖీ చేస్తామన్నారు. గురకుల పాఠశాలల్లో పరిస్థితులను సమీక్షించి తగిన చర్యలు తీసుకుంటున్నామన్నారు.

# వికసిత్ ఏపి కోసం ప్రణాళిక

>> ఆదాయం పెరుగుతుంది.పేదల జీవనం మెరుగవుతుందన్నారు.సంపద సృష్టి పాలసీ 2047 విజన్ డాక్యుమెంట్ చూశారన్నారు. వికసిత్ ఆంధ్రప్రదేశ్-2947 కోసం విజన్ డాక్యుమెంట్ రూపకల్పనను రాష్ట్ర ప్రభుత్వం చేపట్టింది.పట్టిసీమ ద్వారా జరిగిన నదుల అనుసంధాన ఫలితాన్ని ఇప్పుడు ఆంధ్రప్రదేశ్ రైతులు ఆస్వాదిస్తున్నారు.రాష్ట్రంలో పొలిటికల్ గవర్నెన్స్ అనేది ఉండాలి. దాన్ని 1995 లో అమలు చేశాం. మళ్లీ ఆ విధానం అమల్లో ఉండాలి. అమెరికాలో అమెరికన్స్ 65,900 డాలర్ల తలసరి ఆదాయం పొందుతుంటే భారతీయులు 1,19లక్షల డాలర్ల తలసరి ఆదాయం పొందుతున్నారు. పాలసీలు ఇచ్చే ఫలితాలకు ఇదొక ఉదాహరణ. విభజన కష్టాలు అధిగమించి మనం ముందుకు పోతున్న సమయంలో 2019లో జగన్ వచ్చి రాష్ట్రాన్ని 20ఏళ్ల 20 ఏళ్ల వెనక్కు తీసుకువెళ్లారు. కేంద్ర ఆర్థిక ప్రణాళికలో మన రాష్ట్రానికి కీలకంగా అమరావతి అభివృద్ధి,పోలవరం నిర్మాణ వేగానికి సహకరించే విధంగా రూ.15వేల కోట్లు ప్రకటించారు.ఇది మనకు కొంత ఊరట.నీతి ఆయోగ్ సమావేశంలో తాము పోలవరం నిర్మాణానికి రూ.12500 కోట్లు నిధులు కేటాయించాలని కోరాము. కొత్త డయాఫ్రమ్‌వాల్ నిర్మాణానికి ప్రతిపాదన చేసామన్నారు. గతంలో కేంద్ర ప్రభుత్వం మిషన్‌మోడ్‌లో స్వర్ణచతుర్భుజి ద్వారా దేశవ్యాప్తంగా రహదారుల అనుసంధానం చేసినట్లుగానే ఇప్పుడు నదుల అనుసంధానానికి ప్రత్యేక ప్రాధాన్యం ఇవ్వాలి. ఇందుకోసం జాతీయస్థాయి రోడ్ మ్యాప్ రూపొందించాలి. తద్వారా జలాలపరంగా భవిష్యత్తులో ఎదుర్కొనే సమస్యలనూ పరిష్కరించవచ్చు. ఇంతవరకు ప్రభుత్వాలు అమలు చేసిన ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్య విధానంతో దేశం ఎలా లబ్ది పొందిందో అందరూ చూశారని ఇప్పుడు ఇందులో ప్రజలను కూడా భాగస్వాములను చేయాలని కోరారు. వికసిత్ భారత్ 2047 లో భాగంగా వికసిత్ ఏపీ 2047 విజన్ డాక్యుమెంట్ రూపకల్పన చేపట్టింది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వికసిత్ ఏపీ 2047లోని అంశాలను నీతి ఆయోగ్ ప్రతినిధుల భేటీలో ప్రస్తావించారు. వికసిత్ భారత్, వికసిత్ ఏపీ లక్ష్య సాధనకు అమరావతి, పోలవరం ప్రాజెక్టులు ఏ విధంగా ఉపకరిస్తాయో చెప్పారు. జీడీపీ గ్రోత్ రేట్ పెరుగుదలకు తాము పెట్టుకున్న టార్గెట్ చేరుకునేందుకు రూపొందించిన ప్రణాళికలను నీతి ఆయోగ్ సమావేశంలో వివరించారు ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు. సేవారంగ అభివృద్ధికి ఏపీలో ఉన్న అవకాశాలను ప్రత్యేకంగా ప్రస్తావించారు. డిజిటల్ కరెన్సీ ఆవశ్యకతను నీతి ఆయోగ్ ప్రతినిధుల భేటీలో ముఖ్యమంత్రి చంద్రబాబు వివరించారు. పరిశ్రమలు పునరుత్పాదక విద్యుదుత్పత్తి కేంద్రంగా ఏపీని తీర్చి దిద్దేలా చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు.

ఏపీని అంతర్జాతీయ పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేసేలా కార్యాచరణ రూపొందిస్తున్నామన్నారు. రాష్ట్రం లోని వివిధ నగరాలను గ్రోత్ సెంటర్లుగా మార్చే ప్రణాళిక, అందరికీ అత్యాధునిక వైద్యసేవలు అందేలా చర్యలు చేపడుతున్నామని చెప్పారు. పర్యావరణ అనుకూల అభివృద్ధి పై దృష్టి పెట్టేలా ప్రణాళికలను సీఎం వివరించారు. డిజిటల్ గవర్నెన్స్ ఆర్థికాభివృద్ధికి ఏపీని ఓ నమూనాగా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసు కుంటున్నా మన్నారు.

# రైల్వే సిబ్బందికి పెన్షన్‌గా సగం జీతం

>> అలాగే దాదాపు అన్ని రాష్ట్రాలతోనూ చర్యలు జరిపిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సంస్థలకు సైతం ప్రాధాన్యం ఇచ్చారన్నారు. సున్నితమైన ఈ అంశాన్ని ప్రధాని చిత్తశుద్ధితో సిబ్బంది ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని సముచిత నిర్ణయం తీసుకున్నారన్నారు. కమిటీ సిఫార్సుల మ ఏరకు ఏకీకృత పింఛన్ పథకాన్ని కేంద్ర ప్రభుత్వం ఆమోదించిందన్నారు. పాతికేళ్ల సర్వీసు పూర్తి చేసుకున్న ఉద్యోగికి అతని సర్వీసులో చివరి ఏడాదికి ముందు ఉ న్న సగటు మౌలిక వేతనంతో లెక్క కట్టి ఇందులో సగభాగం యాభై శాతం వరకు కేంద్ర ప్రభుత్వం సిబ్బందికి పెన్షన్‌గా నిర్ధారించనున్నట్లు ఆయన త ఎలిపారు. యుపిఎస్ స్కీమ్ ద్వారా దేశ వ్యాప్తంగా 23 లక్షల మంది కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు ఉండగా, దక్షిణ మధ్య రైల్వే జోన్‌లో63 వేలమంది, గుంతకల్లు రైల్వే డివిజన్ పరిధిలో మొత్తం 15,013 సిబ్బంది ఉండగా వీరిలో 3,313 మంది పాతపెన్షన్ పథకంలో కొనసాగుతుండగా, 2004 జనవరి 01 తర్వాత ఎంపికైన 11,700 మంది సిబ్బందికి 2025 ఏప్రిల్ 01, నుంచి అమలులోకి రాబోతున్న యుపిఎస్ పథకం ద్వారా 75 శాతం మందికి లబ్ధి చేకూరుతుందని వివరించారు. పదేళ్ల సర్వీస్ చేసిన సిబ్బందికి కనీస పెన్షన్‌గా 10వేల రూపాయల పెన్షన్ లభిస్తుందన్నారు. సర్వీసులో ఉండి మృతి చెందిన ఉద్యోగి భార్యకు 60 వాతం పెన్షన్ చెల్లించడం జరుగుతుందన్నారు. సమావేశంలో పిఆర్ఐ హేమంత్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## అర్చకుల వేతనం ఇక రూ.15 వేలు

>> రు. ఆలయంలో వారందించే సేవలను గుర్తించి రూ.10వేల వేతనం వచ్చే అర్చకులకు ఇకపై రూ.15వేలు,ఆలయాల ధూపదీప నైవేద్యాలకు ఇచ్చే మొత్తం రూ.5 నుంచి రూ.10వేలకు పెంపు, నిరుద్యోగ వేద విద్యార్థులకు నెలకు రూ.3వేలు భృతి కల్పించామన్నారు.నాయీ బ్రహ్మణులకు కనీస వేతనం రూ.24వేలు ఉండేలా చర్యలు తీసుకుంటామన్నారు. దేవాలయ ఆస్తు పరిరక్షణ కమిటీలు ఏర్పాటు చేస్తామన్నారు. పరిశుభ్రత, ప్రసాదంలో నాణ్యత, ప్రశాంత వాతావరణం కనిపించేలా చర్యలు చేపడతామన్నారు.సింహాచలం పంచగ్రామాల సమస్యకు శాశ్వత పరిష్కరం కోసం చర్యలు తీసుకుంటామన్నారు.టీటీడీలో అధికార దుర్వినియోగానికి పాల్పడిన వారికి చర్యలు తప్పవన్నారు.శ్రీకనకదుర్గమ్మ ఆలయాన్ని అభివృద్ధి చేస్తామన్నారు.



మంగళవారం విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సత్యప్రభ

# కలుషితాహారంతో 60 మంది విద్యార్థులకు అస్వస్థత

>> అన్నారు. మంగళవారం ఏలేశ్వరం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గురుకుల బాలికల పాఠశాల విద్యార్థినిలను జిల్లాకలెక్టర్ షణ్మోహన్, ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభతో కలిసి పరామర్శించారు. ఏలేశ్వరం సామాజిక ఆరోగ్య కేంద్రంలో చికిత్స పొందుతున్న విద్యార్థినిలతో స్వయంగా మాట్లాడి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణకు అందిసు_న్న చర్యలను వైద్యులను అడిగి తెల్సుకున్నారు. అనంతరం ఏలేశ్వరం మున్సిపాలిటీ పరిధిలో ఉన్న ఆంధ్రప్రదేశ్ సాంఘిక సంక్షేమ శాఖ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల, కళాశాల వసతి గృహం వద్ద తాగు నీరు, భోజనశాల, వంటగది ఇతర పరిసర ప్రాంతాలను గురుకుల పాఠశాల అధికారులు,వైద్య ఆరోగ్యం,రెవెన్యూ, ఆర్‌డ బ్ల్యూఎస్,ఫుడ్ కంట్రోల్ అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ షణ్మోహన్, ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ పరిశీలించి, పూర్వపరాలను విచా రించారు. వసతి గృహాల్లో ఇటువంటి సంఘట నలు పునరావృతం కాకుండా పరిశుభ్రత పాటిం చడంతో పాటు సుర్యక్షిత మంచినీరు అందించాలని అధికారులకు తెలిపారు.

**విద్యార్థులంతా సురక్షితం: కలెక్టర్ షణ్మోహన్ సగిలి**
అస్వస్థతకు గురైన ఏలేశ్వరం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గురుకుల బాలికల పాఠశాల విద్యార్థులు అంతా క్షేమంగానే ఉన్నారన్నారు. తల్లిదండ్రుల ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఆయన తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం కొణిదెల పవన్ కళ్యాణ్ ఈ విషయంపై ప్రత్యేక దృష్టి పెట్టారని, ఏ ఒక్క విద్యార్థికి కూడా ఎటువంటి ఇబ్బంది లేకుండా చూడాలని ఆదేశించినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు.

**ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా అప్రమత్తతో వ్యవహరించాలి: ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ:** ఏలేశ్వరం గురుకుల పాఠశాల వసతి గృహంలో ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా గురుకుల పాఠశాల అధికారులు అప్రమత్తతో వ్యవహరించాలని ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ అన్నారు. వసతి గృహంలో పరిశుభ్రత పాటించడంతో పాటు సురక్షిత మంచినీరు విద్యార్థులకు అందించాలన్నారు. అస్వస్థతకు గురైన గురుకుల పాఠశాల విద్యార్థులకు ఏలేశ్వరం సీహెచ్‌సీలో చికిత్స అందించడం జరుగుతుందన్నారు. చికిత్స పొందుతున్న ప్రతీ ఒక్క విద్యార్థికి ఒక్కొక్క వైద్య సిబ్బందిని పెట్టడం జరిగిందని ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ తెలిపారు. ప్రస్తుతం విద్యార్థులకు ఎటువంటి ఇబ్బంది లేదని, అందరూ ఆరోగ్యంగా ఉన్నట్లు ఆమె తెలి పారు. తాగునీరు, ఆహారం పరీక్షలకు పంపిం చడం జరిగిందని, ఫలితాలనంతరం జిల్లా కలెక్టర్ తగు చర్యలు తీసుకోవడం జరుగు తుందన్నారు. ఈ సందర్భంలో జిల్లా కలెక్టర్ వెంట జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ జె. నరసింహ నాయక్,డీసీహెచ్‌ఎస్‌ఓ డాక్టర్ స్వప్న, ఏలేశ్వరం ఎంపిపి గొల్లపల్లి నరసిం హమూర్తి, కమిషన్ కె.శివప్రసాద్,తహసీల్దార్ ఆర్‌వి వెంకటేశ్వర రావు,వైద్యఅధికారులు తదితరులు పాల్గొన్నారు.

**'15 రోజుల క్రితమే హెచ్చరించిన మీడియా'**
ఇదే గురుకుల పాఠశాలలో గత 15 రోజుల క్రితం మీడియా ప్రతినిధులు సందర్శించి అక్కడి పరిసరాలు పరిశుభ్రంగా లేని కారణంగా ఇంచార్జి ప్రిన్సిపాల్‌కు విషయం తెలిపారు. దానిని తేలిగ్గా తీసుకున్నారు.ఇలాంటి సంఘటనలు జరుగుతాయని ముందుగానే ఊహించిన మీడియా ప్రతినిధులు ఆరోజు పాఠశాల యాజమాన్యాన్ని హెచ్చరించారు. కానీ తర్వాతరోజు ఒక యూట్యూబ్ ఛానల్ ద్వారా పాఠశాలలో వాతావరణం అంతా పరిశుభ్రంగా ఉందని పౌష్టికాహారం విద్యార్థులు అందిస్తున్నామని మీడియా ప్రతినిధులు చేసిన ఆరోపణలు అవాస్తవాన్ని వీడియో ద్వారా తెలియజేశారు. నిజానికి వారు చెప్పింది జరిగి ఉంటే ఈ రోజు 60 మంది విద్యార్థులకు పుడ్‌పాయిజనింగ్ అయ్యేదికాదు కదా అని పలువురు విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# ఏలూరులో వైఎస్సార్సీకి భారీ షాక్

>>లో చేరారు.వీరితోపాటుఈయూడిఏ మాజీ చైర్మన్,ప్రస్తుత వైకాపా పట్టణ అధ్యక్షులు బి.శ్రీని వాస్,ఏఎంసీ మాజీ చైర్మన్ మంచం మైబాబుతో పాటు పలవురు వైసీపీ నేతలు విద్య,ఐటి శాఖమంత్రి నారా లోకేష్ సమక్షంలో టిడిపిలో చేరారు.ఉండవల్లి నివాసంలో వీరందరికీ పసుపు కం డువాలు కప్పి పార్టీలోనికి సాదరంగా ఆహ్ వానించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఎన్నికల్లో కూటమి నుంచి వైకాపా గుణపాఠం నేర్చుకోలేదని,ప్రజా ప్రభుత్వంపై నిత్యం దుష్ప్రచారం చేస్తూ పబ్బం గడుపుకుం టున్నారన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని కూటమి ప్రభుత్వం నెరవేరుస్తుందని చెప్పారు.

## వారం - వర్జ్యం

తేది : 28-08-2024, బుధవారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
శ్రావణమాసం, దక్షిణాయనం,
వర్షఋతువు, కృష్ణపక్షం,
దశమి రా.1.20,
మృగశిర మ.3.52,
వర్జ్యం రా.12.32-2.11
దు.ఉ.11.52-12.42
శుభసమయం : ఉ.9.15-10.00,
సా.5.30-6.15,
రాహుకాలం - మ.12.00-1.30

## వార్తాఫలం

**మేషం :** ఆర్థిక పరిస్థితి సంతృప్తికరంగా వుంటుంది. ఇతరుల విషయాలలో జోక్యం తగదు.

**వృషభం :** అనుకోని అవకాశాలు లభిస్తాయి. వాటిని సద్వినియోగం చేసుకోండి. వస్తులాభం.

**మిథునం:** ఇంటా బయటా ప్రోత్సాహం పొందుతారు. సంగీత, సాహిత్యాలపై ఆసక్తి చూపుతారు.

**కర్కాటకం :** భూములు క్రయ విక్రయాలలో ప్రోత్సాహం పొందుతారు. ఆభరణాలు కొనుగోలు.

**సింహం:** - రాజకీయ, కళారంగాల వారికి అనుకూలంగా వుంటుంది. నూతన కాంట్రాక్టులు దక్కుతాయి.

**కన్య :** ఆర్థిక పరిస్థితి మెరుగు పడుతుంది. సేవా కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటారు.

**తుల :** పాత మిత్రులను కలిసి ఆనందంగా గడుపుతారు. గృహనిర్మాణ ఆలోచనలు కార్యరూపం దాలుస్తాయి.

**వృశ్చికం:** చిరకాల ప్రత్యర్థులు మీ దారికి వస్తారు. వృత్తి, వ్యాపారాలు లాభసాటిగా సాగుతాయి.

**ధనుస్సు:** కాంట్రాక్టులు దక్కించుకొంటారు. వివాహ యత్నాలు ఫలిస్తాయి. బంధువుల కలయిక.

**మకరం:** ఉద్యోగులు పదోన్నతులు పొందుతారు. అనుకోని అవకాశాలు లభిస్తాయి.

**కుంభం:** ఆర్థిక లావాదేవీలు లాభసాటిగా సాగుతాయి. సంఘంలో మీ మాటకు విలువ పెరుగుతుంది.

**మీనం :** రుణాలు తీరి ఊరట చెందుతారు. నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# మదనపల్లెలో మళ్లీ సిఐడి తనిఖీలు

## సబ్‌కలెక్టరేట్ దస్త్రాల దహన కేసులో విచారణ

## ఉద్యోగులు, కీలక నేతల ఇళ్లల్లో సోదాలు

## ఆందోళనలో ఉద్యోగులు, నాయకులు

**మదనపల్లె, ఆగస్టు 27 ప్రభాతవార్త :** మదనపల్లె సబ్‌కలెక్టరేట్‌లో జరిగిన అగ్నిప్రమాద ఘటనపై సిఐడి పోలీసులు మళ్ళీ తనిఖీలు నిర్వహించారు. గతనెల 21న సబ్‌కలెక్టరేట్‌లో జరిగిన అగ్నిప్రమాదంలో కీలక దస్త్రాలు దహనమైన విషయం తెలిసిందే. ఈ ఘటన అప్పట్లో రాష్ట్రంలో సంచలనం రేపింది. దీనిపై అప్పట్లో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు తీవ్రంగా స్పందించి డిజిపి తిరుమల ద్వారక రావు, సిఐడి చీఫ్ రవిశంకర్ అయ్యన్నర్‌లను హెలిక్యాప్టర్ ద్వారా మదనపల్లెకు పంపించి విచారణ చేపట్టడం జరిగింది. అప్పట్లో ఈ ఘటనకు సంబంధించి ప్రమాద ఘటనలో ప్రత్యక్ష సాక్షిగా ఉన్న విఆర్‌ఏ రమణయ్యతో పాటు సీనియర్ అసిస్టెంట్ గౌతంతేజ్, ఆర్డీఓలు హరిప్రసాద్, ఎంఎస్. మురళిలను విచారించడం జరిగింది. ప్రభుత్వ రెవెన్యూ చీఫ్ సెక్రటరీ సిసోడియా కూడా ఈ ఘటనపై విచారణ చేపట్టి ప్రభుత్వానికి నివేదిక ఇవ్వడం జరిగింది. తదనంతరం వీరు ఇచ్చిన నివేదిక ఆధారంగా ప్రభుత్వం ఇద్దరి ఆర్డీఓలను, సీనియర్ అసిస్టెంట్‌ను సస్పెండ్ చేయడం జరిగింది. 8మందిపై కేసులు కూడా నమోదు చేయడం జరిగింది. ఈ ఘటనలో ఆరోపణలు ఎదుర్కొం టున్న మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అనుచర వర్గమైన ఇళ్ళల్లో సోదాలు చేసి కీలక డాక్యుమెంట్లును కూడా స్వాధీనంచేసుకోవడం జరిగింది. అప్పట్లో మంత్రి అనుచరుడు మాజీ ఎమ్మెల్యే నవాజ్‌బాషా, వి.మాధవరెడ్డి, మున్సిపల్ వైస్ ఛైర్మెన్ జింకా చలపతి, మంత్రి పిఏలు శశికాంత్, తుకారం ఇళ్ళల్లో సోదాలు చేసి కేసులు నమోదు చేయడం జరిగింది. మళ్ళీ సోమ,మంగళవారం రెండురోజులు పాటు సిఐడి చీఫ్ రవిశంకర్ అయ్యన్నర్ ఆధ్వర్యంలో సిఐడి పోలీసులు సబ్‌కలెక్టరేట్‌లో జరిగిన ఘటనపై ఉద్యోగులను వేర్వేరుగా విచారించారు.

# తీహార్ జైలు నుంచి కవిత విడుదల

**హైదరాబాద్, ఆగస్టు 27, ప్రభాతవార్త:** దేశ వ్యాప్తంగా సంచలనం రేపిన ఢిల్లీ లిక్కర్ స్కాంలో అరెస్టయి ఐదున్నర నెలలుగా తీహాడ్ జైల్లో వున్న బిఆర్‌ఎస్ ఎంఎల్‌సి కవితకు ఎట్టకేలకు బెయిల్ మంజూరయ్యింది. కవిత దాఖలు చేసిన బెయిల్ పిటిషన్‌ను మంగళవారం విచారించిన సుప్రీం కోర్టు ద్విసభ్య ధర్మాసనం ఆమెకు షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది. కాగా కవితకు బెయిల్ లభించడంతో ఢిల్లీలో మకాం వేసిన బిఆర్‌ఎస్ ఎంఎల్‌ఎలు కెటిఆర్, హరీష్ రావు తదితరులు, తెలంగాణలో బిఆర్‌ఎస్ శ్రేణులు సంబరాలు చేసుకున్నారు. బెయిల్‌కు సంబంధించిన వ్యవహారాలు మంగళవారం సాయంత్రం పూర్తవడంతో రాత్రి తొమ్మిది గంటల సమయంలో కవిత తీహాడ్ జైలు నుంచి విడుదలయ్యారు. మరోవైపు బెయిల్ సందర్భంగా సుప్రీం కోర్టు ఇచ్చిన ఆదేశాల మేరకు కవిత బుధవారం నాడు ఢిల్లీలోని ట్రయ ల్ కోర్టు (రౌస్ అవెన్యూ కోర్టు) ఎదుట హాజరు కానున్నారు. లిక్కర్ స్కాంలో గత మార్చి 15వ తేదీ సాయంత్రం ఈడీ అధికారులు హైదరాబాద్‌లోని ఆమె నివాసంలో అరెస్టు చేయడం తెలిసిందే. అదే రోజున కవితను ఢిల్లీకి తరలించి మరుసటి రోజు కోర్టులో హాజరు పరిచి తీహాడ్ జైలుకు తరలించడం విదితమే. దీని తరువాత తీహాడ్ జైల్లో వుండగానే కవితను సిబిఐ కూడా అరెస్టు చేసిం ది. అనంతరం మొదట ఈడీ, ఆ తరువాత సిబిఐ అధికారులు కవిత ను కస్టడీలోకి తీసుకుని విచారించి లిక్కర్ స్కాంపై వాంగ్మూలం తీసుకున్నారు. అప్పటి నుంచి క విత తీహాడ్ జైల్లోనే వున్నారు. కవిత దాఖలు చేసుకున్న మధ్యంతర బెయిల్ పిటిషన్లను, రెగ్యులర్ బెయిల్ పిటిషన్లను మొదట ట్రయల్ కోర్టు, ఆ తరువాత ఢిల్లీ హై కోర్టు వరుసగా కొట్టివేశాయి.

THE GOVERNMENT OF BODOLAND
Results of 27/08/2024
M.R.P. ₹.2/-

FUTURE SERIES Dr No:9
1st Prize Rs.100000/- 108354
2nd Prize Rs.7000/- 18757
3rd Prize Rs.3500/-
02242 17516 31580 37908 38559
41280 53529 55244 84471 99472
4th Prize Rs.200/-
0693 2899 4167 4210 4524
5105 7316 7621 7667 8673
5th Prize Rs.100/-
0480 2184 2935 3564 6355
6559 6633 8264 8420 9212
6th Prize Rs.50/-
0003 1755 3551 5529 6655 8394
0005 1914 3756 5614 6859 8409
0024 1944 3778 5637 6891 8499
0073 2104 3875 5681 6982 8523
0337 2234 3876 5704 7078 8554
0686 2582 3902 5844 7105 8682
0772 2624 4123 5856 7141 8710
0859 2679 4463 5924 7328 8901
1264 2752 4681 5993 7485 8938
1315 2837 4911 5998 7513 8971
1359 2865 4999 6026 7531 8996
1423 2961 5043 6138 7539 9120
1428 2970 5108 6193 7567 9481
1566 3196 5145 6218 7868 9840
1606 3415 5180 6287 8004 9922
1627 3468 5183 6476 8032
1740 3471 5238 6503 8202

SINGAM SERIES Dr No:9
1st Prize Rs.100000/- 328187
2nd Prize Rs.7000/- 33783
3rd Prize Rs.3500/-
00260 13491 29209 36902 51727
52935 53053 63258 78259 79541
4th Prize Rs.200/-
0424 0862 0911 1142 2913
3060 4139 4521 5328 8116
5th Prize Rs.100/-
2260 3671 4562 4851 4974
6062 6088 8179 9153 9561
6th Prize Rs.50/-
0014 1380 3277 4845 6413 8335
0042 1383 3311 4927 6532 8474
0057 1437 3596 5102 6867 8475
0060 1500 3681 5231 7012 8543
0317 1553 3711 5372 7160 8617
0341 1614 3977 5417 7222 8627
0350 1885 4007 5467 7224 9026
0421 1916 4049 5633 7259 9258
0458 2023 4052 5814 7336 9371
0467 2042 4058 5913 7504 9400
0755 2663 4130 5989 7588 9438
0967 2767 4163 6156 7641 9532
1000 2832 4289 6167 7689 9852
1115 2842 4362 6242 7711 9864
1244 2956 4629 6339 8036 9868
1314 3204 4685 6349 8274
1353 3266 4765 6412 8283

KUIL SERIES Dr No:9
1st Prize Rs.100000/- 067186
2nd Prize Rs.7000/- 33055
3rd Prize Rs.3500/-
04046 05026 06388 06687 09025
19952 49190 85700 86094 97765
4th Prize Rs.200/-
1421 1517 2408 2529 2587
4773 4896 7604 9291 9634
5th Prize Rs.100/-
2351 3214 4580 4821 4828
5417 6406 6433 7790 9851
6th Prize Rs.50/-
0012 1911 3770 5574 7513 8770
0073 1961 3841 5880 7736 8775
0137 2076 3997 6056 7739 8993
0253 2088 4064 6210 7753 9061
0370 2121 4068 6325 7754 9117
0382 2166 4223 6350 7774 9208
0643 2179 4232 6629 7824 9310
0652 2189 4573 6714 7878 9378
0840 2304 4676 6795 7970 9423
0846 2326 4683 6799 8193 9465
0863 2406 4767 6837 8200 9506
1082 2439 4984 6855 8237 9635
1348 2474 5022 7218 8263 9649
1507 2581 5091 7275 8479 9691
1514 3261 5096 7317 8495 9961
1577 3577 5278 7328 8544
1628 3675 5431 7404 8740

ROSA SERIES Dr No:9
1st Prize Rs.100000/- 633914
2nd Prize Rs.7000/- 12223
3rd Prize Rs.3500/-
01912 12503 32302 34588 42700
43596 68155 78704 79508 98955
4th Prize Rs.200/-
2245 2887 3561 3826 4862
5418 5536 5989 6546 9510
5th Prize Rs.100/-
1287 1388 3969 3977 5330
5580 5652 7315 7826 9540
6th Prize Rs.50/-
0026 1804 4226 5676 7089 8826
0151 1986 4247 5796 7192 8833
0455 1996 4363 5805 7206 8857
0491 2346 4531 5851 7486 8861
0536 2408 4646 5983 7527 8950
0560 2594 4661 6027 7700 9035
0594 2634 4666 6033 7737 9052
0680 2685 4696 6159 7753 9087
0694 2863 4742 6247 7770 9105
0834 2903 4873 6288 8003 9586
0936 3117 4939 6303 8084 9606
1148 3369 4966 6357 8090 9625
1205 3711 5067 6471 8139 9684
1394 3842 5128 6553 8462 9732
1417 3865 5180 6843 8493 9911
1470 3900 5474 6971 8651
1597 3961 5620 7050 8716

DEAR SERIES Dr No:9
1st Prize Rs.100000/- 599361
2nd Prize Rs.7000/- 26923
3rd Prize Rs.3500/-
03501 09258 37974 44185 66186
69210 82237 89790 91076 93571
4th Prize Rs.200/-
0072 0310 3394 3725 3929
5620 7016 7373 7900 8167
5th Prize Rs.100/-
2697 3602 5365 6029 6074
6505 8261 8669 9165 9382
6th Prize Rs.50/-
0066 1274 2761 5126 6491 8567
0139 1451 2943 5280 6730 8847
0222 1468 3020 5383 6751 9120
0355 1698 3118 5400 6846 9123
0576 1747 3175 5414 7059 9196
0583 1927 3296 5445 7085 9321
0607 1946 3328 5543 7089 9356
0681 1961 3550 5639 7215 9445
0693 2001 3682 5642 7599 9458
0774 2015 3842 5677 7777 9497
0855 2084 3980 5682 7843 9650
0881 2246 4113 5768 8056 9740
0905 2317 4306 5948 8085 9768
1124 2323 4487 6216 8113 9837
1160 2471 4524 6424 8192 9912
1164 2531 4682 6433 8224
1176 2587 5029 6457 8276

THANGAM SERIES Dr No:9
1st Prize Rs.100000/- 937430
2nd Prize Rs.7000/- 33947
3rd Prize Rs.3500/-
31532 46319 47557 56725 77957
81473 84423 84448 88474 99954
4th Prize Rs.200/-
1044 1177 2206 2659 4359
4867 5268 7624 7934 9847
5th Prize Rs.100/-
0072 3816 3827 3993 4809
5640 5681 6754 9579 9750
6th Prize Rs.50/-
0048 1304 2509 4884 6956 8861
0156 1535 2643 5036 7050 9019
0168 1564 3140 5081 7060 9030
0236 1592 3241 5223 7185 9048
0271 1627 3323 5270 7307 9165
0300 1637 3552 5291 7326 9194
0423 1733 3563 5403 7330 9261
0438 1840 3646 5460 7363 9431
0450 1845 3780 5510 7454 9448
0457 1876 3828 5555 7482 9492
0551 1929 3883 5667 7838 9561
0650 2333 3886 6215 7958 9584
0721 2400 4034 6284 8210 9777
0846 2403 4053 6510 8348 9897
0939 2450 4219 6592 8433 9948
1123 2464 4489 6769 8448
1193 2505 4581 6939 8582

THE GOVERNMENT OF BODOLAND
Results of 27/08/2024
M.R.P. ₹.2/-

ABBLE SERIES Dr No:9
1st Prize Rs.100000/- 358617
2nd Prize Rs.7000/- 55422
3rd Prize Rs.3500/-
06287 24755 26068 44710 45561
46868 73239 74412 91413 94998
4th Prize Rs.200/-
0160 0537 2788 5468 6128
8771 8957 9123 9193 9646
5th Prize Rs.100/-
0511 0583 1127 1786 2253
2269 7775 8599 9187 9566
6th Prize Rs.50/-
0231 1924 3553 5110 7119 8627
0313 1971 3622 5172 7170 8995
0504 2038 3672 5214 7186 9042
0572 2487 3676 5493 7386 9133
0887 2497 3888 5593 7578 9183
0925 2502 3958 5603 7597 9231
0938 2559 3969 5809 7671 9279
1025 2764 4108 6051 7697 9304
1087 2767 4463 6052 7756 9422
1258 2925 4673 6167 7840 9633
1326 2943 4826 6263 7979 9643
1366 2946 4828 6315 8068 9707
1574 3093 4925 6359 8217 9757
1622 3116 4941 6429 8302 9863
1689 3185 5015 6682 8412 9995
1775 3510 5073 6745 8447
1887 3526 5092 6839 8549

NALLANERAM SERIES Dr No:9
1st Prize Rs.100000/- 855245
2nd Prize Rs.7000/- 78711
3rd Prize Rs.3500/-
07286 16687 34714 46703 51241
51430 53218 69873 70829 86598
4th Prize Rs.200/-
0237 0339 0897 1042 1405
2824 2885 4522 5327 7206
5th Prize Rs.100/-
0290 1418 1791 3528 4345
4756 5351 6345 6382 9283
6th Prize Rs.50/-
0010 1365 2698 4924 6722 8590
0137 1412 2822 4952 6988 8637
0322 1422 2855 5162 7134 8677
0351 1565 2905 5232 7299 9042
0451 1723 2929 5646 7396 9211
0488 1790 3249 5693 7498 9217
0562 1800 3337 5804 7514 9309
0602 1974 3369 5827 7717 9492
0727 2050 3372 5936 7753 9655
0738 2107 3644 5947 7835 9659
0805 2243 3809 6057 7874 9661
0932 2245 4075 6176 7889 9666
0936 2252 4169 6301 7926 9723
0977 2391 4347 6307 8028 9730
1198 2458 4366 6317 8134 9848
1251 2559 4584 6606 8232
1362 2694 4690 6624 8541

KUMARAN SERIES Dr No:9
1st Prize Rs.100000/- 184518
2nd Prize Rs.7000/- 98489
3rd Prize Rs.3500/-
09185 16904 18288 37428 41108
68551 80028 90057 92508 94518
4th Prize Rs.200/-
2958 3621 3670 4388 4494
4949 5808 6671 8303 8389
5th Prize Rs.100/-
0830 1611 2304 4677 5852
6600 8374 8530 8643 9017
6th Prize Rs.50/-
0075 2438 4619 5996 7598 9046
0197 2574 4688 6080 7636 9098
0407 2733 4843 6190 7659 9161
0487 2809 5122 6225 7718 9200
0780 2894 5129 6318 7731 9353
0843 2921 5330 6344 7753 9450
1280 2928 5352 6407 7820 9451
1318 3111 5374 6549 7842 9493
1473 3286 5394 6686 8068 9639
1627 3304 5647 6785 8190 9726
1682 3863 5744 6793 8508 9839
1850 3876 5840 7025 8511 9877
1900 4060 5886 7352 8554 9883
1941 4111 5901 7381 8695 9906
2072 4232 5927 7409 8715 9950
2136 4413 5961 7418 8774
2416 4492 5983 7499 8997

VISHNU SERIES Dr No:9
1st Prize Rs.100000/- 974609
2nd Prize Rs.7000/- 84299
3rd Prize Rs.3500/-
01124 19550 29358 37637 41213
48347 57486 90259 94523 99909
4th Prize Rs.200/-
2259 2817 2963 4755 4873
4973 5181 7161 8456 9840
5th Prize Rs.100/-
0829 4284 4364 5421 7009
7027 7446 7520 9006 9800
6th Prize Rs.50/-
0313 1619 3121 4928 6911 8933
0408 1710 3143 5105 6938 8996
0527 1773 3204 5138 7012 8998
0629 1797 3522 5314 7050 9048
0746 2087 3635 5328 7124 9126
0857 2099 4010 5533 7402 9191
0862 2101 4035 5553 7482 9311
1002 2180 4157 5866 7549 9347
1028 2294 4170 6077 8061 9388
1059 2373 4291 6098 8130 9478
1175 2414 4296 6152 8326 9718
1282 2472 4375 6223 8485 9732
1396 2524 4457 6226 8529 9877
1427 2789 4495 6309 8696 9880
1538 2881 4597 6362 8784 9985
1554 2986 4669 6397 8883
1579 3045 4897 6669 8919

SWARNALAXMI SERIES Dr No:9
1st Prize Rs.100000/- 625440
2nd Prize Rs.7000/- 47888
3rd Prize Rs.3500/-
14512 25808 36278 36937 47387
58837 69530 71669 82257 93365
4th Prize Rs.200/-
1087 1161 5259 5376 5971
7393 7502 7692 9063 9963
5th Prize Rs.100/-
0102 1665 3198 3306 3436
5702 6454 6801 7564 8562
6th Prize Rs.50/-
0014 1839 3392 5377 7455 8541
0067 1883 3411 5414 7467 8887
0125 1947 3554 5563 7544 8897
0159 1987 3657 5751 7598 8950
0174 2009 3781 5760 7601 9152
0175 2188 3801 5869 7697 9226
0238 2258 3817 6070 7729 9431
0246 2337 3919 6335 7822 9536
0269 2349 3953 6399 7882 9552
0462 2363 4332 6531 7942 9652
0717 2372 4416 6585 7966 9662
0952 2515 4812 6811 8006 9708
1093 2658 4839 6905 8069 9939
1310 2729 4896 7064 8195 9942
1603 2743 5057 7081 8248 9975
1738 3120 5271 7263 8258
1832 3219 5291 7313 8538

LION SERIES Dr No:9
1st Prize Rs.100000/- 824907
2nd Prize Rs.7000/- 57675
3rd Prize Rs.3500/-
13246 13984 24309 35302 46254
46909 57343 68866 79629 92526
4th Prize Rs.200/-
0628 0768 0997 2317 4730
5037 5499 5632 6767 9169
5th Prize Rs.100/-
1464 2242 2780 3332 3800
5752 7557 7834 8370 9524
6th Prize Rs.50/-
0030 1548 3016 4065 6074 8540
0036 1636 3078 4167 6298 8697
0099 1730 3192 4356 6303 8750
0210 1799 3201 4360 6369 8773
0244 1805 3204 4376 6377 8844
0414 2032 3371 4570 6384 8961
0508 2076 3444 4604 6410 8978
0529 2232 3480 4714 6899 9111
0730 2257 3561 4748 7021 9583
0795 2259 3602 5025 7256 9663
0884 2292 3640 5129 7325 9693
1059 2495 3663 5155 7375 9739
1079 2670 3824 5216 7466 9801
1179 2702 3871 5392 7513 9828
1363 2958 3940 5505 7803 9851
1416 3007 3948 5532 8363
1474 3009 3951 6057 8463

వారంలో గత వారంలో టెలివిజన్
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
రాజమహేంద్రవరం fb.com/vaartha
Published from Rajahmundry, Vijayawada, Hyderabad, Visakhapatnam, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
28-8-2024 బుధవారం సంపుటి: 30 సంచిక: 210 పేజీలు: 12 వెల: 6.50

బెంగాల్‌లో మళ్లీ పెల్లుబికిన ఆందోళనలు 7లో

భారత్ బయోటెక్ నుంచి కలరా వ్యాక్సిన్


మంగళవారం మంత్రి లోకేష్ సమక్షంలో టిడిపిలో చేరిన ఏలూరు మేయర్ షేక్ నూర్జహాన్ దంపతులు

## ఏలూరులో వైఎస్సార్సీకి భారీ షాక్

### టిడిపిలో చేరిన మేయర్ షేక్ నూర్జహాన్ దంపతులు

### కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన మంత్రి లోకేష్

**మంగళగిరి,ఆగస్టు 27,ప్రభాతవార్త :** ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న కూటమి ప్రభుత్వంలో భాగస్వామ్యం అయ్యేందుకు పలువురు వైసీపీ నేతలు ఆసక్తి చూపిస్తున్నారు.ఏలూరులో వైసీపీ కి భారీ షాక్ తగిలింది.ఏలూరు ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణ(చంటి) నేతృత్వంలో ఏలూరు కార్పొరేషన్ మేయర్ షేక్ నూర్జహాన్, ఆమె భర్త ఎస్.ఎం.ఆర్.పెదబాబు టిడిపి >>2

# వికసిత్ ఎపి కోసం ప్రణాళిక

### నీతి ఆయోగ్ బృందంతో సిఎం చంద్రబాబు భేటీ

### వచ్చే ఐదేళ్లకు విజన్ డాక్యుమెంట్ సిద్ధం

### అమరావతి, పోలవరం నిర్మాణానికి నిధులివ్వాలని సిఎం వినతి

**విజయవాడ.ఆగస్టు 27,ప్రభాతవార్తప్రతినిధి:** దేశంలోనే అత్యుత్తమ స్థాయి రాజధానిగా అమరావతిని నిర్మిస్తామని,రాష్ట్రాన్ని అన్నిరంగాల్లో ముందంజన ఉంచుతామని ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు వెల్లడించారు. సీఎంతో నీతిఅయోగ్ ప్రతినిధులు భేటీ అయ్యారు. వికసిత్ ఏపీ-2047 రూపకల్పనపై చర్చించారు. 2047 నాటికి ఏపీని 2 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మార్చడమే లక్ష్యమని నీతి అయోగ్ ప్రతినిధులకు సీఎం స్పష్టం చేశారు. అందుకే ఏపీ విజన్ డాక్యుమెంట్ సిద్ధం చేస్తున్నట్లు చెప్పారు. అక్టోబరు2 నాటికి ఈ డాక్యుమెంట్‌ను విడుదల చేస్తామని స్పష్టం చేసారు. మాక్రోటు మైక్రో విధానం అవలంబించేలా చర్యలు తీసుకోనున్నట్లు సీఎం వెల్లడించారు. వచ్చే ఐదేళ్లకు జిల్లాల వారీగా విజన్ డాక్యుమెంట్ సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. ఏపీని హై వాల్యూ అగ్రీ ప్రాసెసింగ్ హబ్‌గా రూపొందించడంతోపాటు పారిశ్రామికంగా యువతలో నైపుణ్యం పెంచేలా కార్యాచరణ రూపొందిస్తున్నట్టు చెప్పారు. దేశ తూర్పుతీరానికి ఏపీని లాజిస్టిక్ హబ్‌గా తీర్చిదిద్దనున్నట్లు వెల్లడించారు. సంపూర్ణ పేదరిక నిర్మూలన కోసం ప్రభుత్వ, ప్రైవేటు, ప్రజా భాగస్వామ్యం విధానాన్ని దేశ వ్యాప్తంగా అమలు చేయాలని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు.ఆయన ఢిల్లీ పర్యటనలోని కీలకంశాలు, నీతిఆయోగ్ సమావేశ విషయాలు,రాష్ట్ర ప్రభుత్వ విధానాలపై సీఎం చంద్రబాబు పీ4 ప్రాజెక్టుగా పేదరికమనే అంశం



లేకుండా అందరికి సంక్షేమ వర్తింప చేయవచ్చునన్నారు. తొలి పది శాతం మంది సంపన్నులు అట్టడుగున ఉన్న 20% మందిని దత్తత తీసుకొని వారి అభ్యున్నతికి బాటలు వేసేలా విధాన రూపకల్పన చేస్తే పేదరికి నిర్మూలన వేగంగా జరుగుతుందని వివరించారు. ఆంధ్రప్రదేశ్‌లో తాము ఈ విధానాన్ని అమల్లోకి తేబోతున్నట్లు ఆయన ప్రకటించారు. భారత్ ఆర్థికంగా 3వ స్థానానికి చేరుకోవడం ఖాయమైంది కాబట్టి 2047 కల్లా రెండు లేదా ఒకటో స్థానానికి ఎదిగేలా ముందుకెళ్లాలని అభిప్రాయపడ్డారు. వికసిత భారత్-2047 లక్ష్యసాధనకు అవస రమైన మార్గ సూచి (రోడ్ మ్యాప్) తయారు చేసేందుకు రైతుల ఆదాయాన్ని పెంచి, వ్యవ సాయాన్ని లాభసాటిగా మార్చడానికి వీలుగా నదుల అనుసంధానం చేయాలి.పేదరికం లేని సమాజం,జనాభా సమతుల్యతపైకసరత్తు చేసి ప్రణాళికలు రూపొందిస్తామని ఏపీ సీఎం చంద్రబాబు పునరుద్ఘాటించారు.అన్ని రంగాల్లో కృతిమమేధ(ఎఐ)నిను అనుసంధాం చేస్తామన్నారు.రాష్ట్రంలో ఏఐ విశ్వవిద్యాలయం ఏర్పాటుపై ఆలోచన చేస్తున్నామన్నారు. వ్యవసాయరంగంలో కొత్త ఆవిష్కరణలు తీసుకొ స్తామన్నారు, అట్టడగుస్థాయి వ్యక్తి జీవితాన్ని మార్చే విధంగా ప్రభుత్వ దార్శినిక ఉండాలన్నారు. మంచి విజన్ ఉండటంతో పాటు ప్రణాళిక యుతంగా కార్యచరణ ఉండాలన్నారు.వృద్ధి రేటును 15శాతం సాధించడం తమ ప్రభుత్వం లక్ష్యమన్నారు. గ్రోత్‌రేటు సాధిస్తే తలసరి >>2

## నేడు ఇ-కేబినెట్ భేటీ

### అంతా ఆన్‌లైన్‌లోనే..

**విజయవాడ,ఆగస్టు27,ప్రభాతవార్తప్రతినిధి:** ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన ఏపీ కేబినెట్ భేటీ ఈ నెల 28న జరుగనుంది. బుధవారం ఉదయం 11 గంటలకు మంత్రివర్గం భేటీ కానుంది. ఏపీ సర్కారు ఈ-కేబినెట్ భేటీని నిర్వహించనుంది. 2014-2019మధ్య కాలంలో నాటి టిడీపి ప్రభుత్వం ఈ-కేబినెట్ నిర్వహించింది. తిరిగి మళ్ళీ రేపటి నుండి ఈ-కేబినెట్ నిర్వహణకు నిర్ణయం తీసుకున్నారు. అజెండా మొదలు కొని కేబినెట్ నోట్స్ వరకు ఆన్‌లైన్ ద్వారానే మంత్రులకు ప్రభుత్వం అందచేయనుంది. ఈ-కేబినెట్ నిర్వహణపై మంత్రుల వ్యక్తిగత కార్యదర్శులకు ప్రభుత్వం శిక్షణ నిచ్చింది. ఈ-కేబినెట్ వల్ల ఉపయోగాలను జీఏడీ పొలిటికల్ సెక్రటరీ సురేష్‌కుమార్ వివరించారు. ఈ మంత్రివర్గ సమావేశంలో పలు కీలకాంశాలపై చర్చించనున్నట్లు సమాచారం.

### జగన్ విదేశ పర్యటనకు
## సిబిఐ కోర్టు అనుమతి

**విజయవాడ,ఆగస్టు 28,ప్రభాతవార్త ప్రతినిధి:** అక్రమాస్తుల కేసులో నిందితునిగా ఉన్న మాజీ సిఎం జగన్ విదేశీ పర్యటనకు వెళ్లేందుకు సిబిఐ కోర్టు అనుమతిచ్చింది. సెప్టెంబరు 3నుండి 25 వరకు కుమార్తె పుట్టిన రోజు కోసం యుకె వెళ్లేందుకు ఆయన కోర్టు అనుమతిని కోరారు. యుకె వెళ్ళే ముందు పర్యటనకు సంబంధించిన పూర్తి వివరాలు, మొబైల్ నెంబరు,మెయిల్ వివరాలు కోర్టుకు,సిబిఐకి ఇవ్వాలని న్యాయస్థానం ఆదేశించింది. జగన్‌కు ఐదేళ్ళ కాలపరిమితితో కొత్తపాస్‌పోర్టు జారీకి కూడా సిబిఐ కోర్టు నుండిఅనుమతి లభించింది.జగన్‌కు విదేశాలకు వెళ్లేందుకు అనుమతినివ్వవద్దని సీబీఐ తరపున్యాయవాదులు అభ్యంతరం పెట్టారు. వారి వాదనలను సిబిఐకోర్టు తోసిపుచ్చింది.

## అర్చకుల వేతనం ఇక రూ.15 వేలు

### ఆలయ ధూపదీప నైవేద్యాలకు ఇచ్చే మొత్తం రూ.10వేలకు పెంపు

**విజయవాడ,ఆగస్టు27,ప్రభాతవార్తప్రతినిధి:** మనోక్లేశాలు దరి చేరనివ్వని రీతిలో దేవాలయాలను అత్యంత ప్రశాంత నిలయాలుగా తీర్చిదిద్దుతామని సీఎం చంద్రబాబు నాయుడు స్పష్టం చేసారు.ఆధ్యాతిక పర్యాటక కేంద్రాలు అలయాలను అభివృద్ధి చేసేందుకు ఎండో, పారెస్ట్, టూరిజం మంత్రులతో కమిటీ వేస్తున్నామన్నారు.దేవాలయాల్లో ఆధ్యాత్మికత వెల్లి విరవాలని,దేవాలయాల్లో అపచారాలకు చోటు ఉండకూదన్నారు.బలవంతపు మత మార్పిపడిడులు, అన్యమతస్తులు రాకూడదన్నారు.భక్తుల మనోభావాలకు ,ఆగమశాస్త్ర నిబంధనలకు ప్రాధాన్యం ఇవ్వాలన్నారు.దేవాలయాల ట్రస్ట్ బోర్డులో అదనంగా మరో ఇద్దరికి అవకాశం కల్పి స్తామన్నారు. అర్చకస్వాముల సంక్షేమానికి ప్రత్యేకనిర్ణయం తీసుకున్నామన్నా >>2

# నాకు రక్షణ కల్పించండి

### కడప ఎంపి అవినాష్‌రెడ్డి, దేవిరెడ్డి, చైతన్యరెడ్డి నుంచి ప్రాణభయం ఉంది

### వివేకా కేసులో సీబీఐ ఎస్పీ రాంసింగ్‌పై కేసు పెట్టాలని నన్ను బలవంతం చేశారు..

### సెంట్రల్ జైలులో చైతన్యరెడ్డి నాపై దాడి చేసి బెదిరించాడు..

### సమగ్రంగా విచారించి న్యాయం చేయాలని ఎస్పీకి విన్నవించిన దస్తగిరి

**కడప క్రైం, ఆగస్టు 27, ప్రభాతవార్త:** మాజీ మంత్రి వైఎస్‌వివేకా హత్య కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న కడప ఎంపీ అవినాష్‌రెడ్డి, ఈ కేసులో ముద్దాయిగా ఉన్న ప్రధాన అనుచరుడు దేవిరెడ్డి శివశంకర్‌రెడ్డి కుమారుడు డా.చైతన్యరెడ్డిల నుంచి తనకు, తన కుటుంబీకులకు ప్రాణహాని ఉందని వారి నుంచి రక్షణ కల్పించాలని జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్‌రాజును వివేకా కేసులో అప్రూవర్‌గా ఉన్న షేక్ దస్తగిరి విన్నవించాడు. ఈ మేరకు మంగళవారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీని కలిసి ఫిర్యాదు చేసిన దస్తగిరి అనంతరం స్థానిక వైఎస్ఆర్ ప్రెస్‌క్లబ్‌లో మీడియా సమావేశంలో మాట్లాడాడు. వివేకా హత్య కేసులో తాను ఏ4 నిందితునిగా ఉండి అప్రూవర్‌గా మారానని అప్పటి నుంచి సీబీఐ వారు కోర్టు ఆదేశాల మేరకు తనకు గన్‌మెన్ సౌకర్యం కల్పించిందన్నారు. తాను జైలు నుంచి వచ్చిన తరువాత తమ సమీప బంధువుల అమ్మాయి ఎర్రగుంట్లలో ఎస్సీ కులానికి చెందిన అబ్బాయితో వెళ్లిపోయిందని ఆ విషయమై ఆ అమ్మాయి తల్లి నాతో చెప్పడంతో ఆమెతో కలిసి ఎర్రగుంట్ల పీఎస్‌కు వెళ్లి అక్కడ పోలీసులతో మాట్లాడిన సందర్భంలో అప్పట్లో ఉన్న ఎస్సైతో పాటు సీఐ ఈశ్వరయ్య తనను కొట్టడంతో పాటు మానసికంగా వేధించి దుర్భాషలాడాడన్నారు. తనపై కిడ్నాప్ కేసు పెట్టి జైలుకు పంపుతామని బెదిరించారని అంతేకాకుండా అమ్మాయి పంచాయతీకి వెళ్లిన తనను వివేకా కేసు విషయమై ఎస్పీ రాంసింగ్‌పై కేసు పెట్టాలని సీఐ ఈశ్వరయ్య తనను బెదిరించాడన్నారు. తనకు పై స్థాయి నుంచి ఒత్తిడి ఉందని వివేకా హత్య కేసులో అవినాష్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, దేవిరెడ్డి శివశంకర్‌రెడ్డిల ప్రమేయం ఉందని సీబీఐ ఎస్పీ రాంసింగ్ తనపై ఆవిధంగా చెప్పించి వారిని ముద్దాయిలుగా చేర్చారని ఎస్పీ రాంసింగ్‌పై వ్యతిరేకంగా సాక్ష్యం చెప్పాలని అంతేకాకుండా ప్రెస్‌మీట్ పెట్టి వివరాలు తెలపాలని తనపై ఒత్తిడి తెచ్చారన్నారు. అందుకు నిరాకరించడంతో తనపై కిడ్నాప్ కేసు మోపడం జరిగిందన్నారు. దేవిరెడ్డి కుమారుడు చైతన్యరెడ్డి మెడికల్ క్యాంప్ ఉంచి ఆ నెపంతో జైలులో తను ఉన్న బ్లాక్‌లో కలిసి నీవు తమ రాజకీయ జీవితం నాశనం చేశామని వివేకా కేసులో అవినాష్‌రెడ్డి, శివశంకర్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డిల పేర్లు చెప్పి నిందితులుగా చేశావని సీబీఐ రాంసింగ్ చెప్పడంలో అలా చేశానని చెప్పి కోర్టులో సాక్ష్యం చెబితే రూ.20కోట్లు ఇవ్వడం చేస్తామని అలాగే తమ కుటుంబంలో ప్రభుత్వం ఉద్యోగం ఇప్పిస్తామని లేనిపక్షంలో మిమ్మల్ని అంతం చేస్తామన్నాడన్నారు. ఆ సమయంలో ఆయనతో గొడవ జరిగిందని జైలు అధికారులు చైతన్యరెడ్డిని పంపారన్నారు. జైలు సూపరింటెండెంట్ జోక్యం చేసుకొని పై అధికారుల నుంచి ఒత్తిడి ఉందని వారిపై ఆరోపణలు మానుకోవాలని వారు బెదిరించారన్నారు. అంతేకాకుండా నాపై పలుచోట్ల కేసులు పెట్టి ఇబ్బందులకు గురి చేస్తున్నారని వారి నుంచి తమకు ప్రాణ హాని ఉందని ఈ కేసులో అప్రూవర్‌గా మారినందుకు తనను హత్య చేయడానికి ప్రయత్నిస్తున్నారని దస్తగిరి ఆరోపించాడు. నన్ను బెదిరించి నా కుటుం బీకులను, నన్ను చంపుతానని హెచ్చరిస్తున్న చైతన్యరెడ్డి, ఎంపీ అవినాష్‌రెడ్డి అనుచరులు, వైకాపా నాయకులపై నా అభ్యర్థనను పరిశీలించి తమకు ప్రాణరక్షణ కల్పించి న్యాయం చేయాలని ఎస్పీకి విన్నవించినట్లు తెలిపాడు.


అస్వస్థతకు గురై ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థులను పరామర్శిస్తున్న కలెక్టర్ షణ్మోహన్ సగిలి

## కలుషితాహారంతో 60 మంది విద్యార్థులకు అస్వస్థత

### ఏలేశ్వరం గురుకుల పాఠశాలలో దుర్ఘటన

### విద్యార్థులు సురక్షితం: కలెక్టర్

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, ఆగస్టు27, ప్రభాతవార్త:** కాకినాడ జిల్లా ఏలేశ్వరం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాలలో పుడ్ పాయిజన్ కారణంగా 60 మంది విద్యార్థులకు తీవ్ర అస్వస్థతకు గురైన సంఘటన చోటు చేసుకుంది. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. సోమవారం రాత్రి విద్యార్థులకు శనగ పప్పు, క్యాబేజీ కూర పెట్టినట్లు ప్రిన్సిపాల్ కే.చంద్ర శారద తెలిపారు. మంగళవారం తెల్లవారుజామున 4గంటలకు నలుగురు విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు. దీంతో స్థానిక ఏఎంఎంకు విషయం తెలుపగా ఉదయం 9గంటలకు మరొక 20మంది విద్యార్థులు, 11 గంటల కు మరో 20మంది విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు. 12గంటలకు మరో 16 మంది విద్యార్థులు నిరసించడంతో వీరందరిని అంబులెన్స్‌లో ఆరోగ్యశాఖ సిబ్బంది ఏలేశ్వరం ప్రభుత్వాసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఏలేశ్వరం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాలలో అస్వస్థతకు గురైన విద్యార్థుల ఆరోగ్యపరిస్థితి కుదుటపడి, సురక్షితంగా ఉన్నారని జిల్లాకలెక్టర్ షణ్మోహన్ సగిలి >>2


మంగళవారం గుంతకల్లులో మీడియా సమావేశంలో మాట్లాడుతున్న డిఆర్ఎం ఎం.విజయకుమార్

## రైల్వే సిబ్బందికి పెన్షన్‌గా సగం జీతం

### కేంద్ర ప్రభుత్వ సిబ్బందికి ఊరట

### దక్షిణ మధ్య రైల్వే జోన్‌లో 63 వేల మంది

### సీమ రైల్వే డివిజన్‌లో 11,700 మందికి లబ్ధి

### డిఆర్ఎం విజయ్‌కుమార్ వెల్లడి

**గుంతకల్లు రైల్వే, ఆగస్టు 27 ప్రభాతవార్త:** భారతీయ రైల్వే సహా కేంద్ర ప్రభుత్వంలోని వివిధ మంత్రిత్వశాఖలో పని చేస్తున్న 23 లక్షల మంది సిబ్బందికి వారు పొందే వేతనంలో యాభై శాతం పెన్షన్‌గా పొందే కేంద్ర ప్రభుత్వ ఏకీకృత పెన్షన్ స్కీమ్ అమలు చేయనున్నట్లు దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజన్ రైల్వే మేనేజర్ ఎం.విజయకుమార్ తెలిపారు. మంగళవారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన తన సంబంధిత ఉన్నతాధికారులైన సీనియర్ డిపిఓ జయశంకం చౌహాన్, సీనియర్ డిఎఫ్ఎం పగ్గాల వి. రామిరెడ్డి, డిపిఓ కార్పిల్ అరోగాలతో కలిసి మాట్లాడుతూ ఈ నెల 24న, కొత్త పెన్షన్ స్కీమ్‌పై కేంద్రప్రభుత్వానికి, కేంద్ర ప్రభుత్వ కార్మిక సంఘాల ఉమ్మడి సంప్రదింపుల యంత్రాంగం మధ్యసుహృద్భావ వాతావరణంలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ అధ్యక్షతన జరిగిన సమావేశంలో చర్చలు సఫలమై, ఏకాభిప్రాయం కుదిరిందన్నారు. ఎన్‌పిఎస్ పథకాన్ని రద్దుచేసి పాత పెన్షన్ పథకాన్ని పునరుద్ధరించాలని దేశ వ్యాప్తంగా ప్రభుత్వ ఉద్యోగుల నుంచి ఉన్న డిమాండ్ నేపథ్యంలో సిబ్బంది పెన్షన్ సంస్కరణల కోసం కేంద్ర ఆర్థిక కార్యదర్శి డాక్టర్ టివి సోమనాథ్ అధ్యక్షతన ప్రధాని నరేంద్రమోదీ కమిటీ ఏర్పాటు చేశారని, ఈకమిటీ వందకుపైగా ప్రభుత్వఉద్యోగుల సంస్థలతో సంప్రదింపులు, >>2

# తీరు మారకపోతే కఠిన చర్యలు

### లేపాక్షి ఎంజెపి హాస్టల్ సిబ్బందిపై మంత్రి సవిత ఫైర్

### హాస్టల్‌ను ఆకస్మిక తనిఖీ చేసిన మంత్రి

### బాత్‌రూములు అపరిశుభ్రతపై మంత్రి మండిపాటు

### బియ్యంలో పురుగులు ఉండడంపై మంత్రి ఆగ్రహం

### ఏ సమస్య ఉన్నా స్వయంగా తనకు ఫోన్ చేయాలని మంత్రి సవిత సూచన


భోజన నాణ్యతను పరిశీలిస్తున్న మంత్రి సవిత

**లేపాక్షి, ఆగస్టు 27 ప్రభాతవార్త:** మీ ఇళ్లల్లో పిల్లలను అపరిశుభ్రమైన వాతావరణంలో పెంచుతారా, పురుగులు అన్నం పెడతారా మీ తీరు మార్చుకోకుంటే కఠిన చర్యలు తీసుకుంటామని లేపాక్షి ఎంజెపి బిసిసంక్షేమ బాలుర రెసిడెన్షియల్ స్కూల్ సిబ్బందిని, వార్డెన్‌ను రాష్ట్ర బిసిసంక్షేమశాఖ, చేనేత జౌళిశాఖామంత్రి ఎస్.సవిత హెచ్చరించారు. శ్రీసత్యసాయి జిల్లా హిందూపురం మండలం లేపాక్షి ఎంజెపి బిసి సంక్షేమ బాలుర రెసిడెన్షియల్ స్కూల్‌ను మంత్రి మంగళవారం ఆకస్మిక తనిఖీ చేశారు. హాస్టల్ కలియతిరిగి అన్ని గదులు, బాత్‌రూములను పరిశీలించారు. బాత్‌రూములకు డోర్లు, విద్యుత్ సదుపాయం లేకపోవడంపై మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. బాత్‌రూముల చుట్టు అపరిశుభ్రత వాతావరణం వుండడంపై పారిశుద్ధ్య సిబ్బందిపై మండిపడ్డారు. హాస్టల్ చుట్టు నీరు నిల్వ వుండడంతో పొరపాటున విద్యార్థులు జారి పడితే ఎవరూ బాధ్యత వహిస్తారని ప్రిన్సిపాల్, వార్డెన్‌ను మంత్రి ప్రశ్నించారు. అపరిశుభ్రతతో పాటు నీరు నిల్వ వుండడం వల్ల దోమలు వ్యాప్తి చెందుతాయన్నారు. తాగునీటి ట్యాంకులు కూడా అపరిశుభ్రంగా వుండడంతో ట్యాంకు చుట్టూ పాచి వుండడంతో మంత్రి మండిపడ్డారు. మీ ఇళ్లల్లో ఇలాగే వుంచుతారా మీ పిల్లలకు ఇంటి వంటి చోట్ల నీరు తాగనిస్తారా అంటూ వారిని నిలదీశారు. ప్రస్తుతం వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో అప్రమత్తంగా వుండాలని ప్రిన్సిపాల్, వార్డెన్‌ను మంత్రి ఆదేశించారు. హాస్టల్‌లో పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. విద్యార్థులకు కాచి చల్లార్చిన నీటిని మాత్రమే ఇవ్వాలని, ఎప్పటికప్పుడు వేడి ఆహారం వండి పెట్టాలని వార్డెన్‌కు స్పష్టం చేశారు. విద్యార్థులకు జలుబు, జ్వరం లక్షణాలు వుంటే ఆసుపత్రికి తీసుకెళ్లి వైద్యం అందించాలన్నారు. బయటి ఆహారాన్ని హాస్టల్‌లోకి ఎట్టి పరిస్థితుల్లో అనుమతించవద్దన్నారు. వైద్యసిబ్బందితో మాట్లాడుతూ విద్యార్థులను ఇంట్లో పిల్లల మాదిరిగా చూసుకోవాలన్నారు. అటెండెన్స్ రిజిస్టర్‌ను పరిశీలించి పేరు పేరునా ఉపాధ్యాయ సిబ్బంది వివరాలు అడిగి తెలుసుకున్నారు. అంతకు ముందు మంత్రి సవిత ఆకస్మిక తనిఖీకి రావడంతో సిబ్బంది అప్రమత్తమయ్యారు. అప్పటికప్పుడు హాస్టల్ పరిసరాలను నీటితో శుభ్రం చేయడం ప్రారంభించారు. ఈ దృశ్యాన్ని చూసి మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. తానొచ్చానని ఇప్పుడా శుభ్రం చేయడమని మండిపడ్డారు.

**రికార్డుల నిర్వహణలో నిర్లక్ష్యంపై మండిపాటు :** మంత్రి సవిత స్టోర్ రూము, డైనింగ్ హాల్, వంటశాలను తనిఖీ చేశారు. స్టోర్ రూములో రికార్డుల నిర్వహణ సరిగా లేకపోవడంతో >>2

## మదనపల్లెలో మళ్లీ సిఐడి తనిఖీలు 2లో

వార్త

నిరంతరం నిన్ను ఎవరో
కనిపెట్టి చూస్తున్నారన్న స్పృహతో
నీవు ప్రవర్తించు.

-ఎమర్సన్

# సూత్రధారులే మూలం!

ఎన్ని చట్టాలు చేసినా, ఎంతమంది అధికారులను నియమించినా, మరెన్నిసార్లు హెచ్చరించినా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి ఎర్ర చందనం దుంగల స్మగ్లింగ్‌ను నియంత్రించలేకపోతున్నారు. అరుదైన, ప్రపంచంలో ఎక్కడా దొరకని ఎర్ర చందం వృక్షసంపదను కాపాడేందుకు పాలక పెద్దలు తీసుకుంటున్న చర్యలు ఏమాత్రం ఫలితాలు ఇవ్వలేకపోతున్నాయి. ప్రత్యేక టాస్క్‌ఫోర్స్‌ను ఏర్పాటు చేశారు. అవసరమైన అన్ని హంగులు కల్పించారు. ప్రాణాలకు తెగించి ఆ సిబ్బంది రాత్రింబవళ్లు ఆ వృక్షసంపదను కాపాడేందుకు కృషి చేస్తున్నారు. పదుల సంఖ్యలో స్మగ్లర్లు టాస్క్‌ఫోర్స్ సిబ్బంది చేతిలో మరణించినా ఏమాత్రం వెలువడడం లేదు. కొన్ని సందర్భాల్లో సిబ్బందిపై దాడులకు చివరకు చంపడానికి కూడా స్మగ్లర్లు వెనుకాడడం లేదు. ఇందుకు వారు తుపాకులువంటి మారణాయుధాలను కూడా వాడుతున్న విషయం వారివద్ద నుండి స్వాధీనం చేసుకుంటున్న తుపాకులే సజీవ సాక్ష్యం. ఈ యేడాది ఫిబ్రవరిలో ఎర్రచందనం తరలిస్తున్న ఒక కారును కానిస్టేబుల్ ఆపే ప్రయత్నం చేయడంతో తొక్కించుకుంటూ స్మగ్లర్లు వెళ్లిపోయారు. తీవ్రంగా గాయపడ్డ కానిస్టేబుల్‌ను ఆస్పత్రికి తరలించే ప్రయత్నం చేస్తుండగానే మరణించాడు. అయితే సహచర ఉద్యోగులు ఢీకొట్టి పారిపోతున్న వాహనాన్ని వెంబడించి కొంతదూరం వెళ్లిన తర్వాత పట్టుకోగలిగారు. అందులో ఇద్దరు స్మగ్లర్లను అదుపులోకి తీసుకున్నారు. ఇలాంటి సంఘటనలు తరుచుగా జరుగుతున్నాయి. నిందితులను తమిళనాడుకు చెందిన వారిగా గుర్తించారు. గత మూడు, నాలుగు దశాబ్దాలుగా అత్యంత విలువైన ఈవృక్ష సంపద తరలిపోతూనే ఉన్నది. ప్రతిసారి కూలి కోసం వచ్చి ఎర్రచందనం చెట్లను కూలగొడుతున్నకూలీలే పట్టుబడుతున్నారు తప్పవారి వెనుక ఉన్న పెద్దల హస్తం వెలుగుచూడడం లేదు. ఆ ప్రాంతంలో ఎవరిని అడిగినా ఎర్రచందనం స్మగ్లింగ్ వెనుక పాత్ర ఎవరెవరిది ఉందో కథలుకథలుగా చెప్తారు. అయినా పాలక పెద్దలు ఆవైపు దృష్టిసారించకుండా మూలాల్లోకి వెళ్లకుండా ఈ అక్రమ స్మగ్లింగ్‌ను నిరోధించేందుకు ప్రయత్నం చేయడం ప్రయోజనం లేకుండాపోతున్నది. ప్రపంచంలో ఎక్కడా దొరకని ఈ ఎర్రచందనం ఆంధ్రప్రదేశ్‌లో కడప, చిత్తూరు, నెల్లూరు జిల్లాల్లో మాత్రమే ఈ వృక్షసంపద విస్తరించి ఉంది. వీటిని 1973లో అరుదైన వృక్షాల జాబితా స్పైడ్స్ (కన్వెన్షన్ ఆఫ్ ఇంటర్నేషనల్ ట్రేడింగ్ ఎన్‌డేంజర్డ్ స్పైస్)లోకి చేర్చారు. ఆనాటి నుంచి ఎర్రచందం దుంగలు ఎగుమతిపై నిషేధం అమలులోకి వచ్చింది. కేవలం కొన్ని ప్రాంతాలకే పరిమితమైన ఈవృక్షాలను సంరక్షించేందుకు పాలకులు పటిష్టమైన చర్యలే తీసుకున్నారు. వాస్తవంగా చూస్తే ఈ ఎర్రచందనానికి భారత్‌లో పెద్ద గిరాకీలేదు. మార్కెట్ కూడా లేదని చెప్పొచ్చు. జపాన్, చైనా దేశాల్లో ఊహించని రీతిలో డిమాండ్ ఉంది. అది అంతకంతకు పెరుగుతుండడం కోట్లాది రూపాయల ఆదాయం వస్తుండడం ఎర్రచందనాన్ని స్మగ్లర్లు అక్రమంగా విదేశాలకు తరలించి సొమ్ము చేసుకుంటున్నారు. సముద్రమార్గాల ద్వారా దేశ సరిహద్దులను దాటించేందుకు ఎప్పటికప్పుడు కొత్త వ్యూహాలను అనుసరిస్తున్నారు. కొన్ని ప్రాంతాల్లో వ్యవసాయోత్పత్తుల పేరుతో బోగస్ అనుమతులు కూడా పొందుతున్నారు. చెన్నై, ముంబయి, కొచ్చి తదితర రేవుల నుంచి సరుకు రవాణా ఓడల ద్వారా తరలిపోతున్నది. రోడ్డు మార్గాలను కూడా వదిలిపెట్టడం లేదు. ఢిల్లీ, చండీఘడ్ గోదాముల్లో దాచిన సరుకును ఒక వ్యూహం ప్రకారం నేపాలకు తరలిస్తున్నారు. అక్కడి నుంచి చైనాకు రవాణా అవుతున్నది. ఇదే కాదు మణిపూర్, మిజోరం రాష్ట్రాల నుంచి కూడా ఈ రవాణా యధేచ్ఛగా జరుగుతున్నట్లు సమాచారం. ఈచెట్లు కేవలం వెలుగొండ, శేషాచలం అడవుల్లో మాత్రమే పెరగడానికి కారణం ఏమిటో ఇప్పటికీ మన శాస్త్రవేత్తలు కనుక్కోలేకపోతున్నారు. 1700 సంవత్సరంలో బ్రిటిష్ శాస్త్రవేత్తలు ఎర్రచందనం చెట్లను దేశంలోని వివిధ ప్రాంతాలకు చివరకు తమ దేశానికి కూడా తీసుకువెళ్లి పరీక్షలు జరిపారు. చెట్లు అనుకున్న రీతిలో పెరగడం లేదు. పెరిగినా నాణ్యత లభించడం లేదు. ఇక ఈ చెట్లకు ఇంత విలువ ఎందుకు వస్తున్నది? ఎందుకు ఉపయోగిస్తున్నారు? తదితర విషయాల్లో ఇప్పటికీ స్పష్టత లేదు. సంగీత పరికరాలకు, ఆటంబాంబుల కోసం జపాన్ వీటిని కొంటున్నదని ప్రచారం జరిగినా ఆ తర్వాత తప్పని తేలిపోయింది. అణుఇంధన తయారీలోనూ, శృంగార సామాగ్రి తయారీలోనూ వీటిని వాడుతున్నట్లు ఊహాగానాలు వెలువడుతున్నాయి. అటు జపాన్ కానీ, ఇటు చైనా కానీ తాము వాటిని ఎందుకు కొంటున్నామో, ఎందుకు ఉపయోగిస్తున్నామో తదితర అంశాలు ఏవీ బయటకు రాకుండా అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నాయి. అంతర్జాతీయ బయోడైవర్సిటీ సంస్థ అధ్యయనం ప్రకారం ఒక టన్ను ఎర్రచందనానికి ఆరేడు కోట్ల రూపాయల వరకు ధరపలుకుతుందని చెప్తారు. అందుకే రాయలసీమలోని కొన్ని మాఫియా ముఠాలు కొందరు ఫ్యాక్షన్‌నేతలు, మరికొందరు రాజకీయ నాయకులు ఎర్రచందనం స్మగ్లింగ్‌ను తమ వ్యాపకంగా మార్చుకున్నారు. దీనికితోడు అటవీ పోలీసుశాఖ సిబ్బంది, అధికారుల్లో కొందరు వారితో చేతులు కలుపుతున్నట్లు ఆరోపణలున్నాయి. చట్టాల్లోనిలోపాలు, లొసుగులుకూడా స్మగ్లర్ల పాలిటవరంగా మారుతున్నాయి. ఇప్పటికైనా ప్రభుత్వం కళ్లు తెరవాలి. కడుపు కూటికోసం ఈ చెట్లను కూల్చేందుకు వస్తున్న కూలీలు పాత్రధారులే. వీరివెనుక ఉన్న సూత్రధారులను బయటకు తీసి మూలాలపై చర్యలు తీసుకుంటేనే ఈ స్మగ్లింగ్ ఆగుతుంది.

తెలివిగల వ్యక్తికి తప్పనిసరిగా ఎల్లప్పుడూ ఉండే లక్షణం ప్రతి విషయాన్ని తెలుసుకోవాలనే ఆతృత.



శామ్యూల్‌జాన్సన్

ధనం ఉండి మిత్రులను సంపాదించడం సులభం. అది లేకుండా మిత్రులను కలిగి ఉండటం గొప్పతనం.



బర్ట్రండ్ రస్సెల్

# ప్రజావాక్కు



### అప్పురహిత భారత్ సాధ్యమేనా?

ఒక్కమాటలో నిర్భయంగా చెప్పాలంటే అప్పు చేయనిది ఉప్పులేని పప్పుకూడు కూడా పుట్టదు. ఒక్కపూట కూడా గడవదు గాక గడవదు అన్న విధంగా ఉంది నేడు మన భారతదేశ ఆర్థికవ్యవస్థ తీరుతెన్నులు. ఎందుకంటే 2014 లో ఎన్డీయే అధికారంలోకి వచ్చేసరికి భారతదేశ అప్పు 45లక్షల కోట్లు. ప్రస్తుతం మనదేశం అప్పు దాదాపు ట్రిబుల్ అంటే 120 లక్షల కోట్లు దాటింది. ఇక 70 యేళ్లకు 45 లక్షల కోట్లు అయితే కేవలం ఏడేళ్లలో 75 లక్షల కోట్లు అయింది. ప్రతిరోజు 500 కోట్లు అప్పు. పెట్రోల్, డీజిల్ ధరల పెరుగుదల, వంట గ్యాస్ సిలిండర్ల ధరలు ఆకాశాన్ని అంటడం, ప్రభుత్వ ఆస్తులఅమ్మకం ఈ డబ్బంతా ఎక్కడికిపోతుంది అనేది సమాధానం లేని మిలియన్ డాలర్ల ప్రశ్నగానే మిగిలిపోతున్నది.

-బుగ్గన మధుసూదనరెడ్డి, బేతంచెర్ల, నంద్యాలజిల్లా

### హామీలను అమలుపరచండి

మేము అధికారంలోకి రాగానే రైతులకు రెండు లక్షల రూపాయలవరకుక్రాఫ్‌ఎలోను మాఫీచేస్తామని ఎన్నికలకు ముందు వరంగల్ సభలో కాంగ్రెస్ పార్టీ నాయకులు రాహుల్ గాంధీ రైతు డిక్లరేషన్ పథకాన్ని ప్రకటించడంతోపాటు, ఎన్నికల ప్రకారంలోరేవంత్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన వెంటనే డిసెంబర్ 9తారీఖు రైతులందరికి ఒకే దఫాలో రెండులక్షల రుణ మాఫీ చేస్తామని ప్రకటించినందుకు రైతులు పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేశారు. అధికారంలోకి వచ్చిన ఏడు నెలల తర్వాత రుణమాఫీకి శ్రీకారం చుట్టిన రేవంత్‌రెడ్డి 2018డిసెంబర్ నుండే రుణమాఫీ అంటూ సన్నాయినొక్కులు నొక్కడంతో అంతకుముందు బిఆర్‌ఎస్‌పార్టీ హయాంలో రుణమాఫీ అమలుకానీ రైతులను ప్రస్తుత ప్రభుత్వం ముంచిందని విమర్శలు చేస్తున్నారు.

-బూర్గుపల్లి కృష్ణయాదవ్, హైదరాబాద్

### రైతు ప్రభుత్వం

దేశవ్యాప్తంగా వేలాది మంది మానసిక క్షోభకు వందలాది మంది రైతుల మరణాలకు కారణం అవటం తప్ప బిజెపి రైతులకి చేసిందేమీ లేదు. ఇప్పుడు తెలంగాణ రైతుల కోసం పోరాటాలు చేస్తామంటున్నారు. వారి కోసం ఎలాంటి త్యాగాలు చేయడానికైనా సిద్ధమంటున్నారు. అంతా బూటకం. రైతులు వీరిని నమ్మరు.

-మిథునం, హైదరాబాద్

### అభివృద్ధికి మరో కోణం

మొన్న ఆంధ్రప్రదేశ్‌లో ఫ్యాక్టరీలో పేలుడు సంభవించింది. అందులో 17 మంది ప్రాణాలు కోల్పోయారు. ఇది ఎంతో దురదృష్టకరం. ఇది మరవకముందే మరో పేలుడు సంభవించింది. ఇది ముమ్మాటికీ ఫ్యాక్టరీ యాజమానుల నిర్లక్ష్యమే. గత ప్రభుత్వంయెడాపెడా ఫ్యాక్టరీలకు అనుమతులు మంజూరు చేసింది. ప్రభుత్వంఅన్నిపరిశ్రమలో ముమ్మర తనిఖీలుచేపట్టాలి. కేవలం పరిశ్రమలతోనే అభివృద్ధి జరుగుతుంది అనిభావించే ఏ రాష్ట్రంలోనైనా ఇటువంటి సంఘటనలు మరో కోణాన్ని చూపిస్తాయి.

-శ్రిష్టి శేషగిరి, సికింద్రాబాద్

### పొరుగుసేవల సిబ్బందికి న్యాయం చేయాలి

ప్రభుత్వ యంత్రాంగంలో కీలకంగా వ్యవహరిస్తున్న పొరుగు సేవల సిబ్బందికి ఏళ్లతరబడి వేతనాల విషయంలో అన్యాయం జరుగుతుంది. అతి తక్కువ జీతాలతో ఎన్నో ఏళ్లుగా విధులు నిర్వహిస్తున్న ఈసిబ్బందిపై ప్రభుత్వం దయచూపాలని కోరుతున్నారు. కనీస వేతన ఫార్ములాని అమలుపరిచి సిబ్బందికి న్యాయం చేయవలసిన అవసరం ఉంది. ప్రస్తుత కాలంలో ఒక సాధారణ కుటుంబం బతకడానికి కావలసిన కనీస అవసరాలను, ఆర్థికసూచీని ఆధారం చేసుకొని వేతనాలను కనీసం 28వేల నుంచి 35వేల వరకు పెంచవలసిన అవసరం ఉంది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో దాదాపు అన్ని శాఖల్లో కూడా పొరుగు సేవలు సిబ్బంది రెగ్యులర్ ఉద్యోగులతో సమానంగా విధులు నిర్వహిస్తున్నారు.

-బడగల సురేష్, శ్రీకాకుళంజిల్లా

### దేవాలయాల భూములను కాపాడాలి

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అనేక దేవాలయాల భూములు అక్రమంగా ఆక్రమించబడి, అనవసరమైన నిర్మాణాలకు ఉపయోగపడుతున్నాయి. ఈకారణంగా దేవాలయాలు తమ పూజా కార్యక్రమాలను సక్రమంగా నిర్వహించలేకపోతున్నాయి. భూముల ఆక్రమణలను నివారించేందుకు కఠినమైన చర్యలు తీసుకోవాలి. భూముల రక్షణ కోసం ముఖ్యమైన చట్టాలు, నిబంధనలు ఉండాలి. ఇలాంటి చట్టాలు రూపొందించి, వాటిని కఠినంగా అమలు చేయడం అవసరం. దేవాలయాల భూములను కాపాడేందుకు ప్రత్యేక ఆర్డినెన్స్‌లు కూడారూపొందించాలి. దేవాలయాల భూముల రక్షణకు ప్రజల సహకారం చాలా ముఖ్యం. దేవాలయాలు, వారి నిర్వాహకులు, స్థానిక ప్రజలు కలిసి పనిచేస్తే, భూముల పరిరక్షణ సాధ్యమవుతుంది.

-అప్పన్న గొనప, విశాఖపట్నం

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail: editpage@vaartha.com


# ఉక్రెయిన్, రష్యా పోరుతో ప్రపంచ శాంతికి ముప్పు!

***మొదట హసీనా బంగ్లాదేశ రాజకీయ అస్థిరత ఏవిధంగా మారుతుందో అంచనా లేకుండా, ఉక్రెయిన్, రష్యా సంఘర్షణలలో తలదూర్చటం ఎంతవరకు సబబు? కచ్చితంగా ప్రధాని ఈ విషయాలన్నీ కూలంకషంగా ఆలోచించి కానీ మరో దేశ సమస్య ప్రాధాన్యత అంచనాలలోకి పోలేరు. ఇరువక్షాల నాయకులు ఉక్రెయిన్‌లో దాదాపు రెండున్నర గంటలు చర్చించిన తర్వాత కూడా ఏవిధంగా ఈ దాడులను ఆపాలి. సంఘర్షణలను ఏవిధంగా సమిసిపోయేట్లు చేయాలి అన్న విషయంలో నిర్దిష్టంగా ఏ అభిప్రాయానికి రాలేకపోయారు. జయశంకర్ మనదేశ విదేశాంగ మంత్రి ఈ సమస్య పరిష్కారానికి అనేక మార్గాలు ఉన్నాయి, చర్చల ద్వారా, దౌత్యపరంగా, అంతర్జాతీయ చట్టాల ననుసరించి ఈ సంఘర్షణలను ఆపే ప్రయత్నం చేయక తప్పదు' అని అభిప్రాయపడ్డారు. రష్యా ఉక్రెయిన్ సమస్యకుతోడు అంతర్జాతీయంగా బంగ్లా సమస్య కూడా ఏర్పడటం గ్లోబల్ శాంతికి ప్రమాదమే!.***



రావులపాటి సీతారాంరావు

ఇండియా 'న్యూట్రల్' కాదు'శాంతి' వైపు ఉంటుంది అన్న ఒక్క సౌక్యంతో ప్రధాని మోడీ ఉక్రెయిన్ ప్రసిడెంట్ జెలెన్‌స్కీతో మనదేశం విదేశాంగ విధానాన్ని చెప్పకనే చెప్పినట్లయింది. ఆ విధమైన విధానం పాటించడం ఎంతవరకు ఆచరణాత్మకంగా ఉండటంతోపాటు ఆమోదయోగ్యంగా ఉంటుందనేది భవిష్యత్తు నిర్ణయిస్తుంది. గ్లోబల్ ఆధిపత్యం కోరే చైనా ఈ విధానానికి ఎంతవరకు మనదేశానికి ఆచరణలో అడ్డుపడకుండా ఉంటుందో ముందు ముందు తెలుస్తుంది. రష్యాలో పర్యటించిన ఆరు వారాల తర్వాత మన ప్రధాని జెలెన్‌స్కీతో ఉక్రెయిన్ దేశంలో కలవటం విదేశాంగా విధానంలో 'బాలెన్సింగ్ యాక్ట్'గానే నిపుణులు చెప్పటంలో ఆశ్చర్యపడాల్సిన అవసరమేమీలేదు! ఫిబ్రవరి2022 సంవత్సరంలో రష్యా, ఉక్రెయిన్ దేశంలో యుద్ధం మొదలుపెట్టింది. ఇండియా ఈ రెండు దేశాలకూ ఆ విషయంలో సమాన దూరంలోనే ఉంది ఇంతవరకూ! యుఎస్‌ఓ తీర్మానాలు ముఖ్యంగా రష్యాను విమర్శించే విషయంలో చర్చకు వచ్చినప్పుడు ఇండియా పాల్గొనలేదు. పశ్చిమ దేశాలు రష్యా ఆయిల్ దిగుమతులు యుద్ధ పరికరాలు లాంటి వాటిపై సాంక్షన్లు విధించినప్పుడూ మౌనాన్నే పాటించింది. జి-20 సమ్మిట్‌లో గత సంవత్సరం తమదేశాన్ని చేర్చమని ఉక్రెయిన్ అడిగినప్పుడూ స్పందించలేదు. రష్యాకు సంబంధించినంతవరకూ ఉక్రెయిన్ విషయంలో ఇప్పటివరకూ ఆచితూచి అడుగేయడం నిస్సందేహంగా ఉక్రెయిన్‌కు నచ్చటం లేదు. ఈ విషయంలో ఇండియా మరింత చొరవ తీసుకొని రష్యా దాడులను అదుపులో ఉంచేందుకు ఉక్రెయిన్ సహకరించాలని కోరుతున్నందువల్ల ప్రధాని మోడీ రష్యా పర్యటనను కూడా స్వాగతించలేదు. అయితే 1991లో ఉక్రెయిన్ స్వాతంత్ర్య సముపార్జన తర్వాత ఇండియా ప్రధాని, మొదటి పర్యటన కావించటం ఒకవిధంగా గమనించదగ్గ పరిణామమే అని ఉక్రెయిన్ కూడా భావిస్తున్నది. ఈ పర్యటన ఇండియా పాలసీలో కొంత మార్పుకు దారితీస్తుందేమోనని కూడా ఆ దేశం ఆశాభావంతో ఉన్నది. పర్యటన దినాలు తక్కువే అయినా ఇరుదేశాల నాయకులు రష్యా, ఉక్రెయిన్ మధ్య యుద్ధాల గురించి సంఘర్షణ గురించి మనసు విప్పి మాట్లాడుకోవటం జరిగిందని విదేశాంగ విధాన నిపుణులు ఒక అంచనాకు వచ్చారు. ఇద్దరు నాయకులు యుద్ధంలో చిన్న పిల్లల మృతి సందర్భంగా ఏర్పరిచన మెమోరియల్ సందర్శించి నివాళులు అర్పించారు. అయితే ఇతర విదేశీ నాయకులు 2022 నాటి నుంచి సందర్శించే విధంగా యుద్ధంలో చనిపోయిన వారి బంధువులను కానీ గాయ పడిన వారిని కానీ, సివిలియన్స్‌ను కానీ మోడీ కలిసే ప్రయత్నం చేయలేదు. ఇరుపక్షాలు మాత్రం నాలుగైదు ఒడంబడిక పత్రం మీద సంతకాలు చేశాయి. వ్యవసాయం, మెడికల్, కల్చర్, కమ్యూనిటీ అభివృద్ధికి తోడ్పాటులాంటి విషయాల్లో ఈ అగ్రిమెంట్లు జరిగాయి. మరింత లోతుగా మరిన్నిముఖ్య విషయాలు చర్చల్లో వచ్చినట్లుగా లేవు. స్ట్రాటజిక్ స్నేహం కానీ, టెలికాం, మెడికల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, కన్‌స్ట్రక్షన్ ఎక్విప్‌మెంట్‌లాంటివి ఉక్రెయిన్ రిక్వెస్ట్ చేసిన విషయాలు మాట్లాడుకోవడం జరుగలేదు. నవంబర్‌లో దేశ రాజధాని క్యైవ్‌లో సమ్మిట్ జరపాలని, అందులో ఇండియా చొరవతీసుకొని



ఈ సమస్యను ఒక కొలిక్కి తెచ్చేందుకు గణనీయమైన రోల్ పోషించే విషయంలో ప్రధాని మోడీ ఒక మార్గాన్ని చూపించాలని ఉక్రెయిన్ అభిలషిస్తున్నది. ప్రధాని మోడీ అంతర్జాతీయ స్థాయిలో పెద్ద నాయకుడిగా గుర్తింపు పొందారు. ప్రపంచదేశాల నాయకులలో వేళ్లమీద లెక్కపెట్టే ఇద్దరు ముగ్గురు నాయకులలో ఒకరుగా ఉన్నారు. శాంతి ప్రతిపాదనలు మోడీ అగ్రదేశాలకు సూచిస్తే కచ్చితంగా ఈ సంఘర్షణ సమిసిపోవడానికి అమెరికా, చైనా లాంటి దేశాలు కూడా కాదనలేని పరిస్థితి. గ్లోబల్ సౌత్‌కు సంబంధించిన అగ్రనాయకుడిగా మోడీచొరవ తీసుకోవటం కూడా ఇండియాకు లాభమేమో. యూరప్ దేశాలపై యుద్ధ నీలినీడలు తొలగిపోవటం వల్ల విధించిన సాంక్షన్లు తొలగిపోయే అవకాశం ఉంది. దానివల్ల అభివృద్ధి దిశలో నడుస్తున్న ఆసియా దేశాలకు అభివృద్ధి కుంటుపడకుండా ఆర్థికంగానే మేలు జరుగుతుంది. అయితే ఇండియా ఈ విషయంలో సంఘర్షణలో ఇరుక్కున్న దేశాలకు సందేశాలు పంపటం తప్ప పూర్తి చొరవతో పరిష్కారంలో భాగం కావాలనే దృక్పథాన్ని కనపర్చలేదు. ఇరుదేశాలు ప్రత్యక్షంగా చర్చలు చేయాలనే కోరికతోనే ఇండియా ఇప్పటి వరకూ ఉంది. ప్రధాని ఈ పర్యటన అందుకు దారితీస్తుందని అనుకున్నారు కానీ ఆ సంకేతాలు మనదేశం ఇవ్వలేదు. రష్యాకు అలాంటి మనదేశ వైఖరి ఊరటను కలిగిస్తే ఉక్రెయిన్‌కు నిరుత్సాహాన్ని కలిగిస్తుంది. అమెరికా, యూరప్ దేశాలు తమ చేతులలోంచి సమస్య పోకూడదనే ధోరణితోనే వ్యవహరిస్తున్నాయి. కానీ ఇండియా పరిష్కారం కోసం చొరవ ప్రదర్శించడం పెద్దగా ఆ దేశాలకు రుచించకపోవచ్చు. చైనా సరేసరి, రష్యాకు సహకరించటమే చైనా ప్రణాళికలో ఒక భాగం అని తెలుసు. బంగ్లాదేశ్ పరిణామాలతో ఇండియా విదేశాంగ విధానం, అంతర్జాతీయ విషయాలలో మరింత మెలుకువగా ఉండాల్సిన అవసరం ఏర్పడింది. హసీనా పదవీచ్యుతీ, ఆమె మనదేశానికి అకస్మాత్తుగా రావటం, విభ్రాంతి కలిగించిన సంఘటన. ఆ దేశంలో ఇప్పటికే భారతదేశం అంటే మండిపడుతున్న స్థితి. అక్కడి హిందువులకూ, మైనార్టీలకూ అత్యంత ఇబ్బందికర పరిస్థితులు ఏర్పడ్డాయి. వారికి మన పూర్తి సహాయ సహకారం ఇవ్వాల్సిన ప్రాథమిక బాధ్యతను కాదనలేనిస్థితి. ఇలాంటి పరిస్థితులలో శాంతి సందేహాలను ఇవ్వడం మినహా సంఘర్షణను పరిష్కరించే చొరవను భారతదేశం ఎలా తీసుకోగల్గుతుంది. అమీర్ ఖుస్రూ మొహమ్మద్ చౌదరి (బంగ్లాదేశ్‌లోని హసీనా పార్టీకి వ్యతిరేక పార్టీ బి.యన్.పి ప్రముఖ నాయకుడు) ఇప్పటికే భారతదేశం బంగ్లా పాలసీ పూర్తిగా విఫలమైంది అని విమర్శిస్తున్నారు. రాజకీయంగా అస్థిరత ఆ దేశంలో ఏర్పడటానికి ఇండియా హసీనా బలాన్ని అంచనా వేయకుండా ఆమెనాయకత్వాన్ని బలపర్చటంవల్ల కూడా అని మనదేశాన్ని తప్పుపట్టున్నారు. ఆయన ఆ విధంగా విమర్శించడం భారతదేశం పట్టించుకోవాల్సిన అవసరం లేదు కానీ మొదట హసీనా బంగ్లాదేశ రాజకీయ అస్థిరత ఏవిధంగా మారుతుందో అంచనా లేకుండా, ఉక్రెయిన్, రష్యా సంఘర్షణలలో తలదూర్చటం ఎంతవరకు సబబు? కచ్చితంగా ప్రధాని ఈ విషయాలన్నీ కూలంకషంగా ఆలోచించి కానీ మరో దేశ సమస్య ప్రాధాన్యత అంచనాలలోకి పోలేరు. ఇరుపక్షాల నాయకులు ఉక్రెయిన్‌లో దాదాపు రెండున్నర గంటలు చర్చించిన తర్వాత కూడా ఏవిధంగా ఈ దాడులను ఆపాలి. సంఘర్షణలను ఏవిధంగా సమిసిపోయేట్లు చేయాలి అన్న విషయంలో నిర్దిష్టంగా ఏ అభిప్రాయానికి రాలేకపోయారు. జయశంకర్ మనదేశ విదేశాంగ మంత్రి ఈ సమస్య పరిష్కారానికి అనేక మార్గాలు ఉన్నాయి, చర్చల ద్వారా, దౌత్యపరంగా, అంతర్జాతీయ చట్టాల ననుసరించి ఈ సంఘర్షణలను ఆపే ప్రయత్నం చేయక తప్పదు' అని అభిప్రాయపడ్డారు. రష్యా ఉక్రెయిన్ సమస్యకు తోడు అంతర్జాతీయంగా బంగ్లా సమస్య కూడా ఏర్పడటం గ్లోబల్ శాంతికి ప్రమాదమే!. ●

# ఆహారంలో మైక్రోప్లాస్టిక్ కాలుష్యం

డాక్టర్ కృష్ణకుమార్ వేపకొమ్మ

ఇటీవల టాక్సిక్స్ లింక్ అనే పర్యావరణహిత సంస్థ విడుదల చేసిన మైక్రోప్లాస్టిక్స్ ఇన్ సాల్ట్ అండ్‌షుగర్' అధ్యయన నివేదికలో కొన్ని సంచలన విషయాలు బయటపడ్డాయి. భారతదేశంలో ఉత్పత్తి అవుతున్న ఉప్పు, చక్కెరలకు సంబంధించిన ప్రతిపరీక్ష నమూనాలలో సూక్ష్మ ప్లాస్టిక్‌లు ఉన్నాయని వివిధ జాతీయ మీడియా బృందాలు కూడా తమ నివేదికలో వారు ఆ అధ్యయన ఫలితాన్ని వెల్లడించారు. ఈ ప్రకటన అటు ప్రభుత్వాన్ని, ఇటు ప్రజలను ఆందోళనకు గురి చేస్తున్నాయి. ఈ సూక్ష్మప్లాస్టిక్‌ల ఉనికి ప్రజల ఆరోగ్యం, పర్యావరణ భద్రతల మీద ఎంతో ప్రభావాన్ని చూపుతాయని నిపుణులు భావిస్తున్నారు. భారతీయ కిచెన్‌లో ఉపయోగించే అత్యంత ముఖ్యమైన వస్తువుల్లో ఒకటి ఉప్పుకాగా, మరొకటి చక్కెర. ఈ రెండింటిలో మైక్రోప్లాస్టిక్ ఉన్నాయని తాజా నివేదిక తేల్చింది. ఈ మైక్రోప్లాస్టిక్ కణాలు 0.1 నుండి 5మిల్లీ మీటర్లు ఉండి, చిన్నా పెద్దా, ప్యాక్ట్ లేదా అన్‌ప్యాక్డ్ అనే తేడా లేకుండా ఇండియాలో అందుబాటులో ఉన్న అన్ని ఉప్పు, చక్కెర బ్రాండ్లలో ఈ మైక్రో ప్లాస్టిక్ ఉన్నట్లు ఈ నివేదిక పేర్కొంది. టాక్సిక్ లింక్ సూచించిన ప్రకారం ప్రతిభారతీయుడు రోజుకు సగటున10.98 గ్రాముల ఉప్పు భుజిస్తున్నారని, ఇది ప్రపంచ ఆరోగ్య సంస్థ సిఫారసు చేసిన రోజుకు ఐదు గ్రాముల పరిమితికి రెట్టింపు భుజిస్తున్నారనీ మనకు తెలుస్తోంది. ఈ పరిశీలనలను బట్టి మనదేశంలో ప్రతివ్యక్తి రోజుకి సగటునసుమారు పదిస్పూన్ల చక్కెర వినియోగంతో, ప్రతిసంవత్సరం దాదాపు 18కిలోల చక్కెర భుజిస్తాడని వారి నివేదిక తేల్చి చెప్పింది. దీనిని



బట్టి చూస్తే మైక్రోప్లాస్టిక్‌లు మనకు తెలియకుండానే మన శరీరంలోకి ప్రవేశిస్తున్నాయని విశదమైంది. బ్రిటన్‌లోని యూనివర్సిటీ ఆఫ్ హాల్ పరిశోధకుల ప్రకారం అధిక స్థాయిలో మైక్రోప్లాస్టిక్స్ తీసుకోవడం మానవ కణాలపై మైక్రోప్లాస్టిక్స్ టాక్సికాలజికల్ ప్రభావాన్ని చూపి, కణనష్టం, వాపు, అలర్జీలకు దారితీయవచ్చు. చిన్న సైజుగల మైక్రోప్లాస్టిక్‌లు మెదడులోకి ప్రవేశించి ప్రవర్తనలో మార్పులకు దారితీస్తాయని నిపుణులు సూచిస్తున్నారు. ఫుడ్‌అండ్ అగ్రికల్చర్ ఆర్గనైజేషన్ చక్కెర, ఉప్పులో మైక్రోప్లాస్టిక్‌ల ఉనికిని గుర్తించింది. ప్రపంచవ్యాప్తంగా మైక్రో ప్లాస్టిక్‌ల ప్రాబల్యం ఉన్నప్పటికీ, భారతదేశంలో వీటి ఆరోగ్యంపై ప్రభావం గురించి ఇంకా పూర్తి సమాచారం అవసరమని నివేదిక స్పష్టం చేసింది. ఆహారంలో పెరుగుతున్న మైక్రోప్లాస్టిక్ కాలుష్యాన్ని నివారించేందుకు ఫుడ్‌సేఫ్టీ అండ్‌స్టాండర్డ్స్ అథారిటీ ఆఫ్ ఇండియా ఆగస్టు 18న న్యూఢిల్లీలో కొత్త ప్రాజెక్టును ప్రారంభించింది. మైక్రోప్లాస్టిక్ కాలుష్యం పెరుగుతున్న ముప్పు అని, దీనిపై తక్షణం దృష్టిసారించాల్సిన అవసరం ఉందని వారుగుర్తించారు. ప్లాస్టిక్‌ను వాడకూడదని పెద్దఎత్తున ప్రచారం చేస్తున్నప్పటికీ దానిని ఇంకా ఉపయోగించడం ఆందోళనకరం. ఒక విధంగా మన ఆరోగ్యంపట్ల మనమే నిర్లక్ష్యం చేస్తున్నాం. ఆహార ఉత్పత్తులలో మైక్రోప్లాస్టిక్ కాలుష్యాన్ని నియంత్రించడానికిప్రభుత్వం కఠినమైన నిబంధనలు, పర్యవేక్షణ వ్యవస్థలను అమలు చేయాలి. ఉప్పు, చక్కెరలలో మైక్రోప్లాస్టిక్లను అనుమతించ దగిన పరిమితులను సూచించి క్రమం తప్పక పర్యవేక్షణలు జరిపి, సాధ్యమైనంతవరకు వాటిని దూరంగా ఉంచే ప్రయత్నంచేయాలి. ఈహానికర సూక్ష్మ ప్లాస్టిక్‌ల వినియోగాన్ని ఎంతవరకు తగ్గించుకోగలిగితే ఆరోగ్యాన్ని అంత వరకు కాపాడుకోగలమని నిపుణులు సూచిస్తున్నారు. ●

# ప్రైవేట్ రంగంలోకి బొగ్గుగనులు!

బొలిముంత సాంబశివరావు

భారతదేశంలో అనేకరకాల ఖనిజ సంపదలు అపారంగా ఉన్నాయి. బొగ్గుఖనిజం వాటిల్లో ఒకటి. దేశంలో ఉన్న సహజ వనరులను, ప్రభుత్వ సంస్థలను ప్రైవేటీకరణ చేస్తున్నట్లుగానే బొగ్గు గనులను కూడా మోడీ ప్రభుత్వం ప్రైవేట్‌రంగానికి బదలీ చేస్తున్నది. ఫలితంగా దేశంలో బొగ్గు కొరత ఏర్పడి విదేశాల నుంచి దిగుమతి చేసుకోవాల్సి వస్తున్నది. ప్రపంచంలో భూగర్భ బొగ్గునిల్వలున్న దేశాలు అమెరికా, రష్యా, ఆస్ట్రేలియా, చైనా, భారతదేశాలు బొగ్గు ఉత్పత్తి, వినియోగంలో చైనా తర్వాత భారతదేశం రెండవ స్థానంలో ఉంది. జార్ఖండ్, ఒడిశా, ఛత్తీస్‌గఢ్, పశ్చిమ బెంగాల్, మధ్యప్రదేశ్, తెలంగాణ, మహారాష్ట్రలలో అతిపెద్ద బొగ్గు గనులున్నాయి. దేశంలో 32,900 కోట్ల టన్నుల బొగ్గు నిల్వలు ఉన్నాయని బొగ్గు మంత్రిత్వశాఖ పేర్కొంది. ఇది దేశ అవసరాలకు సరిపోతుంది. అలాంటప్పుడు బొగ్గు దిగుమతి అవసరం ఎందుకు ఏర్పడింది. నేషనల్ కోల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ 1956లో ప్రభుత్వరంగంగా ఏర్పడింది. అప్పటి ఉక్కు, గనుల శాఖమంత్రి ఎస్. మోహన్ కుమార మంగళం జాతీయం చేసిన జాబితాను, లక్ష్యాలను విడుదల చేశాడు. ప్రభుత్వ జాతీయ ఇంధన విధానంతో భారతదేశంలోని బొగ్గుగనుల జాతీయ నియంత్రణ రెండు దశల్లో జరిగింది. కోకింగ్ కోల్ చట్టాన్ని 16అక్టోబర్ 1971న ప్రకటించి (అప్పటి ఇండియన్ ఐరన్ అండ్ స్టీల్ కో, టాటా స్టీల్, దామోదర్ వ్యాలీ కార్పొరేషన్, క్యాప్టిల్ బొగ్గు గనులు మినహాయించబడ్డాయి) మొత్తం 226 కోకింగ్ బొగ్గు గనుల నిర్వహణను భారత ప్రభుత్వం చేపట్టి వాటిని జాతీయం చేసింది. 1972మే 1న భారత కోకింగ్ కోల్ లిమిటెడ్ ఏర్పడింది. 1973 జనవరిలో కోల్‌మైన్స్ ఆర్డినెన్స్ ప్రకటించడం ద్వారా కేంద్ర ప్రభుత్వం మొత్తం 711 నాన్ కోకింగ్ బొగ్గు నిర్వహణ చేపట్టింది. జాతీయికరణ తర్వాత దశలో ఈ గనులు 1973 మే 1 జాతీయం చేయబడ్డాయి. ఈ నాన్ కోకింగ్ గనులను నిర్వహించడానికి కోల్‌మైన్స్ ఆథారిటీ లిమిటెడ్ అనే ప్రభుత్వ సంస్థఏర్పడింది. ఈ రెండు కంపెనీ నిర్వహణ బాధ్యత కోసం 1975లో కోల్ ఇండియా లిమిటెడ్ ఏర్పడింది. గనులను జాతీయం చేసినతర్వాత ప్రభుత్వ రంగ సంస్థలే అత్యధికంగా బొగ్గును ఉత్పత్తి చేస్తున్నాయి. కోల్ ఇండియానే 70 శాతం దాకా ఉత్పత్తి చేసింది. కొన్ని పెద్ద కంపెనీలకు క్యాప్టిల్ బొగ్గు గనులను కేటాయించగా ఉత్పత్తి చేసే బొగ్గును వాటి ప్లాంట్లలోనే వినియోగిస్తాయి. 2018-19లో మొత్తం బొగ్గు ఉత్పత్తి 730 మిలియన్ల టన్నులు కాగా, అందులో సిఐఎల్ 606 టన్నులు ఉత్పత్తి చేసింది. గనుల స్వాధీనం, జాతీయికరణ సమయంలో 76 లేక 77 మెట్రిక్ టన్నులు ఉత్పత్తి మాత్రమేఉంది. దీన్ని గమనిస్తే బొగ్గు ఉత్పత్తిలో సిఐఎల్ ఎంత అభివృద్ధి సాధించింది వెల్లడవుతుంది. బొగ్గు డిమాండ్ పెరిగినప్పుడల్లా



సిఐఎల్ బాగా పనిచేసింది. వార్షిక పెరుగుదల 6-7 శాతం సాధించింది. 2020-21 ఆర్థిక సంవత్సరంలో వివిధ పన్నుల పేర 44,07,581 కోట్లు కేంద్రానికి చెల్లించటమే కాకుండా 12,70,217 కోట్ల నికరలాభం గడించింది. దేశంలో సరళీకృత ఆర్థిక విధానాల అమలు, ప్రపంచ వాణిజ్య ఒప్పందం వలన ప్రభుత్వరంగ సంస్థల ప్రైవేటీకరణ ప్రారంభమైంది. 2014లో మోడీ నాయకత్వాన ఎన్డీయే కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రభుత్వ రంగ సంస్థల ఆస్తుల అమ్మకాలు తీవ్రమైనాయి. అందులో భాగంగా బొగ్గు గనుల వేలం ప్రక్రియ ప్రారంభమైంది. ప్రభుత్వ బొగ్గు గనుల అవసరాలకు సరిపడా బొగ్గు ఉత్పత్తిచేస్తూ లాభాలలో ఉండగా, 2017-18 సంవత్సరంలో బొగ్గు కొరత ఏర్పడిందని మోడీ ప్రభుత్వ బొగ్గు గనులశాఖ ప్రకటించడం ఆశ్చర్యం కలిగించింది. బొగ్గుకొరత రీత్యా ఇదేసంవత్సరం 235 మిలియన్ టన్నుల విదేశీ బొగ్గు దిగుమతి చేసుకోవడం జరిగింది. బొగ్గు కొరతకు కోల్ ఇండియా లిమిటెడ్ కారణం కాదు. బొగ్గు వెలికితీసే ప్రభుత్వ సంస్థలకు మోడీ ప్రభుత్వ సహకారం అందకపోవడం, సిఐఎల్ కొత్త బొగ్గు గనులు కేటాయించమని కోరినా కేటాయించకపోవడం, ప్రైవేట్ విద్యుత్ సంస్థలకు కేటాయించిన బొగ్గుగనుల్లో ఆ సంస్థలు ఉద్దేశపూర్వకంగా నామమాత్రపు ఉత్పత్తి చేయడం విద్యుత్ కేంద్రాలు చెల్లించాల్సిన వేలాది కోట్ల బకాయిలు చెల్లించకపోవడం బొగ్గు కొరతకు కారణంగా ఉంది. ప్రభుత్వ సహకారంఉంది అంటే దేశంలో అపారంగా ఉన్న నిల్వలను కోల్ ఇండియా లిమిటెడ్ బయటకు తీసి కొరత అనే మాటకు ఆస్కారం లేకుండా చేసేది. బొగ్గు ఉత్పత్తి తగ్గేలా చేసి, బొగ్గు కొరత పేరుతో దేశ, విదేశీ ప్రైవేట్ సంస్థల ప్రయోజనం కోసం బొగ్గు కొనుగోలుకు ఎన్డీయేప్రభుత్వం ధ్యేయంగా పెట్టుకుంది. అనేక దేశాల్లో బొగ్గుధరలు చాలా ఎక్కువగా ఉన్నాయి. మనదేశ ధర కంటే 30 శాతం ఎక్కువ ధరకు దిగుమతి చేసుకుంటున్నాం. ఆస్ట్రేలియాలో 250శాతం ధర పెరిగింది. ఇండోనేషియా నుంచి భారతదేశం అత్యధికంగా బొగ్గు కొనుగోలు చేస్తున్నది. టన్నుధర 60డాలర్ల (రూ.4500) నుంచి 200 డాలర్లకు (15వేలకు) పెరిగింది. కేంద్రప్రభుత్వ సంస్థ ఎన్టీపిసి 8,308కోట్ల విలువచేసే 6.25 మిలియన్ టన్నుల బొగ్గును ఒకప్రైవేట్ ఎంటర్‌ప్రైజెస్ ద్వారా కొనుగోలు చేసింది. దీనికిముందు కూడా 5.75మిలియన్ టన్నుల బొగ్గును రూ. 8,422 కోట్లకు సరఫరా చేయడానికి అదే గ్రూపుతోనే ఒప్పందం చేసుకుంది. ఎన్టీపిసి మొత్తం 20వేల మిలియన్ టన్నుల కొనుగోలుకు సిద్ధమైంది. దిగుమతిచేసుకున్న బొగ్గు విలువ 9 బిలియన్ల డాలర్ల దాకా ఉంది. దేశంలో బొగ్గు తవ్వకాల్లో అనేక వివాదాలు చోటు చేసుకున్నాయి. 1993 నుంచి రెండు దశాబ్దాల కాలంలో బొగ్గుకలిగి ఉన్నప్రాంతాలను తప్పుగా కేటాయించడంపై కోల్గేట్ కుంభకోణం యూపిఏ2 ప్రభుత్వాన్ని తీవ్రసంక్షోభంలోకి నెట్టింది. ఆగస్టు 2012లో భారత కంట్రోలర్ ఆడిటర్ జనరల్ బొగ్గుబ్లాకుల ప్రైవేటీకరణ, ప్రభుత్వ కంపెనీలకు కేటాయింపులు పారదర్శకంగా లేని ఏకపక్ష విధంగా ఉన్నాయని కేంద్రప్రభుత్వంపై అభియోగాలు మోపింది. 2014లో సుప్రీంకోర్టు 218 బొగ్గు బ్లాకుల్లో 214 బ్లాకులు రద్దు చేయాలని ఆదేశించింది. ఇంకా అనేక ఒప్పందాలను రద్దుచేస్తూ తీర్పుఇచ్చింది. కేంద్రంబొగ్గు గనులప్రత్యేక కేటాయింపుల చట్టానికి, గనుల ఖనిజాల చట్టానికి సవరణలుచేసి దాన్ని ఆమోదింపచేసింది. ఆ విధంగా సుప్రీంకోర్టు తీర్పునువ్యతిరేకించింది. ప్రభుత్వమే బొగ్గు వెలికితీసి విక్రయిస్తే 33వేలకోట్లకన్నా ఎక్కువ లభిస్తుంది. ●



## ఏలేశ్వరం ఘటనపై ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఆరా

**విజయవాడ ఆగస్టు 27 ప్రభాతవార్త ప్రతినిధి:** ఏలేశ్వరం గురుకులంలో విద్యార్థినులకు అస్వస్థతపై ఉపముఖ్యమంత్రి శ్రీ పవన్ కల్యాణ్ ఆరా మెరుగైన వైద్య సేవలు అందించాలని కాకినాడ జిల్లా కలెక్టర్ కు ఆదేశం కాకినాడ జిల్లా ఏలేశ్వరంలోని డా.బి.ఆర్ అంబేద్కర్ బాలికల గురుకులంలో 30 మంది విద్యార్థినులు అస్వస్థతకు గురైన విషయంపై ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఆరా తీశారు. ఈ రోజు ఉదయం నుంచి కడుపు నొప్పి విరేచనాలతో బాధపడుతూ ఆసుపత్రిలో చేరారు. ఈ విషయం తెలియగానే కాకినాడ జిల్లా కలెక్టర్ తో ఉపముఖ్యమంత్రి మాట్లాడారు. విద్యార్థినులకు మెరుగైన వైద్య సేవలందించే ఏర్పాటు చేయాలని ఎప్పటికప్పుడు వారి ఆరోగ్య పరిస్థితులను తెలుసుకోవాలని ఆదేశించారు. వీరికి చికిత్స నిమిత్తం ఏలేశ్వరంఒ ఆసుపత్రికి స్పెషలిస్టులను పంపిం చాలన్నారు. గురు కులంలో విద్యార్థినులకు అందించిన ఆహారం, తాగు నీరు పరీక్షలు చేయించాలని స్పష్టం చేశారు.



## పార్టీ పట్టించుకోవడం లేదు జనసేనలోకి వెళ్తున్నానని ప్రచారం చేస్తున్నారు

**- మాజీ మంత్రి బాలినేని కీలక వ్యాఖ్యలు**

**ఒంగోలు, ప్రభాతవార్త :** మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. వైసీపీ అధికారంలో ఉన్నా లేకున్నా పార్టీలో రెబల్. పార్టీని డైరెక్టుగా కామెంట్ చేయడమే కాదు. పార్టీ తప్పులను ఓపెన్‌గా చెప్తుంటారు బాలినేని. ఒంగోలులో ఓటమి తరువాత బాలినేని పార్టీ మారతారని ఆయన జనసేనలోకి వెళ్తున్నారన్న చర్చ జోరుగా సాగుతుంది. వైసీపీలో ఎన్నికల ముందు నుండే అంటిముటనట్లుగా ఉంటున్న బాలినేని ఇప్పుడు పార్టీ మార్పు ఖాయమన్నది ఆ ప్రచార సారాంశము. అయితే పార్టీ మార్పుపై మంగళవారం హైదరాబాద్‌లోని తన నివాస గృహంలో తనను కలిసిన విలేకర్లతో ఆయన ఈ విధంగా స్పందించారు. ఈవీఎంలపై తాను చేస్తున్న పోరాటానికి కనీసం పార్టీ పట్టించుకోవడం లేదన్నారు. పార్టీకి చెబుదామంటే కనీసం వినే పరిస్థితుల్లో లేదన్నారు. పార్టీ కోసం కష్టపడి పనిచేశానని అన్నారు. అయినా ఎవరు తనవైపు చూడటం లేదన్నారు. తాను జనసేనలోకి వెళ్తున్నానని చేస్తున్నారని, బహుశ జనసేనలోకి వెళ్ళకుండా ఉండేందుకు కూడా తనపై ఇలా ఆరోపణలు చేస్తున్నారేమోనని బాలినేని వ్యాఖ్యానించారు. తనకు ప్రజలు మద్దతుగా ఉన్నారని, ఎవరికి భయపడేది లేదన్నారు. నేను ప్రజలకు సేవకుడినని, ప్రకాశం జిల్లా ప్రజలు నా వెన్నంటి ఉండి ఐదు సార్లు ఎమ్మెల్యేగా గెలిపించారని వారి కోసం ఏమి చేయడానికైనా తాను సిద్ధమేనని ఆయన పేర్కొన్నారు. తనకు ప్రజలు మద్దతుగా ఉన్నారని, ఎవరికి భయపడేది లేదన్నారు.

# జగన్ హయాంలో డిస్కంల అప్పులు తీర్చడానికి మళ్లీ అప్పులు:మంత్రి గొట్టిపాటి

**విజయవాడ ఆగస్టు 27 ప్రభాతవార్త ప్రతినిధి:** గత ప్రభుత్వపాలనలో విద్యుత్ వ్యవస్థ సర్వనాశనం అయ్యిందని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ అన్నారు. మాజీ ముఖ్యమంత్రిజగన్ రెడ్డి అనాలోచిత నిర్ణయాల కారణంగా డిస్కంల పనితీరు దారుణంగా పడిపోయిందని తెలిపారు. గడిచిన ఐదేళ్ల కాలంలో డిస్కంల అప్పుడు అంతకంతకు పెరిగాయని ఆరోపించారు. డిస్కంల అప్పులు పేరు చెప్పి కరెంటు బిల్లులు పెంచి జగన్ రెడ్డి ప్రజల రక్తం తాగారని మండిపడ్డారు. నాడు చంద్రబాబు అధికారంలో ఉన్నప్పుడు ఐదేళ్లఓ ఒక్కసారి కూడా కరెంట్ బిల్లులను పెంచింది లేదన్నారు. అయితే జగన్ రెడ్డి మాత్రం ఐదేళ్ల కాలంలో 9 సార్లు విద్యుత్ చార్జీలను పెంచారని దుయ్యబట్టారు. డిస్కంల పేరు చెప్పి జగన్ విద్యుత్ చార్జీలు పెంచినా డిస్కంలకు ఒరిగింది ఏమీ లేదని మంత్రి గొట్టిపాటి రవి కుమార్ అన్నారు. అంతేగాకుండా వైసీపీ హయాంలో అప్పుడు 79 శాతం పెరిగినట్లు గుర్తు చేశారు. ప్రస్తుతం అప్పు తెస్తే కాని నడపలేని స్థితిలో డిస్కంలు ఉన్నాయని మంత్రి గుర్తు చేశారు. గత ప్రభుత్వం చెల్లించాల్సిన సబ్సిడీలు ఇతర మొత్తాలు కలిపి ఇప్పటికి రూ.34954 కోట్లను బకాయిలుగా ఉన్నాయని తెలిపిన మంత్రి వైసిపి ఏలుబడిలో డిస్కంల అప్పులు కట్టడానికి మళ్లీ మళ్లీ అప్పులు చేశారని చెప్పారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత గతంలో ఉన్న పరిస్థితిని మార్చే దిశగా అడుగులు వేస్తున్నామని మంత్రి రవి కుమార్ పేర్కొన్నారు. జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తరువాత డిస్కంల పనితీరు దారుణంగా పడిపోయిందని మంత్రి గొట్టిపాటి రవి కుమార్ తెలిపారు. వాటి పని తీరు ఆధారంగా కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన రేటింగ్‌లో కూడా మన డిస్కంల ఏ నుంచి బీ, సీ ,డీ కేటగిరిలకు పడిపోయినట్లు గుర్తు చేశారు రేటింగ్ పడిపోవడంతో అప్పులపై వడ్డీ రేటు



పెరిగిందని మంత్రి స్పష్టం చేశారు. రాష్ట్ర విభజన సమయంలో కూడా చంద్రబాబు నాయుడు విధానపరమైన నిర్ణయాల కారణంగా డిస్కంల పనితీరులో ఏ రేటింగ్ ఉండేవని గుర్తు చేశారు. విభజనసమయంలో ఏపీ చాలా ఇబ్బందులు ఎదుర్కొందని సవాళ్లు మనకు కొత్తమేమీ కాదని అన్నారు. విద్యుత్ వ్యవస్థను పటిష్టం చేయడంలో చంద్రబాబు నాయుడుకు మంచి ట్రాక్ రికార్డ్ ఉందని చెప్పారు. సీఎం ఇప్పుడు విద్యుత్ పై ప్రత్యేక శ్రద్ధ పెట్టినట్లు తెలిపారు. త్వరలోనే అప్పులను తగ్గించి, డిస్కంలను గాడిలో పెట్టేలా చర్యలు చేపట్టనున్నట్లు స్పష్టంచేశారు. కేంద్ర ప్రభుత్వ రేటింగ్ ల్లో ఏ ప్లస్ కోసం తాము ఆరాటపడమని తెలిపిన ఆయన మా పనికి తగ్గ ఫలితాలు రానున్న రోజుల్లో ప్రజలు చూస్తారని వివరించారు. ఎట్టిపరిస్థితుల్లో కూడా ప్రజల మీద అధిక బారం వేసే ప్రసక్తి లేదని స్పష్టం చేశారు.

## కానిస్టేబుల్ పోస్టులకు త్వరలో దేహదారుఢ్య పరీక్షల షెడ్యూల్!

**విజయవాడ ఆగస్టు 27 ప్రభాతవార్త ప్రతినిధి:** గత ప్రభుత్వం హయాంలో అర్థవంతంగా ఆగిపోయిన కానిస్టేబుల్ పోస్టుల నియామక ప్రక్రియను సాధ్యమైనంత త్వరగా పూర్తి చేసుందుకు కూటమి ప్రభుత్వం ఏర్పాట్లుచేస్తుంది. కానిస్టేబుల్ పోస్టుల భర్తీకి సంబంధించి కోర్టులో కొన్ని కేసులు నమోదైన సంగతి తెలిసిందే. వీటిపై న్యాయ నిపుణుల అభిప్రాయం తీసుకుని తదుపరి కార్యాచరణ చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించింది. దీనిపై ఇప్పటికే డీజేపీ సీహెచ్ ద్వారకా తిరుమలరావు, పోలీసు నియామక మండలి చైర్మన్ పీహెచ్‌డీ రామకృష్ణ సమీక్షలు నిర్వహించారు.ఆగస్టు నెలాఖరులోగా నియామక ప్రక్రియకు సంబంధించిన షెడ్యూల్ విడుదల చేసేందుకు చర్యలు తీసుకుంటున్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 6100 పోలీస్ కానిస్టేబుల్ పోస్టుల భర్తీకి 2022 నవంబరు 28న నోటిఫికేషన్ విడుదలైన సంగతి తెలిసిందే. గతేడాది జనవరి 22న ప్రిలిమినరీ పరీక్ష నిర్వహించగా ఈ పరీక్షకు 458219 మంది హాజరయ్యారు. గతేడాది ఫిబ్రవి 5న ఈ ఫలితాలు కూడా వెలువడ్డాయి. వీరిలో తదుపరి దశకు 95209 మంది అభ్యర్థులు ఎంపిక య్యారు. అర్హత సాధించిన వారిలో 77876 మంది పురుషులు, 17332 మంది మహిళలు ఉన్నా రు. వీరికి అదే ఏడాది 13 నుంచి 20వ తేదీ వరకూ ఫిజికల్ మెజర్‌మెంట్ టెస్ట్ ఫిజికల్ ఎఫీషియన్సీ టెస్ట్‌లు నిర్వ హించాల్సి ఉంది. ఈ మేరకు హాల్ టికెట్లు కూడా జారీ చేశారు. అయితే ఈ ప్రక్రియ పట్ట భద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల వల్ల ఆగిపోయింది. ఆ ఎన్నికలైపోయాక కూడా నియామక ప్రక్రియ కొనసాగించలేదు. ఇక అప్పటి నుంచి ఈ పోస్టుల భర్తీ గురించి పట్టించుకున్నా నాథుడే లేడు ఇటీవల అధికారం చేపట్టిన ఎన్డీయే ప్రభుత్వం ఆ నియామక ప్రక్రియ కొనసాగింపు బాధ్యత తీసుకుంది.

ప్రిలిమినరీ పరీక్ష అనంతరం తదుపరి దశకు ఎంపికైన 95208 మంది అభ్యర్థులకు రెండో దశలో దేహదారుఢ్య, శారీరక సామర్థ్య పరీక్షలు నిర్వహించాలి.

నోటిఫికేషన్ జారీ కంటే రెండేళ్ల ముందు నుంచే అభ్యర్థులు కోటి ఆశలతో ఈ పరీక్షలకు సన్నద్ధమవుతున్నారు.

## ఇసిని కలిసిన వైఎస్సార్సీ బృందం

**విజయవాడ ఆగస్టు 27 ప్రభాతవార్త ప్రతినిధి:** సచివాలయంలో ఎన్నికల ప్రధానాధికారిని కలిసింది వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బృందం ఏపీ సీఈవోను కలిసిన టీమ్‌లో మాజీ మంత్రులు అంబటి రాంబాబు మెరుగ నాగార్జున ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు తదితర నేతలు ఉన్నారు. ఈ సందర్భంగా అంబటి రాంబాబు మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా మే 13న తేదీన ఎన్నికలు జరిగితే జూన్ 4వ తేదీన ఎన్నికల ఫలితాలు వచ్చాయి. కూటమి గెలుపు షాక్ ఇచ్చింది . మొదట నమ్మలేకపోయాం అన్నారు. అయితే ఓట్ ఫర్ డెమాక్రసీ అనే సంస్థ పోలింగ్‌పై అనుమానాలు వ్యక్తం చేసింది. భారత ఎన్నికల సంఘం ఈ అనుమానాలు నివృత్తి చేయాలన్నారు. ఏ లోపం లేకుండా ఎన్నికలు జరిగాయని చెప్పాల్సిన బాధ్యత ఈసీకి ఉందన్న ఆయన ఎన్నికలయ్యాక ఏపీలో 68.12 శాతం పోలింగ్ పూర్తి అయిందని ఈసీ చెప్పింది. తర్వాత 76.5 శాతానికి పెరిగింది. ఫైనల్‌గా 80.66 శాతంగా ప్రకటించారు. కౌంటింగ్ సమయంలో 82 శాతం పోలింగ్ జరిగినట్లుగా ఈసీ చెప్పిందన్నారు.

## సెప్టెంబర్ 13న అన్నా క్యాంటిన్ ప్రారంభం త్వరలో టిడ్కో గృహాలు: కమిషనర్ ఎం.రమేష్‌బాబు

**శ్రీకాళహస్తి,ఆగస్టు 27 ప్రభాతవార్త** శ్రీకాళహస్తి మున్సిపాలిటిని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయటానికి తనకు అవకాశం ఉ న్నంత వరకు కృషి చేసానని పొన్నూరు మున్సిపాలిటికి బదిలి అయిన కమిషనర్ ఎం.రమేష్‌బాబు తెలిపారు. మంగళవారం ఆయన ప్రభాతవార్తతో మాట్లాడుతూ తన 3 సంవత్సరాల పరిపాలనలో నాయకుల సహకారంతో సూచనలతో అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టామన్నారు.వచ్చే నెల 13న శ్రీకాళహస్తిలోని జయరామారావు పార్కు వద్ద, ఏరియా ఆసుపత్రి వద్ద ఏర్పాటు చేసిన అన్నా క్యాంటిన్లను పునఃప్రారంభానికి సిద్ధం చేసినట్లు వివరించారు.అలాగే రాజీవ్‌నగర్ వద్ద నిర్మించిన టిడ్కో గృహాలను త్వరలోనే లబ్దిదారులకు అందించుటకు ప్రణాళిక రూపొందించినట్లు వివరించారు. గత ఐదేళ్ళుగా ఆగిన టిడ్కో గృహాలకు సంబంధించి తుది మెరుగులు దిద్దుతున్నామన్నారు. 2017లో ఆరువేల గృహాలు మంజూరు కాగా వివిధ సాంకేతిక కారణాలతో 2వేల గృహాలు రద్దు అయినట్లు



కమిషనర్ వివరించారు. మిగిలిన 4వేల ఇళ్ళ నిర్మాణం దాదాపు పూర్తి కావచ్చిందన్నారు. అక్కడ మంచినీటి సదుపాయం,గృహాల ప్యాచ్ వర్కులు కాంట్రాక్టర్ చేపట్టారన్నారు.

**రెండు సార్లు పని చేసే భాగ్యం:** శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో తనకు శివయ్య రెండు సార్లు పని చేసే భాగ్యం కల్గించారన్నారు.ఇక్కడ పని చేయటం ఓ తీయని అనుభూతి అన్నారు. పట్టణ ప్రజలతో పాటు శివయ్య సేవకు అవకాశం లభించిందన్నారు.తాను 2017నుంచి 2019 వరకు శాసనసభ్యుడు బబొజ్జల గోపాలకృష్ణారెడ్డిగా ఉన్నపుడు పని చేసానన్నారు. అప్పటిలో అమృతపథకంలో స్వర్ణముఖి నదిలో ఎస్‌టిపి నిర్మాణం చేపట్టామన్నారు. అది 80శాతం పూర్తి కావచ్చిందని వివరించారు. ఎంతో కాలంగా శ్రీకాళహస్తి ప్రజలు హిందూశ్మశానం లేక ఇబ్బందులు పడుతుంటే స్వర్ణముఖి నదిలో 13 ఎకరాలను రెవెన్యూ అధికారులు కేటాయించగా దానికి ప్రహరి గోడ నిర్మించామన్నారు. ఇక్కడ పని చేయటం తన పూర్వ జన్మ సుకృతం అన్నారు.

**కొత్త ప్రణాళికలకు రూపకల్పన:** శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో వెలసిన మున్సిపాలిటి అభివృద్ధికి శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి సూచనలతో కొత్త ప్రణాళికలు రూపొంచినట్లు కమిషనర్ రమేష్‌బాబు వివరించారు. ముఖ్యంగా పుణ్యక్షేత్రంలో స్వచ్ఛ భారత్‌లో భాగంగా పారిశుధ్యానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు వివరించారు.

# తిరుమల సమాచారం

## తిరుమలలో కాళీయమర్ధనుడికి అభిషేకం



**తిరుమల,ఆగస్ట్ 27ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగవైకుంఠం తిరుమలలో గోకులాష్టమి పర్వదినం సందర్భంగా మంగళవారం ఉదయం గోగర్భమ్‌డ్యామ్ వద్దఉన్న కాళీయమర్ధన శ్రీకృష్ణుడికి ప్రత్యేక అభిషేకాలు జరిగాయి. టిటిడి ఉద్యానవనవిభాగం ఆధ్వర్యంలో డిప్యూటీ డైరెక్టర్ శ్రీనివాసులు సమక్షంలో కాళీయమర్ధన కృష్ణుడి విగ్రహానికి పాలు, పెరుగు, తేనె, చందనం, పసుపునీళ్ళు, కొబ్బరిజలంతో విశేష అభిషేకం చేశారు. అనంతరం అన్నప్రసాదాలను నివేదించి భక్తులకు పంపిణీ చేశారు. తిరుమల యువకులు ఉత్సాహంగా ఉట్టికొట్టి సంప్రదాయంగా పాల్గొన్నారు.

**-వేడుకగా కృష్ణాష్టమి ఆస్థానం:** కృష్ణాష్టమి వేడుకల్లో భాగంగా మంగళవారం రాత్రి తిరుమలేశుని ఆలయంలోని బంగారువాకిలిలో ముఖమండపంలో రాత్రి 8గంటల నుండి 10గంటల వరకు గోకులాష్టమి ఆస్థానం జరిగింది. ఆలయ అర్చకులు, వేదపండితులు వేదమంత్రోచ్చరణలతో ఈ ఆస్థానం నిర్వహించారు. బంగారుసర్వభూపాల వాహనంపై శ్రీకృష్ణస్వామిని వేంచేపుచేసి నివేదనలు సమర్పించారు.

ఉగ్రశ్రీనివాసమూర్తికి, శ్రీదేవిభూదేవి అమ్మవార్లకు శ్రీకృష్ణస్వామికి ఏకాంత తిరుమంజనం నిర్వహించారు. ద్వాదశారాధనంతో ఆస్థానం ముగిసింది. ఈ కార్యక్రమంలో టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం దంపతులు, విఎస్ఒ అల్లంసురేంద్ర అర్చకులు పాల్గొన్నారు.

## గోవులను రక్షించుకుందాం.. సంస్కృతిని కాపాడుకుందాం

**- గోపూజలో టిటిడి ఇఒ శ్యామలరావు**



**తిరుమల,ఆగస్ట్ 27ప్రభాతవార్తప్రతినిధి:** వేదాలు,పురాణాల్లో పేర్కొన్న విధంగా సకల దేవతాస్వరూపులైన గోవులను రక్షించి, సనాతన హైందవ దర్మాన్ని కాపాడుకోవాలని టిటిడి ఇఒ జె.శ్యామలరావు పిలుపునిచ్చారు. మంగళవారం టిటిడిలో గోకులాష్టమి సందర్భంగా తిరుపతిలోని ఎస్వీగోశాలలో గోపూజ మహోత్సవం జరిగింది. తిరుపతి ఎంఎల్ఎ ఆరణి శ్రీనివాసులు, గోశాల డైరెక్టర్ డాక్టర్ హరనాథరెడ్డితో కలసి ఇఒ ఈ సందర్భంగా మాట్లాడుతూ హిందూ సాంప్రదాయంలో గోవుకు ప్రముఖ స్థానం ఉందన్నారు. గోవును హిందువులు గోమాతగా పూజిస్తున్నారన్నారు. గోశాలలో పశువుల షెడ్లవద్ద ఉంచిన బెల్లం, బియ్యం, పశుగ్రాసాన్ని భక్తులు స్వయంగా పశువులకు తినిపించే అవకాశాన్ని టిటిడి కల్పించిందన్నారు. గోవును పూజించడం వల్ల పాడిపంటలు పుష్కలంగా పండి లోకం సుభిక్షంగాఉంటుందన్నారు. ఇక్కడ గోవులకు పూజలు చేసి,దాణా తినిపించారు.

## అందరికీ శుభాలు కలగాలి : విశ్రాంత సిజెఐ జస్టిస్‌రమణ



**తిరుమల,ఆగస్ట్ 27ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవం తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామి ఆశీస్సులతో తెలుగురాష్ట్రాల ప్రజలందరికీ శుభాలు కలగాలని వేడుకున్నట్లు సుప్రీం కోర్టు విశ్రాంత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్‌వి రమణ తెలిపారు. మంగళవారం ఉదయం కుటుంబంతో కలసి ఆయన ఇష్టదైవం వేంకటేశ్వరస్వామిని దర్శించుకుని ఆశీస్సులందుకున్నారు.

టిటిడి అదనపు ఇఒ చిరు మామిళ్ళ వెంకయ్యచౌదరి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## విజయవాడలో 29న గిడుగు రామమూర్తి పంతులు జయంతి వేడుకలు

**తెలుగు భాషా పరిరక్షణపై జాతీయ స్థాయి కవి సమ్మేళనం**

**గిడుగు జాతీయ భాషా సాహిత్య కళా సేవా రంగాల పురస్కారాల ప్రదానం**

**విజయవాడ,ఆగస్టు27,ప్రభాతవార్తప్రతినిధి:** నవ్యాంధ్ర రచయితల సంఘం సారధ్యంలో గిడుగు రామమూర్తి పంతులు ఫౌండేషన్ శంకరం వేదిక ఆధ్వర్యంలో తెలుగు భాషోద్యమ పితామహుడు గిడుగు రామమూర్తి పంతులు జయంతివేడుకలు ఆగస్టు 29 గురువారం ఉదయం 10 గంటలకు విజయవాడ ఠాగూర్ స్మారక గ్రంథాలయంలో జరుగనున్నాయి. తెలుగు భాషా పరిరక్షణమై జాతీయ స్ధాయి కవి సమ్మేళనంతో ప్రారంభమయ్యే ఈ కార్యక్రమంలో గిడుగు జాతీయ భాషా సాహిత్య కళా సేవా రంగాల పురస్కారాల ప్రదానం వుంటుంది. నవ్యాంధ్ర రచయితల సంఘం అధ్యక్షులు బిక్కి కృష్ణ సభాధ్యక్షత వహించే ఈ వేడుకలకు ఎన్టీఆర్ లిటరేచర్ వెబ్సైట్ కమిటీ చైర్మన్ టిడి జనార్ధన్ ముఖ్యఅతిథిగా హాజరవుతారు. ఆంధ్రప్రభ సంపాదకులు వైయస్సార్ శర్మ, తెలుగు వన్ వ్యవస్థాపకులు కంఠంనేని రవి శంకర్, సాహితీవేత్త జెల్ది విద్యాధరరావు గిడుగు రామ్మూర్తి పంతులు ఫౌండేషన్ చైర్మన్ శ్రీమతి కాంతికృష్ణ శంకరం వేదిక అధ్యక్షులు యలవర్తి ధనలక్ష్మి, సంఘసేవకులు కె.శ్రీనివాస్ గౌడ్ హాజరవుతారు. కవి సమ్మేళనం కార్యక్రమం కోసం 9246415150 నెంబరులో సంప్రదించవచ్చు.

## పాఠశాలలకు క్రీడా ప్రతిభా అవార్డులు

**విజయవాడ ఆగస్టు 27 ప్రభాతవార్త ప్రతినిధి:** జాతీయ క్రీడా దినోత్సవం ఆగస్టు 29వ తేదీన పురస్కరించుకుని 20243-24 విద్యా సంవత్సరంలో పాఠశాలక్రీడాలలో అత్యంత ప్రతిభ కనబరిచిన జిల్లాకు 5 చొప్పున మొత్తం 130 పాఠశాలలకు క్రీడా ప్రతిభా అవర్డాలకు ఎంపిక కావడం జరిగిందని పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ విజయరామరాజు వి ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది. పాఠశాలలో క్రీడలకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని జాతీయ క్రీడా దినోత్సవం రోజున అన్ని పాఠశాలలో క్రీడా దినోత్సవం రోజున క్రిదల యొక్క ప్రాముఖ్యత తెలియజేయాలని అదేవిధంగా క్రీడా ప్రతిభ అవార్డుల ప్రధాన కార్యక్రమంలో జిల్లా అధికారులు మరియు రాజకీయ ప్రముఖుల చేతుల మీదగా అవార్డు సాధించిన పాఠశాల లను గౌరవించాలని జిల్లా విద్యాశాఖ అధికారు లకు ఉత్తర్వులు జారీ చేయడం జరిగినది. రాష్ట్ర స్థాయిలో 1040 పాయింట్లతో మున్సిపల్ కార్పొరేషన్ హై స్కూల్ మెయిన్ కడప వారికి ప్రథమ స్థానం, జిల్లా పరిషత్ హై స్కూల్ , నున్న ఎన్టీఆర్ జిల్లా 1008 పాయింట్లతో రెండవ స్థానం, ఏ ఎం జి హై స్కూల్ చిలకలూరి పేట 963 పాయింట్లతో మూడవ స్థానం సాధించారు.

## సిఐ క్షమాపణకు ఎమ్మెల్యే జెసి పట్టు

**అక్రమ ఇసుక రవాణాపై ఇరువురి మధ్య వాగ్వాదం**

**వర్షంలోనూ ఆగని ఎమ్మెల్యే నిరసన**



వర్షంలో తడుస్తూనే ఆందోళనలో పాల్గొన్న ఎమ్మెల్యే అస్మిత్‌రెడ్డి

**తాడిపత్రి, ఆగస్టు 27, ప్రభాతవార్త:** అక్రమ ఇసుక రవాణాకు అడ్డుకట్ట వేసే విషయంలో కఠినంగా వ్యవహరించాలన్న ఎమ్మెల్యే అస్మిత్‌రెడ్డి ఆదేశాలను సీఐ లక్ష్మికాంత్‌రెడ్డి ధిక్కరించడంపై మంగళవారం తాడిపత్రిలో ఉద్రిక్తత నెలకొంది. పెన్నానది నుంచి అక్రమంగా ఇసుకను తరలిస్తున్న వాహనాలపై కేసు నమోదు చేయాలని ఎమ్మెల్యే అస్మిత్‌రెడ్డి సీఐ లక్ష్మికాంత్‌రెడ్డిని ఆదేశించడం, నీవు చెబితే వినాలా అంటూ సీఐ సమాధానం చెప్పడంతో ఇరువురి మధ్య ఫోన్‌లో వాగ్వాదం చోటు చేసుకున్నట్లు తెలుస్తోంది. దీంతో ఎమ్మెల్యే తన అనుచరులతో కలసి కడపరోడ్డులోని రూరల్ పోలీసు స్టేషన్ వద్దకు తరలివచ్చారు. పోలీసు స్టేషన్ ఎదుట బైఠాయించిన అనుచరులు సీఐకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. వైసీపీ సీఐ డౌన్ డౌన్ అంటూ వర్షంలో తడుస్తూనే ఆందోళన చేపట్టారు. డీఎస్పీ జనార్ధన్‌నాయుడు, పట్టణ సీఐ నాగేంద్ర ప్రసాద్‌లు సంఘటనా స్థలానికి తరలివచ్చి ఎమ్మెల్యేకు నచ్చచెప్పినా, ఎస్పీ జగదీష్‌తో ఫోన్‌లో మాట్లాడించినా ఎమ్మెల్యే ససేమిరా అంటూ దాదాపు నాలుగున్నర గంటలపాటు నిరసనలో పాల్గొన్నారు.

భారీగా ట్రాఫిక్ స్థంబించి పోవడంతో సీఐ లక్ష్మికాంత్‌రెడ్డితో పోలీసు ఉన్నతాధికారులు మాట్లాడించారు.

డీఎస్పీ ఫోన్ ద్వారా వీడియో కాల్ చేయించి సీఐతో క్షమాపణ చెప్పించడంతో ఎమ్మెల్యే ఆందోళన విరమించారు.

## గోవిందుని మహాద్వార గోపురానికి రంగులు

**తిరుమల,ఆగస్ట్ 27ప్రభాతవార్తప్రతినిధి :** ఏడు కొండల వేంకటేశ్వరునికి అక్టోబర్‌లో జరగనున్న సాలకట్ల వార్షిక బ్రహ్మోత్సవాలకు తిరుమల ముస్తాబవుతోంది. ఇందులో బాగంగా ఆలయం మహా ద్వారం గోపురానికి రంగులు వేసే పనిలో కార్మికులు నిమగ్నమయ్యారు. గోపురాలకు రంగులు వేయడం, విద్యుద్దీపాలంకరణలు చేయడం వంటివి భక్తితో జరగాలి. కార్మికులు అత్యంత జాగ్రత్తతతో గోపురాలకు రంగులు వేసే పని మంగళవారం మొదలు పెట్టారు. ఆలయ మాఢవీధుల్లో రంగురంగుల రంగవల్లులు, గ్యాలరీలు అలంకరణ, వాహనమండపం పరిసరాల్లో రంగువల్లులు తీర్చిదిద్దడం వంటివి చేయనున్నారు.

**MUNICIPAL CORPORATION : TIRUPATI**

The Commissioner, Municipal Corporation, Tirupati invites Tender on e- Procurement platform from the "eligible contractors" for the following Works.

| IFB No. | Name of the work | No of Works | ECV amount in Rupees in Lakhs |
|---|---|---|---|
| IFB No: 16,18, 20/GEN/ 24 - 25/ TO, Dated : -08-2024 | Construction of Commissioners Camp Office, Construction of School Building and Toilets & Providing CC Road and UDS Replacement | 3 Works | 228.93 |
| Total | | 3 Works | 228.93 |

"For particulars please contact Municipal Engineer during office working hours (or) see e- Procurement market place : https://tender.apeprocurement. gov.in

**Sd/- Commissioner**
Municipal Corporation, Tirupati.

# ఘనంగా డాక్టర్ పివిజి శత జయంతి ఉత్సవాలు



**విజయనగరం, ఆగస్టు 26 ప్రభాతవార్త ప్రతినిధి** :మాన్సాస్ సంస్థ ఆధ్వర్యంలో డాక్టర్ పీవీజీ రాజు శత జయంతి ఉత్సవాలు సోమవారం జిల్లా కేంద్రంలో ఘనంగా జరిగాయి. కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, రాష్ట్ర మంత్రులు కింజరాపు అచ్చెన్నాయుడు, కొండపల్లి శ్రీనివాస్, గుమ్మిడి సంధ్యారాణి, కేంద్ర మాజీ మంత్రి పూసపాటి అశోక్ గజపతి రాజు, శాసనసభ స్పీకర్ సీహెచ్ అయ్యన్నపాత్రుడు, మాజీ స్పీకర్ కావలి ప్రతిభా భారతి,ఎంపీలు కలిశెట్టి అప్పల నాయుడు, సీఎం రమేష్, శ్రీభరత్ ఈ ఉత్సవాల్లో పాల్గొన్నారు. డాక్టర్ పీవీజీ రాజు జీవిత చరిత్రపై రూపొందించిన పుస్తకాన్ని ప్రజా ప్రతినిధులు, టీడీపీ నాయకులు ఈ సందర్భంగా ఆవిష్కరించారు. పీవీజీ మనుమరాలు, విజయనగరం ఎమ్మెల్యే పూసపాటి అదితి గజపతి రాజుతో పాటు ఉత్తరాంధ్రాకు చెందిన పలువురు శాసనసభ్యులు, శాసన మండలి సభ్యులు, కలెక్టర్ డాక్టర్ బీఆర్ అంబేద్కర్, ఎస్పీ వకుల్ జిందల్, మన్యం జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్, టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు శ్రీనివాసరావు, జనసేన, బీజేపీకి చెందిన పలువురు నాయకులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



చంద్రబాబును బాలయ్య 50 ఏళ్ల సినీ ప్రస్థానం కార్యక్రమానికి ఆహ్వానిస్తున్న చలనచిత్ర పరిశ్రమకు చెందిన ప్రతినిధులు

# బాలయ్య 50 యేళ్ల సినీ ప్రస్థానం

## చంద్రబాబుకు ఆహ్వానం

**విజయవాడ ఆగస్టు 26 ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రఖ్యాత చలనచిత్రనటుడు, హిందుపురం ఎంఎల్ఏ నందమూరి బాలకృష్ణ చలనచిత్ర రంగంలో ప్రవేశించి 50ఏళ్ళు అవుతుంది. ఈ సందర్భంగా సెప్టెంబర ఒకటో తేదీన గ్రాండ్‌గా వేడుకను నిర్వహిస్తోంది. ఇందుకు సంబంధించిన ఆహ్వానపత్రాన్ని చలనచిత్ర మండలి తరపున నటసింహ నందమూరి బాలకృష్ణ సినీ రంగ ప్రవేశం చేసి 50 వసంతాలు పూర్తి చేసు కుంటున్న సందర్భంగా సెప్టెంబర్ 1న హైదరాబాద్ హైటెక్స్ నోవోటెల్ హోటల్లో తెలుగు సినీ పరిశ్రమ ఆధ్వర్యంలో గ్రాండ్ గా సెలబ్రేషన్స్ ని ప్లాన్ చేశారు. ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబుని సినీ ఇండస్ట్రీ సీఎం చంద్రబాబుకు అందించి, తప్పనిసరంగా కార్యక్రమానికి రావాలని ఆహ్వానించారు. ఇందుకు సానుకూలరీతిలో చంద్ర బాబు స్పం దించారు. తరపున ఆహ్వానించారు. తెలుగు ఫిలిం ప్రొడ్యూసర్స్ కౌన్సిల్ హానరబుల్ సెక్రటరీ టి.ప్రసన్నకుమార్ తెలుగు ఫిలిం ఛాంబర్ ఆఫ్ కామర్స్ హానరబుల్ ప్రెసిడెంట్ భరత్ భూషణ్, నిర్మాత కె.ఎల్.నారాయణ , నిర్మాత జెమినీ కిరణ్, నిర్మాత డిస్ట్రిబ్యూటర్ కొమ్మినేని వెంకటేశ్వరరరావు తదితరులు హైదరాబాద్ లో ఉన్న చంద్రబాబుని నేడు కలిశారు.

ఈ వేడుకకు రావాల్సిందిగా సీఎం కు ఆహ్వానపత్రం అందజేశారు. దీనికి చంద్రబాబుకి సానుకూలంగా స్పందించారు. అలాగే ఇండస్ట్రీ సమస్యలను విశేషాలను వారినుంచి అడిగి తెలుసుకున్నారు.



# ఆర్మీ రిక్రూట్మెంట్ ర్యాలీ ప్రారంభం

**విశాఖపట్నం, ఆగస్టు 26, ప్రభాతవార్త** సోమవారం తెల్లవారు జామున ఆర్మీ రిక్రూట్మెంట్ ర్యాలీ స్థానిక ఆర్ కె బీచ్ వద్ద ప్రారంభమయ్యింది. ర్యాలీ నిర్వహణకు పోర్టు స్టేడియంలో అన్ని ఏర్పాట్లూ చేసినప్పటికి రాత్రి వర్షం కారణంగా ట్రాక్ అంతా తడిసిపోయింది. బురదగా ఉండి జారుతుందనే కారణంతో జిల్లా కలెక్టర్ ఎం ఎన్ హరేంధిర ప్రసాద్ సూచనతో అధికారులు ర్యాలీని బీచ్ రోడ్లో నిర్వహించారు. వర్షం కురుస్తున్నా లెక్క చేయకుండా అభ్యర్థులు ర్యాలీలో ఉత్సాహంగా పాల్గొన్నారు. అధికారులు దానికి తగిన ఏర్పాట్లు చేశారు.

# యాంటీ నార్కోటెక్ పంజా, భారీగా గంజాయి, సొత్తు స్వాధీనం



అక్రమ గంజాయి రవాణాదారులను విలేకరులకు ప్రదర్శిస్తున్న ఎన్టీఆర్ జిల్లా పోలీసు కమీషనర్

**విజయవాడ ఆగస్టు 26 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రాన్ని మాదక ద్రవ్య రహిత రాష్ట్రంగా మార్చాలనే ఉద్ధేశంతో పటిష్టమైన కార్యాచరణతో వంద రోజుల యాక్షన్ ప్లాన్ ఎన్టీఆర్ జిల్లా పోలీసు కమీషనరేట్ అమలు చేస్తోంది. ఇందులో భాగంగా అను మానమున్న ప్రాంతాల్లో నిఘాను ఏర్పాటు చేసి నిందితులను అదుపు లోకి తీసు కుంటుంది. ఈ క్రమంలో తాజాగా విజయవాడ పోలీస్ కమి షనరేట్ పరిధిలో గంజాయి క్రయ విక్రయాలు జరుపుతున్న 11 మంది నిందితులను అదుపులోకి తీసుకోవడంతో పాటు వారి వద్దనుంచి సుమారు 24 కేజీల గంజాయిని దొంగిలించబడిన రూ.3లక్షల సొత్తును స్వాధీనం చేసుకున్నారు. నిందితులను పోలీసులు మీడియా ఎదుట ప్రదర్శించారు. ఈ నిందితులను జ్యూడిషియల్ రిమాండ్ నిమిత్తం కోర్టుకు పంపించారు. ఎన్టీఆర్ జిల్లా పోలీస్ కమిషనర్ రాజశేఖర్ బాబు పర్యవేక్షణలోని యాంటీ నార్కోటెక్ సెల్ కమిషనరేట్ పరిధిలో ఉన్న సిటీ టాస్క్ ఫోర్స్ లా అండ్ ఆర్డర్ పోలీసులు సంయుక్తంగా గంజాయి రవాణా విక్రయం కొనుగోలు సరఫరా వంటి అంశాల్లో కీలకంగా ఉన్న నిందితులను అరెస్ట్ చేస్తున్నారు. ప్రత్యేక బృందాలుగా విడిపోతున్న యాంటీనార్కోటిక్ సెల్ గంజాయి నిందితులపై ఉక్కుపాదం మోపుతోందని ఎన్టీఆర్ జిల్లా పోలీస్ కమిషనర్ రాజశేఖర్ బాబు తెలిపారు. డ్రగ్స్ నియంత్రణకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

# ఘనంగా శ్రీకృష్ణుని జన్మాష్టమి వేడుకలు

## - నమోకృష్ణ, నమోకృష్ణ అంటూ పులకించిన భక్తజనం

**ఇంద్రకీలాద్రి, ఆగస్టు 26, ప్రభాత'వార్త' :** దుర్గమ్మ ఆలయంలో జగదాచార్యుడు శ్రీకృష్ణ భగవానునికి కృష్ణాష్టమి వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఆలయ ఇఓ కెఎస్ రామారావు, ఆలయాధికారులు, సిబ్బంది ఉత్సాహంగా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ముందుగా భక్తజనులకు గీతను అందించిన శ్రీకృష్ణునికి ముగ్గమనోహరంగా పంచామృతాలతో అభిషేకం నిర్వహించారు. ధూప, దీప నైవేద్యాలు సమర్పించారు. ఈ సందర్భంగా గోవింద నామస్మరణతో మార్మోగిన వేళ గోవింద పట్టాభిషేకంతో పులకాంకితుడైన శ్రీకృష్ణునికి అత్యంత ప్రీతిపాత్రమైన గోమాతకు పసుపు, కుంకుమలతో పూజలు నిర్వహించి గ్రాసం అందించారు. దివ్యమంగళహారతులు పట్టి భగవానుని అనుగ్రహం కోసం వేడుకున్నారు. కార్యక్రమంలో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు. ఆలయ రాజగోపురం వద్ద ఉదయం 8 గంటలకు రుక్మిణి సత్యభామ సమేత శ్రీ కృష్ణునికి పూజాది కార్యక్రమాలు, అనంతరం గోపూజ, సాయంత్రం 5 గంటల కు దేవస్థాన పురాణ పండితులతో ఉపన్యాసం కార్యక్రమాలు జరిగాయి.

**- ఉట్టికొట్టిన వేళ వేడుకగా ఉల్లాసంగా పర్వదినం:** సాయం త్రం శ్రీకృష్ణ జన్మాష్టమి పర్వదినాన పెద్దఎత్తున పాల్గొన్న భక్తజనం నడుమ ఆలయ ఇఓ కెఎస్ రామారావు, వైదిక పండితుల సమక్షంలో ఉట్టికొట్టే కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఇఓ కెఎస్ రామారావు, నగర పోలీస్ కమీషర్ ఎస్వి రాజశేఖర్‌బాబు లు భక్తజనుల కేరింతల నడుమ ఉట్టికొట్టారు. కార్యక్రమంలో ఆలయాధికారులు, పోలీస్ అదికారులు, సిబ్బంది, భక్తజనం పాల్గొన్నారు.



ఉట్టికొట్టే వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొన్న నగర పోలీస్ కమీషనర్ ఎస్వి రాజశేఖర్‌బాబు



జన్మాష్టమి ఉత్సవాల్లో బాల శ్రీకృష్ణునిగా వేడుకల్లో పాల్గొన్న చిన్నారులు

**- భక్తుల భద్రతా ప్రమాణాలకు పెద్దపీట:** దుర్గమ్మను దర్శించుకునే భక్తుల భద్రతా ప్రమాణాలకు పెద్దపీట వేయాలని నగర పోలీస్ కమీషనర్ ఎస్వి రాజశేఖర్‌బాబు అన్నారు. సోమవారం ఆయన దుర్గమ్మ ఆలయంలోని క్యూలైన్లు, ఎంట్రీ, ఎగ్జిట్‌పాయింట్లు, పూజలు నిర్వహించే ప్రదేశం, శ్రీ మల్లేశ్వర స్వామివార్ల ఆలయం, అన్నదానం, ప్రసాదకౌంటర్లు, ఘాట్‌రోడ్డు లను పరిశీలించారు. ఈ సందర్భంగా అక్కడ చేసిన ఏర్పాట్లపై ఇఓ కెఎస్ రామారావును అడిగి తెలుసుకుని అధికారులకు పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో నగర పోలీస్ అధికారులు, సిబ్బంది, ఆలయాధికారులు పాల్గొన్నారు.



జన్మాష్టమి పూజాదికాలు నిర్వహిస్తున్న పండితులు

**- అలరించిన బాల శ్రీకృష్ణులు:** దుర్గమ్మ ఆలయంలో జరిగిన శ్రీకృష్ణజన్మాష్టమి వేడుకల్లో భాగంగా జరిగిన సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా పలువురు తమ పిల్లలను అపర బాల శ్రీకృష్ణులుగా ముచ్చటగా అలంకరించి వేడుకల్లో ప్రదర్శనలిప్పించారు. ఈ సందర్భంగా ఆలయ సిబ్బంది పిల్లలు శ్రీకృష్ణ వేషధారణలో మురిపించారు.

**- హరికథాగానంతో మైమరిచిన భక్తజనం:** దుర్గమ్మ ఆలయంలో శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా ధూళిపాళ శివరామకృష్ణ శర్మ గానం చేసిన హరికథ తో భక్తులు మైమరచిపోయారు. గజేంద్ర మోక్షం ను హరికథగా గానం చేస్తూ, పోతనామాత్యులవారు రచించిన పలు తెలుగు పద్యాలను అలవోకగా ఆలపిస్తూ శ్రీహరి గజేంద్రుని మకరం నుండి రక్షించి మోక్షప్రాప్తం

# అన్నా క్యాంటీన్ నిర్వహణకు సెల్‌కాన్ సిఎండి వై.గురుస్వామినాయుడు భూరి విరాళం

## సిఎం చంద్రబాబుకు రూ.26.35లక్షల చెక్కు అందచేత



**విజయవాడ,ఆగస్టు26,ప్రభాతవార్తప్రతినిధి:** అన్నా క్యాంటీన్ నిర్వహణకు సెల్‌కాన్ సీఎండీ వై.గురుస్వామినాయుడు భూరి విరాళం ఇచ్చారు. ఈ నెల 31 తన జన్మదినం సందర్భంగా రాష్ట్రంలో ఇప్పుడు నడుస్తున్న 100 క్యాంటీన్లలో ఒక్క రోజు భోజన ఖర్చు కింద రూ.26.25లక్షల చెక్కును సీఎం చంద్రబాబుకు అందజేసారు. పేదల ఆకలి తీర్చే అన్న క్యాంటీన్లుకు విరాళం ఇచ్చినందుకు చంద్రబాబు ఆయన్ని అభినందించారు. అన్న క్యాంటీన్ నిర్వాహణతో అమరావతి నిర్మాణానికి ప్రజలు విరివిగా సహకారం అందించాలని కోరారు. అన్నా క్యాంటీన్లుకు ఎవ్వరికి వారు తమ స్థాయికి తగినట్లుగా విరాళాలను అందించవచ్చునని సీఎం చంద్రబాబు తెలిపారు. కేవలం రూ.అయిదులతో అన్న క్యాంటీన్లలో నాణ్యమైన ఆహారం అందించబడుతుందన్నారు. పేదలుకు కడపు నింపే కార్యక్రమంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలన్నారు. జన్మదిన కార్యక్రమాలకు, ఇతర సందర్భాల్లో అన్న క్యాంటీన్లు నిర్వహణకు విరివిగా విరాళాలు ఇవ్వాలన్నారు. ఇందుకు ప్రభుత్వం తిరుపతి నిత్యాన్నదాన ట్రస్టు ద్వారా ప్రత్యేక నిధిని ఏర్పాటు చేస్తుందన్నారు. హరే కృష్ణ సంస్థ ద్వారా ఇక్కడ భోజనం అందిస్తోందన్నారు. నిజానికి భోజనం తయారీ ఖర్చు ఎక్కువైనా ప్రభుత్వ భరిస్తుందన్నారు. పేదవాడికి పట్టెడన్న పెట్టడం ఈ పథకం ఉద్దేశమన్నారు.

# వాడ వాడల గోకులాష్టమి వేడుకలు

**శ్రీకాళహస్తి, ఆగస్టు 26 ప్రభాతవార్త** శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో వాడ వాడల్లో సోమవారం గోకులాష్టమి సందర్భంగా ప్రత్యేక పూజలు, సంబరాలు నిర్వహించారు. పలు సంస్థలు, యాదవ్ సంఘాలు, పాఠశాలల్లో అంగరంగ వైభవంగా కార్యక్రమాలు నిర్వహించారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలో సోమవారం గోకులాష్టమి సందర్భంగా 'సప్త గోకులంలో' భక్తి శ్రద్దలతో గోకులాష్టమి పూజలు నిర్వహించారు. పండగలకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తూ కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. సప్త గోకులంలో వెలసిన శ్రీకృష్ణుని విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సంప్రదాయ బద్దంగా ఆలయ పౌరోహితులు అర్ధగిరి స్వామి పూజలు నిర్వహించగా ఆలయ కార్యనిర్వహణాధికారి ఎస్వియస్ఎన్ మూర్తి, డెప్యూటీ ఇవో ఎస్ ఆర్ కృష్ణారెడ్డి, ఎసి మల్లికార్జున్ ప్రసాద్‌లు హాజరయ్యారు. సోమవారం కావటంతో ఆలయానికి వచ్చిన భక్తులు విశేష సంఖ్యలో పాల్గొన్నారు. కాగా శ్రీకాళహస్తీశ్వ రాలయానికి అనుబంధంగా భరద్వాజతీర్థంలో ఉన్న గోశాలలో వెలసిన శ్రీకృష్ణుని విగ్రహానికి పూజలు నిర్వహించారు.

# సింధుదుర్గ్ జిల్లాలో కుప్పకూలిన ఛత్రపతి భారీ విగ్రహం



**ముంబయి, ఆగస్టు 26:** ప్రధాని నరేంద్రమోడీ గత ఏడాదిఅట్టహాసంగా ప్రారంభించిన ఛత్రపతి శివాజీ మహరాజ్ విగ్రహం కుప్పకూలింది. సోమవారం హటాత్తుగా ఈ 35 అడుగులవిగ్రహం కూలి పోవడంపై విపక్షాల విమర్శలకు కేంద్రంగా మారింది. మహారాష్ట్రలోని సింధుదుర్గ్ జిల్లా రాజ్‌కోట్ పోర్ట్‌లో ఈ విగ్రహం మధానయహ్నాం ఒంటిగంట ప్రాంతంలో కూలిపోయినట్లు అదికారులు తెలిపారు.

విగ్రహం కూలిపోవడానికి ఇదమిద్ధమైన కారణం తెలియరాలేదు. అయితే గడచిన రెండుమూడు రోజులుగా జిల్లాలో భారీ వర్షాలు ఈదురుగాలులు అందుకు కారణం కావచ్చని అనుమానిస్తున్నారు. సీనియర్ అధికా రులు జిల్లా యంత్రాంగం హుటాహుటిన ఘటనాస్థలికి చేరుకోగా విగ్రహం కూలిపోవడానికి కారణాలు ఏమేరకు నష్టం జరిగిందనే దానిపై నిపుణులు అంచనావేస్తున్నారు. ప్రధాని నరేంద్ర మోడీ గత ఏడాది డిసెంబరు నాలుగున నేవీడే సందర్భంగా ఈ విగ్రహం ఆవిష్కరించారు.

రాజ్‌కోట్ పోర్టులో జరిగిన వేడుకల్లో కూడా ఆనాడు పాల్గొన్నారు. విగ్రహం కూలిపోవడానికి ప్రభుత్వానిదే బాధ్యత అని ఎన్సీపీ రాష్ట్ర అధ్యక్షుడు మాజీ మంత్రి జయంత్‌పటేల్ ఆరోపించారు. ప్రభుత్వం తగిన జాగ్రత్తలు తీసుకోలేదని చెప్పారు. నాణ్యతా ప్రమాణాలను ప్రభుత్వం పెద్దగా పట్టించు కోలేదని కేవలం ప్రధానితో విగ్రహావిష్కరణ చేయిం చడంపైనే దృష్టిపెట్టిందని విమర్శించారు. కొత్త టెండర్లు పిలవడం, కమిషన్లు తీసుకుని కాంట్రాక్టులు ఇవ్వడమే ప్రభుత్వం పనిగా పెట్టుకుందని ఎద్దేవాచేసారు.

కాగా విగ్రహ నిర్మాణంలో నాసిరకం ప్రమాణాలు పాటించారని శివసేన థాకరే ఎమ్మెల్యే వైభవ్ నాయక్ ఆరోపించారు. బాధ్యతనుంచి తప్పించుకునేందుకే ప్రభుత్వం ప్రయత్నిస్తోందని, విగ్రహ నిర్మాణం, ఏర్పాటు చేసిన వ్యక్తులపై సమగ్ర దర్యాప్తు జరిపించాలని డిమాండ్‌చేసారు. భారీ విగ్రహం కుప్పకూలిన ఘటనపై సమగ్ర సమాచారం తనకు రాలేదని మహారాష్ట్ర మంత్రి దీపక్ కేసర్కర్ తెలిపారు.

అయితే ఘటనపై సమగ్ర విచారణజరుపుతామని సింధుదుర్గ్ గార్డియన్ మంత్రి అయిన ప్రజాపనులశాఖ మంత్రి రవీంద్రచవాన్ చెప్పినట్లు వివరించారు.

# స్థానిక ఎన్నికల్లో బిజెపి జెండా ఎగరవేయాలి



## సభ్యత్వ నమోదులో గుజరాత్‌తో పోటీపడాలి

రంగారెడ్డి జిల్లా సభ్యత్వ నమోదు కార్యక్రమంలో మెదక్ ఎంపి రఘునందనరావు పిలుపు

జాతీయవాదం ఉన్న ఏకైకపార్టీ బిజెపి: చేవెళ్ల ఎంపి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి

**మొయినాబాద్, ఆగస్టు 26, ప్రభాతవార్త :** బిజెపి పుట్టినప్పుడు దేశంలో రెండు ఎంపీ సీట్లు గెలిచింది, అది ఒక్కటి గుజరాత్, తెలంగాణలో మాత్రమే గెలిచిందని, గుజరాత్‌లో బిజెపి 7 సార్లు అధికారంలోకి వచ్చింది, తెలంగాణలో ఏమైందని తెలంగాణలో అధికారంలోకి రావడం ఇంకా ఎంతో దూరంలో లేమని, గట్టిగా పనిచేసి సభ్యత్వ నమోదును సక్రమంగా చేయగలిగితే వచ్చే స్థానిక ఎన్నికల్లో బిజెపి జెండా ఎగరడం ఖాయమని, స్థానిక ఎన్నికల్లో సత్తా చాటితే వచ్చే ఎన్నికల్లో అధికారం మనదేనని మెదక్ ఎంపి రఘునందన్ రావు అన్నారు. సోమవారం మొయినాబాద్ మండ లంలోని అజీజ్‌నగర్ చౌరస్తాలో ఉన్న చాందిని గార్డెన్‌లో రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు బొక్క నర్సింహారెడ్డి అధ్యక్షతన భారతీయ జనతా పార్టీ రంగారెడ్డి జిల్లా సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మెదక్ ఎంపీ రంగారెడ్డి జిల్లా సభ్యత్వ నమోదు ఇన్‌చార్జ్, చేవెళ్ల ఎంపీ కోండా విశ్వేశ్వర్ రెడ్డి హాజరయ్యారు, ఈ సందర్భంగా రఘునందర్‌రావు మాట్లాడుతూ బిజెపి పార్టీ కార్యాకర్తల పునాదుల నుండి ఎదిగిన పార్టీ అని, పార్టీ ఎదుగాలంటే పార్టీ బలం సభ్య త్వ నమోదు ప్రధానమైనదన్నారు. అధికారానికి బిజెపి దగ్గరలో ఉందని, 16 ఎంపీల్లో 8 గెలిచామన్నారు, రాష్ట్రంలో బిజెపి పార్టీ అధికారంలోకి రావాలంటే సభ్యత్వనమోదు అతికీలకమన్నారు. సభ్యత్వ నమోదులో గుజరాత్‌తో తెలంగాణ పోటీ పడాలన్నారు, తెలంగాణలో రంగారెడ్డి జిల్లా ముందుండాలన్నారు, నాకు పార్టీ పెద్దలు రంగారెడ్డి జిల్లా కు సభ్యత్వ నమోదు ఇన్‌చార్జ్‌గా ఏ నమక్కంతో పంపించారో, రంగారెడ్డి జిల్లా పార్టీ నాయకులు, కార్యాకర్తలు ఆ నమ్మకం నిల బెట్టాలన్నారు, సెప్టెంబర్ 1న దేశప్రధాని నరేంద్ర మోడీ, నడ్డా సమక్షంలో మొదటి సభ్యత్వ నమోదు తీసుకోని ఈ కార్యాక్రమానికి ప్రారంభిస్తారని తెలంగాణలో సెప్టెంబర్ 3న మొదలవు తుందన్నారు. చేవెళ్ల ఎంపీ కోండా విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ప్రపంచంలో అత్యధికంగా సభ్యత్వ నమోదు 18కోట్ల పైన బిజెపి పార్టీ కి మాత్రమే ఉందన్నారు, దేశంలో జాతీయవాదం ఉన్న ఏకైక పార్టీ బిజెపి పార్టీనే అన్నారు, కాంగ్రెస్ పార్టీకి ఏ వాదం ఉందో వారికి తెలియని స్థితిలో ఉన్నారని, రంగారెడ్డి జిల్లా సభ్యత్వ నమోదు కార్యాక్రమాన్ని విజయవంతం చేయాలని, రంగారెడ్డి జిల్లాకు రఘునందన్ లాంటి మంచి మేదస్సు కలిగాన వ్యక్తిని ఇన్‌చార్జ్‌గా నియమించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు.

## సెప్టెంబర్ 1 నుంచి ధరల పెరుగుదలపై

# దేశవ్యాప్త నిరసనలు

## హైడ్రా కొనసాగిస్తేనే సిఎం రేవంత్‌కు ప్రజల మద్దతు: సిపిఐ నారాయణ

**హైదరాబాద్, ఆగస్టు 26, ప్రభాతవార్త :** కేంద్రంలో ప్రధాని మోడీ నేతృత్వం లోని బీజేపీ ప్రభుత్వంలో పెరుగుతున్న నిత్యవసర వస్తువుల ధరలకు వ్యతిరేకంగా దేశవ్యాప్త ఉద్యమానికి శ్రీకారం చుట్టనున్నట్టు సిపిఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె నారాయణ తెలిపారు. అందులో భాగంగానే సెప్టెంబర్ 1 నుంచి 7వ వరకు దేశవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలను నిర్వహించ నున్నట్టు తెలిపారు. రాష్ట్రంలో హైడ్రా పేరుతో అక్రమ కూల్చివేతలు పులి మీద స్వారీ లాంటిదని.. దానికి భయపడి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పులి మీదనుంచి దిగితే పులి ఆయననే తినేస్తుందని.. అలా కాకుండా కూల్చి వేతలతో ముందుకెళితే ప్రజల మద్దతు లభిస్తుందని నారాయణ అన్నారు. సోమవారం హైదరాబాద్‌లోని సీపీఐ రాష్ట్ర కార్యాలయం ముగ్ధూమ్ భవన్‌లో పార్టీ జాతీయ కార్యదర్శి సయ్యద్ అజీజ్‌పాషా, జాతీయ కార్యవర్గ సభ్యురాలు పశ్య పద్మ, రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎన్ బాలమల్లేష్‌తో కలిసి నారాయణ మీడియాతో మాట్లాడారు. గవర్నర్ చేత కర్ణాటక ప్రభుత్వాన్ని దెబ్బకొట్టాలని మోడీ ప్రభుత్వం చూస్తోందని.. ఇది ఫెడరల్ స్ఫూర్తిని దెబ్బ తీస్తుందని.. ఇటువంటి చర్యలు ప్రమాదకరమని, బీజేపీనే మోడీపై తిరుగు బాటు చేస్తుందని నారాయణ హెచ్చరించారు. బడాబాబుల కట్టడాలను కాపాడుకునేందుకు ప్రభుత్వ కార్యాలయాలను సాకుగా చూపే ప్రయత్నం జరుగుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. హైడ్రా అంశంలో రేవంత్ రెడ్డి నిర్ణయాన్ని తాము స్వాగతిస్తున్నామని అయితే.. పేదలు, మధ్యతరగతి వారి ఇళ్లస్థలాల జోలికి వెళ్లకూడదని సూచించిన నారాయణ.. వారి స్థలాలను క్రమబద్ధీకరించాలని లేదా వారికిప్రత్యామ్నాయం చూపాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ నాయకులు కేటీఆర్, పల్లా రాజేశ్వర్‌రెడ్డి, హీరో నాగార్జున తాము చెరువుల్లో నిర్మించలేదని, టేపులతో కొల వాలని చెబుతున్నారని.. చెరువులు కబ్జాచేసిన తరువాత ఇంకా టేపు లతో కొలవడం ఏమిటని నారాయణ ప్రశ్నించారు.

### అసెంబ్లీ స్పీకర్ సోషల్ మీడియా అకౌంట్ హ్యాక్

ఎక్స్ వేదికగా వెల్లడి

**హైదరాబాద్, ఆగస్టు 26, ప్రభాతవార్త:** తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ సోషల్ మీడియా ఎక్స్ ఖాతాను కొందరు హకింగ్ చేశారు. హ్యాకింగ్ జరిగిన సమయంలో హ్యాకర్ ముష్కరులు కొని వీడియోలను పోస్టు చేశారు. ఈ విషయాన్ని స్పీకర్ టెక్నికల్ టీమ్ వెంటనే అందుకు సంబంధించిన చర్యలు తీసుకొంది. ఈ విషయం స్వయంగా తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ ఎక్స్‌వేదికపై నుంచి ట్వీట్ చేశారు. ఎక్స్‌వేదికను హ్యాకర్‌లు వారి అదుపు లోకి తీసుకొని ఖాతాల నుంచి అభ్యంతరకరమైన వీడియోలు పోస్ట్ చేశారని అన్నారు.

# త్వరలో రెగ్యులర్ డిహెచ్ నియామకం

## ప్రభుత్వానికి ఐదుగురి పేర్లతో జాబితా

## వారం రోజుల్లో ప్రధాన ఆస్పత్రులకు సూపరింటెండెంట్లు

**హైదరాబాద్, ఆగస్టు 26, ప్రభాతవార్త :** తెలంగాణ ప్రజారోగ్య సంచాలకుడి (డైరెక్టర్ ఆఫ్ హెల్త్) పోస్టు రెగ్యులర్ హోదాలో త్వరలో భర్తీ కానుంది. ప్రస్తుతం ఇన్‌చార్జి డిహెచ్‌గా డా.రవీందర్ నాయక్ కొనసాగుతున్నారు. ఇటీవలే వైద్య, ఆరోగ్య శాఖలో బదిలీల ప్రక్రియ పూర్తయిన నేపథ్యంలో ప్రభుత్వం రెగ్యులర్ డిహెచ్ నియామకంపై దృష్టి సారించింది. ఈ పోస్టుకు అర్హత ఉన్న వారి జాబితాను పంపాలని ఆరోగ్య శాఖ కార్యదర్శి క్రిస్టినా ఇన్‌చార్జి డిహెచ్‌ను ఆదేశించారు. దీంతో ఇన్‌చార్జి డిహెచ్ సీనియార్టీ ప్రకారం ఐదుగురి పేర్లతో జాబితాను పంపారు. ఈ జాబితాలో ప్రస్తుతం ఇన్‌చార్జిగా కొనసాగుతున్న డా.రవీందర్‌నాయక్‌తో పాటు అమర్‌సింగ్ నాయక్, మోజీరాం రాథోడ్, డా.కె.పద్మజ, డా.పుష్ప ఉన్నారు. కాగా, సీనియార్టీ ప్రకారం ముందు వరుసలో ఉన్న వారికి డిహెచ్ బాధ్యతలు అప్పగించాలనే నిబంధనలు ఉన్నందున డా.రవీందర్ నాయక్‌కే ఆ పదవి దక్కే అవకాశం ఉందని ప్రభుత్వ వర్గాలు పేర్కొంటున్నాయి. ప్రభుత్వం కూడా సీనియార్టీనే ప్రాతిపదికగా తీసుకునే అవకాశం ఉందని ఆ వర్గాలు పేర్కొంటున్నాయి. ఇదిలా ఉండగా, రాష్ట్రంలోని 18 బోధనాసుపత్రులకు ఈనెలాఖరు నాటికి సూపరింటెండెంట్ల నియామకం జరుగనుంది.



తూర్పుగోదావరి, కాకినాడ
డా.బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త




# డ్రోన్ సాంకేతికత ద్వారా విప్లవాత్మక మార్పులు

## జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్



**కోనసీమ బ్యూరో,ఆగస్టు 27 ప్రభాతవార్త**

డ్రోన్ సాంకేతికత ద్వారా వ్యవసాయ రంగం లో విప్లవాత్మక మార్పులు తీసుకు రావచ్చని జిల్లా కలెక్టర్ తెలిపారు.మంగళవారం అమలాపురం కలెక్టరేట్ లో డ్రోన్ సాంకేతికత మీద జిల్లా లోని గ్రామ సర్వేయర్స్ కి శిక్షణా తరగతులు నిర్వహించారు.ఈ కార్యక్రమం లో జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ పాల్గొని మాట్లాడారు. కలెక్టర్ మాట్లాడుతూ..డ్రోన్ సాంకేతికతను అందిపుచ్చుకోవడం ద్వారా వ్యవసాయ రంగం లో విప్లవాత్మక మార్పులు తీసుకురావచ్చాన్నారు.పంట సాగు లో రైతులు ఎదుర్కొంటున్న కూలీల కొరతను అధిగమించొచ్చన్నారు.పంట పొలాల్లో పంటలకు పురుగు,కలుపు మందుల పిచికారి,ఎరువులు,విత్తనాలు, వెదజల్లడం వంటివి సులభం గా ఖచ్చితత్వం తో అతి తక్కువ సమయంలో చేయవచ్చున్నారు.డ్రోన్ లను సర్వైలెన్స్, భూమి సర్వే,పంట ఆరోగ్యం, నేల స్థితి తదితరాలను అంచనా వేయడానికి ఉపయోగించ వచ్చని తెలిపారు.జిల్లా లోని ఇసుక రాంపు లను డ్రోన్ల తో పర్యవేక్షించే దిశగా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ పేర్కొన్నారు. డ్రైన్ ల ద్వారా రసాయనాలను చల్లడం ద్వారా జిల్లాలో ప్రధాన డ్రైన్లు, పంట కాలువలలో గుర్రపు డెక్క తూడు ను తొలగించే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో డ్రోన్స్ ట్రైనర్ లీర్తి, గ్రామ సర్వేయర్లు తదితరులు పాల్గొన్నారు.

## అధికారుల తీరుపై

# కౌన్సిల్ ఆగ్రహం



**అమలాపురం,ఆగస్టు27,ప్రభాతవార్త**

అమలాపురం పట్టణంలో అభివృద్ధి కార్యక్రమాల అమలుకు చర్చించేందుకు ఏర్పాటు చేసిన కౌన్సిల్ సమావేశంలో ముఖ్య అధికారులు లేకుండా పోవడంతో కౌన్సిలర్లు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.చైర్ పర్సన్ రెడ్డి నాగేంద్ర మణి అధ్యక్షతన జరిగిన పురపాలక సాదారణ సమావేశం లో మాస్టర్ ప్లాన్ పై చర్చించే టప్పుడు కనీసం మున్సిపల్ కమిషనర్,డి.ఈ,ఆర్ ఒలు ఉండరా అంటూ కౌన్సిలర్ మట్టపర్తి నాగేంద్ర నిలదీశారు.ఈసమయం లో వారు సెలవు పెట్టడం ఏమిటంటూ ప్రశ్నించారు. మున్సిపాలిటీ అభివృద్ధికి కార్యక్రమాలు అమలుకు కీలకమైన పాత్ర పోషించాల్సిన కమిషనర్,డి.ఈ,ఆర్.ఒలు లేకుండా సమావేశం ఎందుకని ఎమ్మెల్సీ బొమ్మి ఇజ్రాయల్ ఆగ్రహం వ్యక్తం చేశారు.ముఖ్యమైన సమయం లో వారు వుండకపోవడం చాలా దారుణమన్నారు.కనీససమాచారం ఇవ్వడం లేదన్నారు.అసలు ఈ సమావేశానికి అధికారులు తరుపున ఇంచార్జి బాధ్యత ఎవరంటూ నిలదీశారు. అధికారుల తీరుపై ఆయన మండి పడ్డారు.మద్దాలవారిపేట రోడ్డు వెడల్పు చేయడం పై కౌన్సిలర్లు నాగారపు వెంకటేశ్వర రావు, కొల్లాటి దుర్గాభాయి అభ్యంతరం వ్యక్తం చేశారు.పట్టణంలో మాస్టర్ ప్లాన్ అమలులో భాగంగా రహదారుల నిర్మాణాలపై కౌన్సిల్ సమావేశంలో సుదీర్ఘ చర్చ జరిగింది.పట్టణంలో మాస్టర్ ప్లాన్ పై తీవ్ర తర్జన భర్జన అనంతరం కౌన్సిల్ ఆమోదించింది.సమావేశం లో పాల్గొన్న ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు మాట్లాడుతూ ప్రతి సమస్యను సానుకూలంగా పరిష్కరించు కుందామని పేర్కొన్నారు.మాస్టర్ ప్లాన్ కు అనుగుణంగానే ఇకపై బిల్డింగ్ నిర్మాణాలకు అనుమతు లు ఇవ్వాలని,ఇందుకు విరుద్ధంగా అనుమతిస్తే సంబంధించిన అధికారులు శిక్షార్హులు అవుతారని ఎమ్మెల్యే ఆనందరావు సమావేశం లో స్పష్టం చేశారు.అమలాపురం పట్టణం అభివృద్ధి కి అడ్డుపడొద్దని మాస్టర్ ప్లాన్ లో రూపొందించిన ప్రకారం సహకరించాలని కోరారు. పట్టణంలో ప్లాన్ లు ఇవ్వండంలో ఎక్కడా వత్తిడులకు లొంగవద్దని సూచించారు.పట్టణంలో అవసర మైన బ్రిడ్జ్ లు నిర్మించి ట్రాఫిక్ సమస్య కు చెక్ పెడతామని ఎమ్మెల్యే ఆనందరావు స్పష్టం చేశారు.మున్సిపాలిటీ లో అద్దె జనరేటర్ నెలకు రూ68 వేలు చెల్లిస్తున్నారని రూ 14 లక్షలు పెడితే కొత్త జనరేటర్ వస్తుందని ఏళ్ల తరబడి ఈదోపిడీ ఏమిటని కౌన్సిలర్ బొర్రా చిట్టిబాబు ఆరోపించారు.పురపాలక సంఘం లో ఇంజనీరింగ్ విభాగం పూర్తిగా ఫ్రాడ్ అంటూ కౌన్సిలర్ మట్టపర్తి నాగేంద్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పట్టణం లో సిల్ట్ కు ఇప్పుడు టెండర్ పిలుస్తూ ఇందుకు విరుద్ధం గా పనులు ముందే ఎవరు చేస్తున్నారని కౌన్సిలర్ అబ్బిరెడ్డి చంటి ప్రశ్నించారు.డ్రైన్ లో అవసరం లేకున్నా రూ 39.7 లక్షలు సిల్ట్ పనులకు టెండర్లు పిలవడం కుదరదని,రూ14 లక్షలకు బాక్స్ టెండర్లు ఎందుకు పిలిచారని,ఎవరికీ ఈ విషయాలు తెలియవంటూ కౌన్సిలర్ నాగేంద్ర ఆగ్రహం వ్యక్తం చేసారు.ఆరు డ్రైన్ లలో సిల్ట్ తీసేందుకు పెట్టిన అంశాలు రద్దు పరుస్తూ తీర్మానం చేశారు.

## కలుషిత ఆహారం తిని ఏలేశ్వరం గురుకుల పాఠశాల విద్యార్థులు

# 60 మందికి అస్వస్థత



### హుటాహుటిన తరలివచ్చిన ఎమ్మెల్యే సత్యప్రభ, కలెక్టర్ షణ్మోహన్

### -ముందుగానే హెచ్చరించిన మీడియా

**ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా బ్యూరో (ఏలేశ్వరం)ఆగస్టు 27 (ప్రభాతవార్త):**

కాకినాడ జిల్లా ఏలేశ్వరం డా.బిఆర్ అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాలలో ఫుడ్ పాయిజన్ కారణంగా 60 మంది విద్యార్థులకు తీవ్ర అస్వస్థతకు గురైన సంఘటన చోటుచేసుకుంది. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. సోమవారం రాత్రి విద్యార్థులకు శనగపప్పు క్యాబేజీ కూర పెట్టినట్లు ప్రిన్సిపాల్ కే చంద్ర శారద తెలిపారు. మంగళవారం తెల్లవారుజామున 4 గంటలకు నలుగురు విద్యార్థులకు అస్వస్థతకు గురయ్యారు.దీంతో స్థానిక ఏఎన్ఎంకు విషయం తెలుపగా ఉదయం 9 గంటలకు మరొక 20 మంది విద్యార్థులు,11 గంటలకు మరో 20 మంది విద్యార్థులు అస్వస్థకు గురయ్యారు. 12 గంటలకు మరో 16 మంది విద్యార్థులు నిరసించడంతో మీరందరిని అంబులెన్స్ లో ఆరోగ్య శాఖ సిబ్బంది ఏలేశ్వరం ప్రభుత్వాసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.ఏలేశ్వరం డా.బిఆర్ అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాలలో అస్వస్థతకు గురైన విద్యార్థుల ఆరోగ్య పరిస్థితి కుదుటపడి, సురక్షితంగా ఉన్నారని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి అన్నారు. మంగళవారం ఏలేశ్వరం డా.బిఆర్.అంబేద్కర్ గురుకుల బాలికల పాఠశాల విద్యార్థినిలను జిల్లా కలెక్టర్ షణ్మోహన్,ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభతో కలిసి పరామర్శించారు. ఏలేశ్వరం సామాజిక ఆరోగ్య కేంద్రంలో చికిత్స పొందుతున్న విద్యార్థినిలతో స్వయంగా మాట్లాడి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణకు అందిస్తున్న చర్యలను వైద్యులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఏలేశ్వరం మున్సిపాలిటీ పరిధిలో ఉన్న ఆంధ్రప్రదేశ్ సాంఘిక సంక్షేమ శాఖ డా.బిఆర్.అంబేద్కర్ గురుకుల పాఠశాల, కళాశాల వసతి గృహం వద్ద తాగు నీరు, భోజనశాల, వంటగది ఇతర పరిసర ప్రాంతాలను గురుకుల పాఠశాల అధికారులు, వైద్య ఆరోగ్యం, రెవిన్యూ, ఆర్డబ్ల్యూఎస్, ఫుడ్ కంట్రోల్ అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ షణ్మోహన్, ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ పరిశీలించి , పూర్వపరాలను విచారించారు. వసతి గృహాల్లో ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా పరిశుభ్రత పాటించడంతో పాటు సురక్షిత మంచినీరు అందించాలని అధికారులకు తెలిపారు. విద్యార్థుల అంతా సురక్షితంగానే ఉన్నారు.

**-జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి.**

అస్వస్థతకు గురయైన ఏలేశ్వరం డా.బిఆర్.అంబేద్కర్ గురుకుల బాలికల పాఠశాల విద్యార్థులు అంతా క్షేమంగానే ఉన్నారన్నారు.తల్లి తండ్రుల ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఆయన తెలిపారు. గురుకుల పాఠశాలలో ఉదయం 9:30 ప్రాంతంలో పిల్లలకు కడుపునొప్పి, వాంతులు కావడంతో వెంటనే 47 మంది పిల్లలను ఏలేశ్వరం సీహెచ్.సి కి తరలించడం జరిగిందిని జిల్లా కలెక్టర్ వివరించారు. ప్రస్తుతం విద్యార్థులందరి ఆరోగ్య పరిస్థితి నిలకడగానే ఉందన్నారు. విద్యార్థులు వైద్యుల పర్యవేక్షణలో ఉన్నారని వాళ్ళకి ఎటువంటి ఇబ్బంది లేదన్నారు. మిగిలిన వాళ్ళందరికి వసతి గృహం వద్దనే మెడికల్ క్యాంపు ఏర్పాటు చేసి, అక్కడే వైద్య పరీక్షలు చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు.వసతి గృహంలో ఉన్న విద్యార్థులకు ఎవరికైనా ఇబ్బంది తలెత్తితే వెంటనే వాళ్ళందర్నీ కూడా పీహెచ్సీకి తీసుకొచ్చే విధంగా తగిన ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం కొణిదెల పవన్ కళ్యాణ్ ఈ విషయంపై ప్రత్యేక దృష్టి పెట్టారని, ఏ ఒక్క విద్యార్థికి కూడా ఎటువంటి ఇబ్బంది లేకుండా చూడాలని ఆదేశించినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు.రాష్ట్ర ముఖ్యమంత్రి,ఉప ముఖ్యమంత్రి సూచనలు మేరకు జిల్లా అధికార యంత్రాంగాన్ని అంతటిని అప్రమత్తం చేయడం జరిగిందన్నారు. అధికారులు అంతా ఇక్కడే ఉండి.ఎటువంటి ఇబ్బందులు లేకుండా తగు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఇప్పటికే తాగు నీరు పరీక్షలకు నమోనాలు పంపించామని, వసతి గృహంలో నిన్న రాత్రి విద్యార్థులు తిన్న పప్పు, క్యాబేజీ ఆహారంపై అనుమానం కలుగుతుందని అది కూడా పరీక్షలకు పంపించినట్లు జిల్లా కలెక్టర్ షణ్మోహన్ తెలిపారు.

ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా గురుకుల పాఠశాల అధికారులు అప్రమత్తతో వ్యవహరించాలి.

**-ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ.**

ఏలేశ్వరం గురుకుల పాఠశాల వసతి గృహంలో ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా గురుకుల పాఠశాల అధికారులు అప్రమత్తతో వ్యవహరించాలని ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ అన్నారు. వసతి గృహంలో పరిశుభ్రత పాటించడంతో పాటు సురక్షిత మంచినీరు విద్యార్థులకు అందించాలన్నారు. అస్వస్థతకు గురైన గురుకుల పాఠశాల విద్యార్థులకు ఏలేశ్వరం సీహెచ్సీలో చికిత్స అందించడం జరుగుతుందన్నారు. చికిత్స పొందుతున్న ప్రతి ఒక్క విద్యార్థికి ఒక్కొక్క వైద్య సిబ్బందిని పెట్టడం జరిగిందని ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ తెలిపారు.ప్రస్తుతం విద్యార్థులకు ఎటువంటి ఇబ్బంది లేదని, అందరూ ఆరోగ్యంగా ఉన్నట్లు ఆమె తెలిపారు.తాగు నీరు, ఆహారం పరీక్షలకు పంపించడం జరిగిందని, ఫలితాలనంతరం జిల్లా కలెక్టర్ తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ సందర్శనలో జిల్లా కలెక్టర్ వెంట జిల్లా వైద్యఆరోగ్య శాఖ అధికారి డా.జె.నరసింహ నాయక్, డీసీహెచ్ఎస్ం డా.స్వప్న, ఏలేశ్వరం ఎంపీపీ గొల్లపల్లి నరసింహ మూర్తి, కమిషన్ కె.శివప్రసాద్, తహసీల్దార్ ఆర్.వీ.వెంకటేశ్వర రావు ఇతర వైద్య అధికారులు తదితరులు పాల్గొన్నారు.

**15 రోజుల క్రితమే హెచ్చరించిన మీడియా**

ఇదే గురుకుల పాఠశాలలో గత 15 రోజుల క్రితం మీడియా ప్రతినిధులు సందర్శించి అక్కడి పరిసరాలు పరిశుభ్రంగా లేని కారణంగా ఇన్చార్జి ప్రిన్సిపాల్ కు విషయం తెలిపారు.దానిని తేలిగ్గా తీసుకున్నారు. ఇలాంటి సంఘటనలు జరుగుతాయని ముందుగానే ఊహించి మీడియా ప్రతినిధులు ఆరోజు పాఠశాల యాజమాన్యాన్ని హెచ్చరించారు.కానీ తర్వాత రోజు ఒక యూట్యూబ్ ఛానల్ ద్వారా పాఠశాలలో వాతావరణము అంతా పరిశుభ్రంగా ఉందని పౌష్టికాహారం విద్యార్థులు అందిస్తున్నామని మీడియా ప్రతినిధులు చేసిన ఆరోపణలు అవాస్తవాన్ని వీడియో ద్వారా తెలియజేశారు. నిజానికి వారు చెప్పింది జరిగి ఉంటే ఈరోజు 60 మంది విద్యార్థులకు ఫుడ్ పాయిజనింగ్ అయ్యేది కాదు కదా అని పలువురు విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు



# ఆర్.టి.సి ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి

## ఆకుల రామకృష్ణ

**రావులపాలెం డిపో కమిటీ ఎన్నిక : డిపో యూనియన్ గౌరవ అధ్యక్షుడుగా ఆకుల**



**రావులపాలెం, ఆగస్టు 27, (ప్రభాతవార్త) :** కూటమి ప్రభుత్వ ఇచ్చిన హామీ మేరకు ఉద్యోగులకు ఐ.ఆర్ వెంటనే ప్రకటించాలని ఏ.పి.పి.టి.డి (ఆర్టీసీ) ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు పలిశెట్టి దామోదరరావు కోరారు. రావులపాలెం ఇందిరా కాలనీలోని ఎస్సీ కమ్యూనిటీ హాలులో మంగళవారం రావులపాలెం డిపో నిర్మాణ మహాసభ జిల్లా అధ్యక్షుడు రావుల సుబ్బారావు అధ్యక్షతన, జిల్లా కార్యదర్శి గిడ్ల చిరంజీవి పర్యవేక్షణలో జరిగింది.ఈ సమావేశంలో ఆర్.టి.సి వైఎస్సార్ ఎంప్లాయిస్ అసోసియేషన్ నుంచి సుమారు 20 మంది ఎంప్లాయిస్ యూనియన్ సభ్యత్వం స్వీకరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు దామోదరరావు మాట్లాడుతూ ఉద్యోగుల సమస్యలను యాజమాన్యం దృష్టికి, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని చెప్పారు. జోనల్ కార్యదర్శి వై.ఎస్.రావు మాట్లాడుతూ రావులపాలెం డిపోతో బాటు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని డిపోల అధికారులు సిబ్బంది పట్ల తీసుకుంటున్న క్రమశిక్షణ చర్యలు చాలా దారుణంగా ఉంటున్నాయని అన్నారు. ఈ విధమైన చర్యలు మానుకోకపోతే సమస్యను ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ దృష్టికి తీసుకెళతానని స్పష్టం చేశారు.

**యూనియన్ గౌరవ అధ్యక్షుడిగా ఆకుల రామకృష్ణ :**

యూనియన్ డిపో గౌరవ అధ్యక్షుడిగా తెలుగు రైతు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆకుల రామకృష్ణను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అలాగే డిపో అధ్యక్షుడిగా లంకా శ్రీనివాసరావు, కార్యదర్శిగా గీశాల ప్రసాదరావు, వర్కింగ్ ప్రెసిడెంట్ గా అడపా లక్ష్మీ నాగమల్లితో పాటు 15 మంది సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సమావేశానికి ఎన్నికల అధికారిగా జోనల్ వర్కింగ్ అధ్యక్షుడు కె.వి రావు వ్యవహరించారు. ఈ సందర్భంగా గౌరవ అధ్యక్షుడు ఆకుల రామకృష్ణ మాట్లాడుతూ ఆర్.టి.సి ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని చెప్పారు. ఉద్యోగుల పట్ల కూటమి ప్రభుత్వం సానుకూలంగా ఉందని, ముఖ్యమంత్రి చంద్రబాబు ఉద్యోగుల పట్ల మంచి అభిప్రాయంతో ఉన్నారని చెప్పారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన యూనియన్ డిపో కమిటీ సభ్యులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో సిబ్బంది పాల్గొన్నారు.

## మెప్మా ఆధ్వర్యంలో

# వీక్షిత్ ఏపీ 2047పై శిక్షణ




**కాకినాడ బ్యూరో ఆగస్టు 27,( ప్రభాత వార్త)**

రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రతిపాదించిన వీక్షిత్ ఏపీ 2047 పై మెప్మా ఆధ్వర్యంలో స్థానిక స్మార్ట్ సిటీ కార్యాలయంలో మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ బి. ప్రియంవద ఆధ్వర్యంలో అవగాహన సదస్సు, శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా వ్యాప్తంగా విధులు నిర్వహిస్తున్న మెప్మా సిబ్బంది పాల్గొన్నారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న ఆయా పురపాలక సంఘాలు, కార్పొరేషన్లు నిర్దేశించిన టార్గెట్లు, లోన్లు, బ్యాంకు లింకేజి కార్యక్రమాలు పై ప్రాజెక్ట్ డైరెక్టర్ చర్చించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న బ్యాంక్ లీడ్ అధికారి సి.హెచ్.వి.ఎస్ ప్రసాద్ సిబ్బందికి పలు అంశములపై అవగాహన కల్పించారు. బ్యాంక్ లింకేజ్, సెల్ఫ్ ఎంప్లాయ్ మెంట్, డిజిటల్ ట్రాన్సీక్షన్, సైబర్ క్రైమ్ బారిన పడకుండా తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. అనంతరం నైబర్ హుడ్ యూనిట్ల పై స్పెషలిస్టులు రవిశంకర్, మోహన్ కుమార్, జ్యోతి, శ్రీదేవి, తదితరులు వివరించారు. కార్యక్రమంలో జిల్లాల్లో ఆయా పురపాలక, కార్పొరేషన్లు నుండి సి ఎం ఎం లు, సి ఓ లు, టీ ఎల్ పి లు, ఆర్ పి లు పాల్గొన్నారు.



# సేవారంగంలో సతీష్‌కి డాక్టరేట్

**ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా బ్యూరో ఆగస్టు 27 (ప్రభాతవార్త):** కాకినాడ నగరంలో సేవా రంగంలో విశేష సేవలు అందిస్తున్న బొల్లం సతీష్ కి సెయింట్ మదర్ థెరీసా యూనివర్సిటీ గౌరవ డాక్టరేట్ ఇచ్చి సత్కరించారు. ఈ సందర్భంగా మాజీ తోట నరసింహం,యువ నాయకులు తోట శ్రీ రాంజీ సతీష్ ను అభినందించి సన్మానించారు.

## ఆదుర్రు గ్రామంలో

# శ్రీ కృష్ణ భగవానుని ఊరేగింపు



**మామిడికుదురు.ఆగస్టు27 ప్రభాతవార్త.**

త్రైత సిద్దాంతం ప్రభోధ సేవాసమితి ఇందూ జ్ఞానవేదిక మామిడి కుదురు ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో శ్రీ కృష్ణ జన్మాష్టమి రోజున మామిడి కుదురు మండలం, ఆదుర్రు గ్రామంలో ఆర్య వైశ్య కళ్యాణమండపంలో శ్రీకృష్ణుడి ని కొలువు తీర్చి జ్ఞాన రీత్యా నిత్య పూజలు చేశారు. రెండవ రోజైన మంగళవారం గోకులాష్టమి సందర్భంగా ఉదయం పూజా కార్యక్రమాల అనంతరం ఊరేగింపు ఘనంగా జరిగింది. కృష్ణ ప్రతిమ కొలువు ప్రాంతం శివాలయం నుండి ప్రారంభమైన ఊరేగింపు అంగరంగ వైభవంగా జరిగింది.అధిక సంఖ్యలో గ్రామస్తులు ఊరేగింపులో పాల్గొని కాయ,కర్పూరం సమర్పించారు. ఈ కార్యక్రమంలో మామిడి కుదురు కమిటీ అధ్యక్షుడు బండారు సత్యనారాయణ,సభ్యులు హనుమంతరావు బ్రహ్మజీ ,శేషు,ధర్మతేజ,సత్యవతి, అన్నపూర్ణ తదితరులుపాల్గొన్నారు.

## ఆహార పదార్థములను రుచిగా

# తయారు చేయాలి..

## ఎంపీడీవో సరోవర్..



**అంబాజీపేట, ఆగస్టు 27, ప్రభాతవార్త..**

డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకంలో భాగంగా ప్రభుత్వం ఆదేశాల మేరకు మెనూ ప్రకారం విద్యార్థులకు పౌష్టికాహారం అందించడమే కాకుండా రుచిగా తయారుచేయాలని ఎంపీడీఓ జి.సరోవర్ అన్నారు. మండలంలోని గంగలకుర్రు అగ్రహారంలో ప్రాథమిక పాఠశాల,అంగన్వాడీ కేంద్రాలను ఎంపీడీఓ సరోవర్ మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లడుతూ వంట చేసే సమయంలో నాణ్యత ప్రమాణాలు తప్పకుండా పాటించాలన్నారు. విద్యార్థులంతా పాఠశాలలోనే భోజనం చేసేలా శ్రద్ధ తీసుకోవాలని ఉపాధ్యాయులకు సూచించారు. వంట చేసే ప్రాంతం మంత పరిశుభ్రంగా ఉంచాలన్నారు. అంగన్వాడీ కేంద్రాలకు వచ్చే చిన్నారులకు పౌష్టికాహారం అందించాలన్నారు.గర్భిణీలు, బాలింతలకు ప్రభుత్వం ఇస్తున్న పౌష్టికాహారంపై అవగాహన కల్పించాలన్నారు. ఎంపీడీఓ వెంట ఈఓపీఆర్డీ బి. మమత తదితరులు ఉన్నారు.

## షహజాదే అలీ అస్గర్‌కు కన్నీటి నివాళి





**మామిడికుదురు.ఆగస్టు27 ప్రభాతవార్త.**

నగరం గ్రామంలో మూడు రోజులుగా జరుగుతున్న అర్బయీన్ కార్యక్రమాల్లో భాగంగా ఆఖరి రోజైన మంగళవారం హజరత్ ఇమామ్ హుస్సేన్ తనయుడు ఆరు నెలల పసికందు అయిన షహజాదే అలీ అస్గర్ కు కన్నీటితో నివాళులర్పించారు.ఈ సందర్భంగా స్థానిక పన్జేషా వద్ద నుండి అలీ అస్గర్ ఊయలను తీసి నౌహాలను ఆలపిస్తూ(మాతం) చేస్తూ గుండెలు బాదుకుంటూ మంజిలే కర్బలా పంజాకు తీసుకుని వచ్చారు.అనంతరం మజ్లిస్ జరిగింది.ఈ మజ్లిస్ లో ఉత్తరప్రదేశ్ నుండి వచ్చిన మత ప్రభోదకులు మౌలానా సయ్యద్ యూసుఫ్ అహ్మద్ మషద్ది కర్బలా పుణ్య భూమిలో షహజాదే అలీ అస్గర్ వీర మరణం పొందిన సంఘటనను భక్తులకు వివరించగా భక్తులు కన్నీటి పర్యంతమయ్యారు. గురూహే తాజ్దారే ఫురాత్ ఆధ్వర్యంలో జరిగిన ఈ అర్బయీన్ కార్యక్రమాల్లో సుదూర ప్రాంతాల నుండి వేలాదిగా భక్తులు తరలివచ్చారు.స్థానికులతో పాటు వచ్చిన భక్తులందరికీ పలు స్థానిక భక్త సమాజాల ఆధ్వర్యంలో మూడు రోజులు భోజన సదుపాయాలను ఏర్పాటు చేశారు.

## పాము కాటుకు గురైన లస్కర్..



**అంబాజీపేట,ఆగస్టు 27, ప్రభాతవార్త..**

నీటిపారుదల శాఖ ఔట్సోర్సింగ్లో విధులు నిర్వహిస్తున్న లస్కర్ పంట కాలువలో చెత్తను తొలగిస్తుండగా పాము కాటుకు గురయ్యాడు. స్థానికులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ముక్కామల లాకుల వద్ద పంట కాలువలో పేరుకుపోయిన చెత్తా చెదారాన్ని లస్కర్ దంగేటి పవన కుమార్ మంగళవారం తొలగిస్తున్నాడు. ఆ చెత్తలో ఉన్న పాము పవన్ కుమార్ ఎడమ కాలును చుట్టపట్టి కరిచిందన్నారు. దాంతో పవన్ కుమార్ ను లాకు సూపరిన్టన్డెంట్ జూలీ మార్గారేట్,ఇరిగేషన్ ఏఈ నవీన్ కుమార్, లస్కర్ పులిదిండి ఏడుకొండలు స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి ప్రథమ చికిత్సకు తరలించారు. అక్కడ వైద్య సేవలందించిన అనంతరం క్షతగాత్రుడను అమలాపురం ఏరియా ఆస్పత్రికి తరలించినట్లు అధికారులు తెలిపారు. ప్రస్తుతం పవన్ కుమార్ ఆరోగ్యం నిలకడగా ఉందన్నారు.

# ప్రతి విద్యార్థి శాస్త్రీయ దృక్పథంను పెంచుకోవాలి..

## విశ్రాంత శాస్త్రవేత్త సత్య నాగభూషణరావు.



**అంబాజీపేట, ఆగస్టు 27, ప్రభాతవార్త..**

శాస్త్ర సాంకేతిక విద్య వైపు ప్రతీ విద్యార్థి దృష్టి సారించి, ప్రతి విషయంపై లోతైన విజ్ఞానం కలిగి,శాస్త్రీయ దృక్పథం పెంపొందించుకోవాలని విశ్రాంత శాస్త్రవేత్త కామిశెట్టి సత్య నాగభూషణరావు అన్నారు.అంబాజీపేట జెడ్పీ హైస్కూల్లో 6 నుంచి 9వ తరగతి పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు నగదు,ప్రశంసా పత్రం, పెన్ను, ఫోల్డర్ను మంగళవారం పంపిణీ చేశారు.ఈ సందర్భంగా హెచ్ఎం కె. సాయిరాం మాట్లాడుతూ కామిశెట్టి సత్యనాగభూషణరావు తల్లితండ్రులు కామిశెట్టి వీరాస్వామి నాయుడు, సూర్యకాంతం మెమోరియల్ ట్రస్ట్ పేరున 3 నుంచి 9వ తరగతిలో ప్రథమ,ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచిన విద్యార్థులకు నగదు బహుమతో పాటు ప్రశంసా పత్రాలు, పెన్నులు, పోల్డర్లను అందజేశారన్నారు. విశ్రాంత శాస్త్రవేత్త సత్యనాగభూషణరావుఆధ్వర్యంలో ట్రస్ట్ పేరున గత 26 ఏళ్లగా రూ.4 వేలు చొప్పున విద్యార్థులకు నగదు బహుమతులను పంపిణీ చేస్తున్నారన్నారు.అనంతరం సత్యనాగభూషణరావు, ప్రభావతి దంపతులను ఎస్ఎంసీ చైర్మన్ పితాని త్రిమూర్తులు, హెచ్ఎం, ఉపాధ్యాయులు ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో పీఎంసీ వైస్ చైర్మన్ బండారు అమ్మాజీ, ఉపాధ్యాయులు వి.సత్యనారాయణ, బి. వెంకటేశ్వరరావు, బీఎస్.ఎన్.మూర్తి, ఎం.సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

# ఒడిసి పట్టి.. ఉట్టి కొట్టి..

## కోలాహంగా కోలాటం ప్రదర్శనలు..



**అంబాజీపేట, ఆగస్టు 27, ప్రభాతవార్త..**

శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు మండలంలోని పలు గ్రామాల్లో కొలువైయున్న వైష్ణవాలయాలలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. అంబాజీపేట పెదవీధిలోని కోదండ రామాలయంలో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉట్టిని కొట్టేందుకు యువకులు ఉత్సాహం చూపారు. పైన వేలాడుతున్న ఉట్టిని కొట్టేందుకు ఉత్సాహం చూపిస్తున్న యువకుల ముఖాలపై చన్నీళ్లను చల్లి వారి వేగాన్ని అదుపు చేసేందుకు కొందరు ప్రయత్నించేవారు. పట్టు వదలని యువకులు ఉట్టిని కొట్టేందుకు చేసిన ప్రయత్నాలు చూపరులను ఆకట్టుకున్నాయి.అలాగే స్థానిక కొర్లపాటివారిపాలెంలో వేం చేసియున్న శ్రీ భూ సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయ ప్రాంగణంలో కృష్ణాష్టమి వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు.ఆలయ ప్రధాన అర్చకులు పాణింగపల్లి నరసింహాచార్యులు కృష్ణుని విగ్రహాన్ని ప్రతిష్టించి ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం స్థానిక మహిళా భక్తులు కోలాటంను ప్రదర్శించారు.

## రైల్వే లైన్ ప్రాజెక్ట్ అలైన్మెంట్ ఉన్న గ్రామాల్లో ప్రత్యేక బృందాలు : జిల్లా కలెక్టర్

**కోనసీమ బ్యూరో, ఆగస్టు 27 ప్రభాతవార్త**



కోటిపల్లి నరసాపురం రైల్వే లైన్ ప్రాజెక్ట్ అలైన్మెంట్ ఉన్న గ్రామాలలో ప్రత్యేక బృందాలను నియమించి రైల్వే లైన్ ప్రాజెక్ట్ నిర్మాణానికి ఎదురవుతున్న సమస్యలను గుర్తించాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. మంగళవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం కలెక్టరేట్లో కోటిపల్లి నరసాపురం రైల్వే లైన్ ప్రాజెక్ట్ అలైన్మెంట్ మీద జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. కోటిపల్లి నరసాపురం రైల్వే లైన్ ప్రాజెక్టులో భాగంగా గౌతమి వైనతేయ వశిష్ట నదులపై వంతెన నిర్మాణాలపై ముందుకెళ్లాలని రైల్వే అధికారులకు సూచించారు. కోటిపల్లి - మాగం వరకు రైల్వే లైన్ అలైన్మెంట్లో ఉన్న భూమిని డిసెంబర్ చివరి నాటికి రైల్వే అధికారులకు అప్పగిస్తామని, రైల్వే అధికారులు టెండర్ పనులు మొదలు పెట్టాలన్నారు. అమలాపురం నుంచి రాజోలు వరకు ప్రస్తుత రైల్వే లైన్ అలైన్మెంట్ ఉన్న గ్రామాలలో పంచాయతీ సెక్రటరీ, వీఆర్వో, గ్రామ సర్వేయర్, వ్యవసాయ సహాయకులు, ఇతర సంబంధిత శాఖల క్షేత్రస్థాయి సిబ్బందితో గ్రామానికో బృందాన్ని నియమించి ఆయా గ్రామాలలో రైల్వే ప్రాజెక్ట్ నిర్మాణానికి ఎదురవుతున్న సమస్యలను గుర్తించి 14 రోజుల్లో నివేదిక సమర్పించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. సంబంధిత శాఖల అధికారులు కూడా తమ శాఖల వారీగా ఉన్న ఇబ్బందులను గుర్తించి నివేదిక ఇవ్వాలన్నారు. అందరి ఆమోదయోగ్యంతో సమస్యలను పరిష్కరిస్తూ రైల్వే లైన్ ప్రాజెక్ట్ నిర్మాణం చేపట్టడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా రైల్వే అధికారులు గౌతమి నదిపై నిర్మిస్తున్న వంతెన అయినవిల్లి మండలంలో ల్యాండింగ్ పాయింట్ వద్ద భూమి విషయంలో ఎదురవుతున్న సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకు రాగా ఛాయా సమస్యలను పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ టి నిషాంతి, సౌత్ సెంట్రల్ రైల్వే డిప్యూటీ సీఈవో పి వి వి సత్యనారాయణ, అమలాపురం కొత్తపేట రెవిన్యూ డివిజన్ అధికారులు జి కేశవ వర్ధన్ రెడ్డి, వి సత్యనారాయణ, ఓఎన్జిసి ,గెయిల్, మోర్త్ ప్రతినిధులు, జిల్లా అధికారులు, సంబంధిత మండలాల తహసిల్దార్లు, తదితరులు పాల్గొన్నారు.

## కేసులను త్వరితగతిన పరిష్కరించాలి

**రాజమహేంద్రవరం రూరల్ ఆగస్టు 27, ప్రభాతవార్త**



తూర్పు గోదావరి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ లో 9వ అదనపు జిల్లా జడ్జి ఎమ్. మాధురి ప్యానల్ మంగళవారం న్యాయవాదులు మరియు డిఫెన్స్ కౌన్సిల్ న్యాయవాదులతో మానిటరింగ్ కమిటీ సమావేశం నిర్వహించారు. వివిధ కేసులలో ఉచిత న్యాయ సహాయం అందించేందుకు నియమించబడిన న్యాయవాదులతో ఆయా కేసుల పురోగతి గురించి తెలుసుకున్నారు. ఈ కేసులను సత్వరం పరిష్కరించాలని, దీనికి సంబంధించి ఎలాంటి సమస్య ఉన్నా జిల్లా న్యాయ సేవాధికార సంస్థకు తెలియజేయాలన్నారు. క్రిమినల్ కేసులు కి సంబంధించి బెయిల్ కోసం వేసిన అర్జీల వివరాలు తెలుసుకున్నారు.



# జీయర్ స్వామి ఆలయంలో కృష్ణాష్టమి వేడుకలు



**గండేపల్లి ఆగస్టు 27 (ప్రభాతవార్త):**

తాళ్లూరు జీయర్ మఠం లో వేంచేసి ఉన్న వెంకటేశ్వర స్వామి ఆలయంలో వైష్ణవ సాంప్రదాయం ప్రకారం కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు.వేద పండితులు పొడుగు ప్రసాదాచార్యులు, ముష్టిగూడల భాస్కరాచార్యులు, రమేష్ ఆచార్యులు, జనార్ధన వరాహ నరసింహాచార్యులు మంత్రోచ్చారణల మధ్య స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.భక్తులు స్వామివారిని దర్శించి తీర్థప్రసాదాలు స్వీకరించారు.

# సేవలతో గుర్తింపు



**యు.కొత్తపల్లి. ఆగస్టు 27 ప్రభాతవార్త :**

విధి నిర్వహణలో చేసిన సేవలతోనే తగిన గుర్తింపు లభిస్తుందని మండల వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు ఆనాల సుదర్శన్ అన్నారు. కొత్తపల్లికి చెందిన గణేశ రాజు విశాఖ జిల్లాలో పోలీసు శాఖలో విధులు నిర్వహిస్తూ పదవి విరమణ చేసారు. ఈ సందర్భంగా స్థానికులు ఆయనను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా సుదర్శన్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరి జీవితంలో వారు చేసిన సేవలు గుర్తింపు తీసుకువస్తాయని, వాటి వల్లనే సమాజంలో తగిన గౌరవం లభిస్తుందన్నారు. సత్కరించిన వారిలో సానా సత్యన్నారాయణ, గవర రాజు, కొండమూరి కామేశ్వరరావు తదితరులు ఉన్నారు.

# తుమ్మలపల్లి పలువురిని పరామర్శ



**జగ్గంపేట/గండేపల్లి ఆగస్టు 27 (ప్రభాతవార్త):**

జగ్గంపేట మండలం వెంగయ్యమ్మపురంకి చెందిన మజ్జి మరిడియా ఇటీవల అనారోగ్యానికి గురి కావడంతో జగ్గంపేట జనసేనపార్టీ ఇన్చార్జ్ తుమ్మలపల్లి రమేష్ పరామర్శించారు.ఆయన వెంట మరిసే రామకృష్ణ, వల్లపు నానాజీ, కోన చినబాబు, కోటిని ధర్మరాజు తదితరులు ఉన్నారు.

# ఇళ్ళ నిర్మాణ ప్రక్రియలో స్తబ్ధతగా ఉంటే ఎలా?

## :కలెక్టర్ పి. ప్రశాంతి

**తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, ఆగస్టు 27 ప్రభాతవార్త**

రాష్ట్ర ప్రభుత్వం 100 రోజుల ప్రణాళిక రూపొందించడం ద్వారా గృహ నిర్మాణ పనులు చేపట్టి వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి స్పష్టం చేశారు మంగళవారం సాయంత్రం పి ఎమ్ ఏ వై - గృహ నిర్మాణ పనులపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పి ప్రశాంతి మాట్లాడుతూ, గృహ నిర్మాణ లక్ష సాధనలో నిర్ణాయక పాత్ర, సరైనా ప్రణాళికా బద్ధంగా పనులు చేపట్టడం ద్వారా మాత్రమే సాధ్యం అవుతుందని పేర్కొన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన ఆదేశాల మేరకు పనులు చేపట్టాలని, విధి నిర్వహణలో స్తబ్దత గా ఉంటే ఎలా? అని ప్రశ్నించారు. మీరు నిర్దేశించుకున్న హౌసింగ్ పనులకి ఉపాధి హామీ పని దినాలను అనుసంధానం చేసే దిశలో ఏపీఓ లతో సమావేశ నిర్వహించడం, జాబ్ కార్డు లేని వారికి వాటిని కల్పించడం పై చొరవ తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఉపాధి హామీ పథకం కింద పని దినాలు కల్పన, ఆ రోజులకు వేతనం, మెటీరియల్ కంపోనెంట్ కింద ముడిసరుకు, అదనపు ఋణ సౌకర్యం కల్పించడం జరగాలని పేర్కొన్నారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాలలో హౌసింగ్ నిర్మాణాల కోసం అదనపు ఋణ సౌకర్యం కల్పించడం జరగాలన్నారు. ప్రభుత్వ హౌసింగ్ లే అవుట్ స్థానిక సంస్థలు ఆధ్వర్యంలో మౌలిక సదుపాయాలు కల్పించడం కోసం ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు. ఇందుకు సంబంధించి పట్టణ, గ్రామీణ పరిధిలోకి వచ్చే స్థానిక సంస్థల అధికారులు చర్యలు తీసుకోవడం తప్పనిసరి అన్నారు. లేఔట్ లలో ఇళ్లు నిర్మించిన లబ్దిదారులకు రేషన్ కార్డు మార్పు, విద్యుత్తు కనెక్షన్, త్రాగునీటి సరఫరా తదితర సేవలు అందించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో కె ఆర్ ఆర్ సి ఎస్ డీ సీ/ఇన్చార్జి హౌసింగ్ పిడి ఆర్. కృష్ణ నాయక్, పిడి డీఆర్డీఏ ఎన్వీవిఎస్ మూర్తి, డిపివో డి. రాంబాబు , హౌసింగ్ ఈ ఈ లు జీ. పరశురామ్, సూరిబాబు, డీఎల్డివో పి. వీణా దేవి, డివిజనల్ పంచాయతీ అధికారి ఎమ్. నాగలత తదితరులు పాల్గొన్నారు.

Print and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at 11-37, Morampudi, Rajamahendravaram-533 103. Phone : 2469407, 2469408. RNI No.64863/96, Editor : Damerla Sai Baba, Responsible for s election of News-under the PRB Act. Regd.: No.H/SD/337/09-11 Air Surcharge: Delhi : 40Ps

# హార్మోన్లు సుమతులంగా ఉండాలంటే.. !

హార్మోన్ల అసమతౌల్యత.. ప్రస్తుతం చాలామంది మహిళలు ఎదుర్కొంటున్న సమస్య ఇది. అతిగా బరువు పెరగడం, నిద్ర పట్టకపోవడం, బద్ధకంగా అనిపించడం, రుతు సంబంధిత సమస్యలు.. మొదలైనవన్నీ హార్మోన్ల అసమతౌల్యతకు కారణాలు కావచ్చు. అయితే శరీరంలో వివిధ రకాల హార్మోన్లన్నీ సవ్యంగా విడుదలైనప్పుడే ఆరోగ్యంగా ఉండగలుగుతాం. మరి ఇందుకోసం నిపుణులు సూచించే



కొన్ని సలహాలేంటో తెలుసుకుందాం..

**ఏడెనిమిది గంటల నిద్ర..** నిద్రలేమితో కూడా హార్మోన్ల అసమతుల్యత ఏర్పడుతుంది. కాబట్టి రోజుకి కనీసం 7–8 గంటలు నిద్రపోవడం అలవాటు చేసుకోవాలి. అలాగే హార్మోన్లు సమతుల్యంగా ఉంటే శరీర బరువు కూడా అదుపులో ఉంటుంది. అంతేకాకుండా ఎలాంటి ఆరోగ్య సమస్యలూ దరిచేరవు.

**వ్యాయామం చేయాలి..** హార్మోన్ల అసమతుల్యత ఏర్పడినప్పుడు వాకింగ్, స్విమ్మింగ్.. లాంటి వ్యాయామాలు చేయాలి. ఇలా చేయడం వల్ల కొద్ది కాలంలోనే ఈ సమస్యను దూరం చేయవచ్చు ఎలాంటి వ్యాయామాలు చేయాలన్న విషయంలో నిపుణులను సంప్రదించి నిర్ణయం తీసుకోవాలి.

**ఆహారంలో విషయంలో..** హార్మోన్లను సమతుల్యంగా ఉంచుకోవడానికి.. మన తీసుకునే ఆహారంలో కార్బొహైడ్రేట్లు, కొవ్వులు, ప్రొటీన్లు తగినంత మేర ఉండేలా చూసుకోవాలి. రోజు రెండుమూడు రకాల కూరగాయలు, పండ్లు తీసుకోవాలి. ముఖ్యంగా ఆకుకూరలు.. ఎందుకంటే వీటిలో ఫైబర్ ఎక్కువగా



ఉంటుంది. ఇది రక్తంలోని ఇన్సులిన్ స్థాయిని సమన్వయ పరుస్తుంది. అలాగే ఫైబర్ అధికంగా ఉండే బొప్పాయి యాపిల్, జామ పండ్లను ఎక్కువగా తినాలి.

**కొబ్బరినూనెతో..** హార్మోన్లపై కొబ్బరి నూనె ప్రభావం చాలానే ఉంటుంది. శరీరంలో వివిధ హార్మోన్లు ఉత్పత్తి కావడానికి కొబ్బరి నూనె కూడా ఉపయోగపడుతుంది. అంతేకాదు.. దీన్ని ఆహారంలో భాగంగా తీసుకుంటే బరువు తగ్గే అవకాశం కూడా ఉంటుంది.

**వెజిటబుల్ ఆయిల్స్..** మన శరీరంలో కొవ్వుల పాత్ర చాలానే ఉంది. శరీరంలో హార్మోన్ల ఉత్పత్తికి, వివిధ కనాలు తిరిగి నిర్మితమవడానికి కొవ్వులు ఎంతో ఉపయోడపతాయి. ఈ క్రమంలో వెజిటబుల్ ఆయిల్స్ లో పాలీశ్చాచురేటెడ్ కొవ్వులు అధిక మొత్తంలో ఉంటాయి. కాబట్టి వంటకాల్లో ఈ



నూనెల్ని వాడటం మంచిది.

**కాఫీ..** అలవాటైందనో లే ఇష్టమనో కొందరు పదే పదే కాఫీ తాగుతుంటారు. కానీ కాఫీ ఎక్కువగా తాగకూడదు. ప్రత్యేకించి గర్భవతిగా ఉన్నప్పుడుకాఫీ తాగితే కొన్ని సందర్భాల్లో అది ఆరోగ్యం పైన దుష్ప్రభావం చూపించే ప్రమాదమూ లేకపోలేదు.

**టాక్సిన్స్‌కి దూరంగా..** ఇంట్లో వివిధ వస్తువులను శుభ్రం చేయడానికి ఉపయోగించే రసాయనాలు, క్రిమి సంహారక మందులు, ప్లాస్టిక్ మొదలైన వాటిలో విష పదార్థాలు ఎక్కువగా ఉంటాయి. కాబట్టి సాధ్యమైనంత వరకు ఇలాంటి వాటిని ఉపయోగించకపోవడమే ఉత్తమం.



సంపత్‌మీనా,



సీమా పహుజా..

# సవాళ్ల కేసుల దర్యాప్తులో కీలకపాత్ర ..

ప్రాణాలు రక్షించాల్సిన వైద్యురాలు.. అత్యంత పాశవికంగా బలైంది. నలుగురినీ కాపాడే వారికే రక్షణ లేదని తోటివైద్యుల ఆగ్రహం ఓవైపు. అత్యంత కిరాతకంగా చంపేస్తే.. ఆత్మహత్యగా చిత్రీకరించాలను కోవడం చూసి సామాన్య జనాలు చూపుతున్న కోపం మరోవైపు. ఎక్కడ నిందితులను కాపాడతారోనన్న భయంతో న్యాయం చేయాలంటూ నిరసనలు కొనసాగిస్తున్నారు. దీంతో సర్వోన్నత న్యాయస్థానం దీన్ని సుమోటోగా తీసుకుని కేసును సిబిఐకి అప్పగించింది. అలా దర్యాప్తు బాధ్యతలిప్పుడు ఇద్దరు మహిళల చేతుల్లోకి వెళ్లాయి. వాళ్లే సంపత్‌మీనా, సీమా పహుజా.. ఇంతకీ వీళ్ల ప్రత్యేకతేంటి?

2017,, ఉత్తర్‌ప్రదేశ్‌లోని ఉన్నావ్‌లో 17 ఏళ్ల బాలిక కిడ్నప్‌కి గురైంది. బాధితురాలిపై స్థానిక ఎమ్మెల్యే సహా మరికొందరు అత్యాచారం చేశారు. అదేమన్న ఆమె తండ్రిపై తప్పుడు కేసులు మోపి ఆయన మరణానికి కారణమయ్యారు. వారి కుటుంబాన్నీ ఎన్నో ఇబ్బందులకు గురిచేశారు. అయినా బాధితురాలు న్యాయపోరాటం చేసింది. ఈ కేసు సిబిఐ చేతుల్లోకి వెళ్లాక ప్రధానే నిందితుడికి యావజీవశిక్ష పడింది. ఇంకొకటి హాథ్రాస్ ఘటన. 19 ఏళ్ల దళిత అమ్మాయిని ఉన్నత వరానగనికి చెంఇన నలుగురు సామూహిక అత్యాచారం చేశారు. త్రీవ గాయాలపాలైన ఆ అమ్మాయి రెండు వారాల తరవాత చనిపోయింది. కనీసం అయినవాళ్లని ఆఖరి చూపు కూడా చూసుకోనియకుండా ఆ అమ్మాయిని దహనం చేశారు. ఇదీ అప్పుడు దేశవ్యాప్తంగా ఆగ్రహానికి కారణమైంది. ఇలాంటి ఎన్నో కేసుల్లో నిందితులను జైలుకు పంపడంలో కీలక పాత్ర పోషించారు సిబిఐ ఆఫీసర్లు సంపత్ మీనా, సీమా పహుజా!

**మానవ అక్రమ రవాణాను అడ్డుకుని...** సంపత్ మీనా.. సిబిఐ అడిషనల్ డైరెక్టర్, ఝార్ఖండ్ కేడర్‌కి చెందిన 1994 బ్యాచ్ ఐపిఎస్ ఆఫీసర్. మహిళల ఇబ్బందులు, మానవ హక్కులపై కృషి చేసి గుర్తింపు తెచ్చుకున్నారు. తండ్రి, భరనత ఇద్దరూ ఐపిఎస్ ఆఫీసర్లే. డిప్యూటేషన్ మీద 2017లో సిబిఐలోని వచ్చిన మీనా.. గత ఏడాది ఆగస్టులో సిబిఐ అడిషనల్ డైరెక్టర్‌గా పదోన్నతి పొందారు. ఢిల్లీలో 'ద బ్యూరో ఆఫ్ పోలీస్ రిసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్'లో ఇన్‌స్పెక్టర్ జనరల్‌గా ఉన్నప్పుడు పిల్లల అక్రమ రవాణాను అడ్డుకున్నారు. తప్పిపోయిన పిల్లలను కనిపెట్టి, వారికి పునరావాసం కలినపంచే ఆపరేషన్ ముస్కాన్‌'ను ముందుకు తీసుకెళ్లడమే కాదు. ఝార్ఖండ్‌లో 700 మంది పిల్లలు తిరిగి తల్లిదండ్రులను చేరుకేనేలా చూశారు. రాంచీలో ఎస్ఎస్‌పిగా చేసిన తొలి మహిళా ఐపిఎస్, నక్సల్ ప్రభావిత ప్రాంతాల్లో ఆమె చూపిన





ధైర్యసాహసాలకు పురస్కారాలూ దక్కాయి. ఉన్నావ్ కేసులో కీలకంగా వ్యవహరించి రాష్ట్ర పతి పురస్కారాన్నీ అందుకున్నారు.

**సాంకేతికతతో చెక్ చెప్పేస్తూ...** 2017 హిమాచాల్‌ప్రదేశ్ 'గుడియా' కేసు గురించి విన్నవారెవరికైనా 'సీమా పహుజా' గుర్తొస్తారు. పదోతరగతి అమ్మాయి స్కూలుకి వెళ్లే దారిలో కనిపించకుండా పోయి, రెండ్రోజుల తరవాత శవమై దొరికింది. ఏమాత్రం ఆధారాల్లేని ఈ కేసుని విజయ వంతంగా ఛేధించారు సీమ. దీనికోసం అడ్వాన్స్‌డ్ డిఎన్ఎ టెక్నాలజీని వాడారు. హాథ్రాస్ హత్యాచార కేసులోనూ సైంటిఫిక్ టెక్నాలజీతోనే విజయం సాధించారీమె. జీనియస్ ఆఫీసర్‌గా సీమకి పేరు. సిబిఐలో ఎస్‌పిగా ఉన్న ఈమె 1993లో ఢిల్లీ పోలీసు విభాగంలో సబ్‌ఇన్‌స్పెక్టర్‌గా చేరి ప్రమోషన్లు అందు కున్నారు. డిఎస్‌పి అయ్యాక మాన అక్రమ రవాణా, హత్యలు, మైనర్ బాలికలపై జరిగే నేరాలను అడ్డు కున్నారు. నిజానికి కుటుంబ బాధనయతల రీత్యా సీమ పదవీ వివరణ చేయానుకున్నారు. అప్పటి సిబిఐ డైరెక్టర్ నచ్చజెప్పడంతో ఆగిపోయారు. ఎన్నో కేసుల దర్యాప్తులో కీలకపాత్ర పోషించారు. ఈ క్రమంలో అందుకున్న పురస్కారాలూ బోలెడు. పనిలో కచ్చితత్వం, ఎలాంటి ఒత్తిళ్లకూ తల్గొగకపోవడం వీరితత్వం. అందుకే అత్యుత్తమ అధికారిణులుగా పేరొందిన వీళ్లిద్దరినీ రంగంలోకి దింపారు. 25 మంది ఉన్న బృందాన్ని నడిపిస్తూ మీనా పర్యవేక్షణ బాధ్యతలు తీసుకుంటే.. క్షేత్రస్థాయిలో దర్యాప్తును సీమ పూర్తి చేయనున్నారు.

# ఇలా చేస్తే బూజు పట్టవు !

వర్షాకాలంలో తడిదనం, గాలిలో తేమ ఎక్కువగా ఉంటుంది. దీనివల్ల వంటింటో ఉండే కొన్ని రకాల పదార్థాలు, స్నాక్స్.. వంటివి బూజు పడుతుంటాయి. ఇలా జరగకూడదంటే వాటిని నిల్వ చేసే విషంలో కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలంటున్నారు నిపుణులు. అవేంటో తెలుసుకుందాంరండి.



◆. బయటి నుంచి కొని తెచ్చుకున్న స్నాక్స్ చాలవరకు ప్యాకెట్లలో పిల్వ చేస్తారు. అయితే వీటిని ఒక్కసారి తెరిచాక.. వాటిని అలాగే వదిలేస్తే.. అవి మెత్తగా అయిపోతాయి కొన్ని కొన్ని స్నాక్ ఐటమ్స్ జూజు పడతాయి కదా! కాబట్టి సాక్స్ ఇంట్లో చేసినా, బయటి నుంచి తెచ్చుకున్నా గాలి చొరబడని గాజు జార్లలో నిల్వ చేయడం మంచిది.




◆ వంటింట్లో నీటి వినియోగం ఎక్కువగా ఉండడం, తడిదనం వల్ల ఆ వాతావరణం ఎప్పుడూ తేమగా ఉంటుంది. తద్వారా క్రిములు, ఫంగస్.. వంటివి వృద్ధి చెందే ప్రమాదం ఉంది. కాబట్టి నిల్వ చేసే పదార్థాలు, నితానయవసర సరుకుల్ని తేమ లేని చోట భద్రపరచాలి. అలాగే తేమ చేరకుండా మధ్యమధ్యలో, కప్‌బోర్డ్ మూలల్లో సిలికాజెల్ ప్యాకెట్లను ఉంచాలి.

◆ తేమకు ఉప్పు, చక్కెర.. వంటివి గడ్డ కడతాయి. కాబట్టి ఈ రెండూ కలగలిసిన స్నాక్స్ ని రెండు ఒకచోట నిల్వ చేయకుండా విడివిడిగా భద్రపరచడం వల్ల రుచి కోల్పోకుండా, మెత్తబడకుండా జాగ్రత్త పడచ్చు.

✦. తినగా మిగిలిన చపాతీలు, వేపుళ్లను అల్యూమినియం ఫాయిల్స్‌లో ప్యాక్ చేసి నిల్వ చేయడం వల్ల వాటి రుచి కోల్పోకుండా జాగ్రత్త పడవచ్చు.

✦. గోధుమ పిండి, శెనగపిండి.. వంటివి తేమ తగిలితే పాడవుతాయి. కాబట్టి వాటిని గాలి చొరబడని గాజు సీసాలో భద్రపరచి.. అందులో కొన్ని బీర్యాని అకుల్ని వేయాలి. తద్వారా ఈ ఆకులు ఏమాత్రం తేమ ఉన్నా పీల్చేసు కుంటాయి.

వయసు పెరిగినా అందం తరిగిపోకూడదనే అందరూ కోరుకుంటారు. ఈ క్రమలోనే పలు చికిత్సలు తీసుకోవడంతో పాటు ఇంటి చిట్కాలూ పాటిస్తుంటారు. అయినా కొందరికి చిన్న వయసులోనే ముఖంపై ముడతలు, గీతలు.. వంటివి ఏర్పడు తుంటాయి. ఇలాంటి వృద్ధాప్య ఛాయల్ని దూరం చేయడంలో 'ఫేషియల్ కప్పింగ్' పద్ధతి చక్కగా దోహదం చేస్తుందంటున్నారు సౌందర్య నిపుణులు. బాడీ కప్పింగ్‌ను పోలి ఉన్నా. ఎన్నో విధాలుగా అందాన్ని ద్విగుణీకృతం చేసే ఈ పద్ధతిని పాటించే అమ్మాయిల సంఖ్య క్రమంగా పెరుగుతుందంటున్నారు.



# ఫేషియల్ కిప్పింగ్‌తో నవ యవ్వనంగా !



మరి, ఏంటీ ఫేషియల్ కప్పింగ్? సౌందర్య పోషణలో దీని పాత్రేంటి? తెలుసుకుందాం..

**బాడీ కప్పింగ్..** చాలామందికి తెలిసిన పద్ధతే! శారీరక నొప్పుల్ని దూరం చేసుకునేందుకు చాలామంది ఈ చికిత్స తీసుకుంటారు. ఫేషియల్ కప్పింగ్' కూడా ఇలాంటిదే! కానీ దీని ప్రయోజనాలు వేరుగా ఉంటాయి. చర్మానికి రక్తప్రసరణను పెంచి పునరుత్తేజితం చేసే ఈ సౌందర్య థెరపీతో వృద్ధాప్య ఛాయల్నీ దూరం చేసుకోవచ్చంటున్నారు నిపుణులు. బాడీ కాప్పింగ్‌లో భాగంగా శరీరంపై కప్స్ అమర్చుకున్నప్పుడు మచ్చలు పడే అవకాశం ఎక్కువగా ఉన్నప్పటికీ. ఫేషియల్ కప్పింగ్‌లో ఈ సమస్య ఉండకపోవచ్చంటున్నారు.

✦ కప్పింగ్‌లో మాదిరిగానే ఫేషియల్ కప్పింగ్‌లోనూ సిలికాన్, గ్లాస్ మెటీరియల్‌తో రూపొందించిన వివిధ రకాల కప్స్ ఉపయోగిస్తారు. అయితే ఇవి కాస్తమృదువుగా ఉండడం వల్ల చర్మంపై మచ్చలు పడే అవకాశం చాలా తక్కువంటున్నారు నిపుణులు. ఫేషియల్ కప్పింగ్ కోసం ప్రత్యేకమైన కిట్స్ కూడా మార్కెట్లో దొరుకుతున్నాయి. వాటిని ఉపయోగించి ఫేషియల్ కప్పింగ్ ఎలా చేసుకోవాలో తెలుసుకుందాం.



✦ముందుగా ముఖాన్ని శుభ్రం చేసుకొని కాస్త తేమగా ఉండేలా తుడుచుకోవాలి.

✦ ఇప్పుడుచేతులు, మునివేళ్లతో ముఖంపై కాసేపు మర్దన చేసుకోవాలి. కొన్ని ఫేస్ ఆయిల్/ సీరమ్‌ని కూడా వాడచ్చు. దీనివల్ల కప్ మచ్చలు చర్మంపై పడకుండా జాగ్రత్తపడచ్చు.

✦. గడ్డం వల్ల నుంచి కప్పింగ్ థెరపీ మొదలుపెట్టాలి. గడ్డం వద్ద చిన్న కప్‌ని అమర్చుకోవాలి. కాసేపటి తర్వాత నోటి చుట్టూ అక్కడక్కడా కప్‌ని కొన్ని నిమిషాల చొప్పున అమర్చుకోవాలి. ఇలా ఆపై బుగ్గలు, నుదుటి వరకూ దశల వారీగా కప్‌ను అమర్చుకొని తొలగించుకోవాలి.


✦. బుగ్గలు, నుదురు వంటి విశాలమైన ప్రదేశాల్లో పెద్ద కప్స్ ని కూడా ఉపయోగించచ్చు. ఇలా అవసరమైన ముఖ భాగాల్లో కప్పింగ్ చేసుకోవాలి.

✦. ముందుగా ఫేస్ ఆయిల్/సీరమ్ రాసుకున్న వాళ్లు కప్పింగ్ పూర్తయ్యాక ముఖం శుభ్రం చేసుకొని తడి పొడిగా ఉండేలా తుడుచుకోవాలి. ఆయిల్/సీరమ్ రాసుకోని వారు గోరువెచ్చటి నీటిని ముఖంపై చల్లుకొని తుడుచుకుంటే సరిపోతుంది. దీని వల్ల చర్మ రంధ్రాలు తెరుచుకొని శ్వాసిస్తాయి. ఫలితంగా అందం ఇనుమడిస్తుంది. ✦. ఆపై మీ బ్యూటీ రొటీన్‌ని యథావిధిగా కొనసాగించచ్చు. ఫేషియల్ కప్పింగ్.. సౌందర్య పోషణలో భాగంగా ఉపయోగించే పదార్థాల్ని చర్మం మరింతగా శోషించుకునేలా ప్రేరేపిస్తుంది. అవగాహన ఉన్న వారు ఫేషియల్ కప్పింగ్‌ని ఇంట్లోనే స్వయంగా చేసుకోవచ్చు. లేదంటే నిపుణులు ఎందుకంటే సరైన పద్ధతిలో దీన్ని పాటించినప్పుడు సత్ఫలితాలు పొందవచ్చంటు న్నారు.

# చికెన్ డోనట్స్

సాయంత్రం వేళ చికెన్ డోనట్స్ తింటే బాగుంటుంది కదూ! ఇవి పార్టీ స్టార్టర్స్ కూడా. ఈ డోనట్స్‌ను సులభంగా తయారు చేసే విధానం..

**కావలసినవి :** చికెన్ కీమా–పావుకిలో, వెల్లుల్లి తరగు–చెంచా, బంగాళదుంప–ఒకటి ఉల్లిపాయ ముక్కలు, కొత్తిమీర తరుగు–పావు కప్పు, చొప్పన, క్యారెట్లు–2, చిల్లీ ఫ్లేక్స్, జీలకర్ర పొడి, బ్లాక్ పెప్పర్ పౌడర్–పావు చెంచా చొప్పున, కారం–అర చెంచా, ఉప్పు–తగినంత, మైదా పిండి, బ్రెడ్ పౌడర్–2 టేబుల్ స్పూన్లు చొప్పున, గుడ్డు–ఒకటి, నూనె–వేయించేందుకు సరిపడా.



**తయారీ :** ముందుగా బంగాళదుపంలు ఉడికించాలి. కారెట్లను తురమాలి. చికెన్, వెల్లుల్లి, బ్రెడ్ పొడి, ఉల్లిపాయ మక్కలు, క్యారెట్ తురుము,కారం, చిల్లీ ఫ్లేక్స్, ఉప్పు జీలకర్ర పొడి, బ్లాక్ పెప్పర్‌పొడి, కొత్తిమీరలను బ్లెండర్ జార్‌లోకి తీసుకుని మెత్తని పేస్టుగా చేసుకోండి. ఒక ప్లేట్‌లో నూనె రాసి.. చికెన్ పేస్ట్‌ను వడల ఆకృతిలో చేసి.. 3 గంటలు ఫ్రీజర్‌లో ఉంచండి. ఒక గిన్నెలో గిలకొట్టిన గుడ్డు, మరో గిన్నెలో మైదాపిండిని సిద్ధంగా ఉంచండి. కడాయిలో నూనె వేడి చేయండి. ఫ్రీజ్ చేసిన చికెన్ డోనట్స్‌ను ఒక్కొక్కటిగా ముందు గుడ్డు సొనలో, తరువాత మైదాపిండిలో ముంచి.. ఆపై నూనెలో వేయిండి. మీడియం మంట మీద బంగారు రంగులోకి మారాక తీస్తే.. రుచికరమైన చికెన్ డోనట్స్ రెడీ వడ్డించి ప్రశంసలు

తల్లులకు చిన్న పిల్లలు అమ్మా నేనెక్కడి నుంచి వచ్చాను నీ పొట్టలో ఎందుకు న్నానంటూ అడుగుతారు. ఊహించని ఈ ప్రశ్నలకు ఏం చెప్పాలో అర్థం కాదు. ఈ సందర్భం దాదాపు ప్రతి తల్లికీ ఎదురవుతుంది. ఇబ్బందిగా ఉన్నా వారి వయసుకు తగ్గ సమాధానం చెప్పాల్సిందే అంటున్నారు నిపుణులు. పిల్లలకు తమకెదురయ్యే ప్రతీదీ కొత్తగా, వింతగా కనిపిస్తుంది. సందేహాలెన్నో వస్తుంటాయి. వారడిగే ప్రతి ప్రశ్నకూ సమాధానం తెలిస్తేనే తృప్తి పడతారు. లేదంటే ఆ ప్రశ్నకు మరో ప్రశ్న వారి మెదడులో చేరి అయోమయానికి గురవుతారు. అందుకే ఎప్పటికప్పుడు వారి సందేహాలను తీర్చాల్సిందే. అవి వారి పాఠ్యాంశాలు, కథలు, వాటిలోని పాత్రలు,

# వారికి సమాధానం చెప్పాల్సిందే..



అంతరిక్షం, ఆహారం, ఆటలువంటివి మాత్రమే అయితే ఇబ్బంది లేదు. మరికొంత ముందుకుకెళ్లి వారి పుట్టక గురించి, గర్భధారణ వంటివి ప్రశ్నిస్తే మాత్రం ఇబ్బంది అవుతుంది. ఆ వయసులో వారికి అవసరంలేనివి అడుగుతున్నరని కోప్పడి వాళ్ల నోరు మూయించొచ్చు. అయితే ఆ సందేహం వారి మనసు నుంచి దూరం కాదు. అది పెరిగి పెద్దదవుతుంది.

**ఎలా చెప్పాలంటే...** ఏడెనిమిదేళ్లలోపు చిన్నారులకైతే ఏదైనా కథ రూపంలో సమాధానమివ్వాలి. మరొకసారి మరింత సమాచారం చెబుతానని అక్కడితో సంభాషణను పూర్తిచేయొచ్చు. ఎనిమిదేళ్లు దాటిని ఆడప్లిలకు సమాధానం తప్పనిసరి. కొన్ని విషయాలు అర్థం చేసుకోగలుగుతారు. విసుక్కోకుండా మృదువుగా వారికి కావాల్సినంత మేరకు సమాచారాన్నివ్వొచ్చు. అమ్మ గర్భంలో బిడ్డ ఎదుగుదల గురించి వివరించాలి. మరింత అవగాహన తెచ్చుకొనే వయసైతే ప్రసవం గురించీ వివరించొచ్చు.

**చనిపోవడమంటే చెప్పాలి..** అమ్మమ్మ, నాయినమ్మ, జేజమ్మ ఎందుకు చనిపోయారని, వారెక్కడికి వెళ్లారని కొందరు పిల్లలకు సందేహాలొస్తుంటాయి. పదేళ్లవారికైతే జీవితంలో చివరగా వచ్చేమృతువు గురించి మృదువుగా వివరించాలి. అంతకన్నా చిన్నపిల్లలను దేవుడి దగ్గరకెళ్లాలరని చెప్పి మరిపించొచ్చు. అలానే, అన్నయ్యకన్నా నేనెందుకు భిన్నంగా ఉన్నాననే సందేహం ఆడపిల్లలకొస్తుంది. ప్రతి ఒక్కరి శరీరానికి ప్రత్యేకత ఉందని చెప్పాలి. ఆడపిల్లల్లో ఆయా వయసుకు తగినట్లు శారీరకపరమైన మార్పులెలా వస్తాయో అవగాహన కలిగించాలి. పరిశుభ్రత ప్రాముఖ్యతనూ చెప్పి పాటించేలా చేయాలి. ఇవన్నీ పిల్లల్లో శారీరకంగా ఆరోగ్యాన్నే కాకుండా మానసిక పరిపక్వతనూ పెంచుతాయి.

# ప్రకృతే గురువు

ఆధ్యాత్మికం


హిమాలయమంత **ఉన్నతమైంది,** గంగా జలంలా పవిత్రమైంది హిందూ ధర్మం. అందుకే ఈ ధర్మం యుగయుగాలుగా మనుగడ సాగిస్తూ కొనసాగుతోంది. ఇది వేదాల్లోంచి జనించినందువల్లే ఇంతటి శక్తి కలిగుతుంది.

అందుకే మనదేశాన్ని వేదభూమి, కర్మభూమి, ధర్మభూమి, పుణ్య భూమి అంటూ వర్ణించారు. సమైక్యంగా,ప్రేమభావంతో జీవించమని ఉపదేశిస్తున్నాయి వేదాలు. కుటుంబంలోనూ ఒకరితో ఒకరు ఎలా ప్రవర్తించాలో బోధిస్తాయి. తండ్రిని అనుకరించాలని, తల్లి మనసును నొప్పించకూడదని, భార్యాభర్తలు పరస్పర అవగాహనతో ఉండాలని తెలియజేస్తున్నాయి. తోడపుట్టినవాళ్లు కలహించుకో కూడదని పేర్కొంది అథర్వణవేదం. కుటుంబమే కాదు, సమాజశ్రేయస్సూ ముఖ్యమని, సకల ప్రాణికోటీ ఐక్యమత్యంగా ఉండాలని బోధిస్తుంది రుగ్వేదంలోని సంవన సూక్తం. సంవన అంటే జయించడం అనే అర్థముంది. అంటే అవసరమైనవి సాధించుకునేలా ప్రేరేపిస్తుంది. ఇలా వేద ఆధారితమైన హిందూధర్మం 'సర్వేజనాః సుఖినో భవంతు' అంటూ సర్వ జనావళి సుఖంగా ఉండాలని ఆకాంక్షిస్తుంది. ప్రకృతిలో అణువణువునా పరమాత్మను దర్శిస్తుంది. ప్రకృతినే గురువుగా భావిస్తుంది. పకృతి నుంచే పాఠాలు నేర్చుకోమంటుంది.



తులసిమొక్కకి పవిత్ర స్థానం ఇచ్చింది హిందూధర్మం. సర్వతీర్థాలను, దేవతలను కలిగున్న తులసిని తులసీమాత కీర్తించింది. హిందూధర్మం ప్రవచించే సూత్రాలన్నింటిలో ఆధ్మాత్మికత ఇమిడి ఉంటుంది. మన ఆచారాలు భక్తిని ప్రేరేపించడమే కాదు, ప్రశాంతతనిచ్చి, అభ్యున్నతి దిశగా నడిపిస్తాయి.

# సేవలో మహిళలు ముందు !



విపత్కర పరిస్థితులు తలెత్తినప్పుడు సేవ చేయడానికి ముందుండేది ఆడవాళ్లే. సామాజిక కార్యకర్తలుగా, హెల్త్‌కేర్ వర్కర్లుగా పనిచేసే వాళ్లలో 70 శాతం మంది మహిళలూ, అమ్మాయిలేనట. అయితే, 50 శాతం మహిళలకు కృషికి తగ్గ గుర్తింపు, ఫలితం అందడం లేదట. ఏది ఏమైనా.. అమ్మ ప్రేమను కుటుంబానికే కాదు, సమాజానికి అందించడంలోనూ మనకు మనమే సాటి!

# 'సరిపోదా శనివారం' ఎంజాయ్ చేస్తారు: నాని

నేచురల్ స్టార్ నాని క్రియేటివ్ డైరెక్టర్ వివేక్ ఆత్రేయ మోస్ట్ అవైటెడ్ పాన్ ఇండియా ఫిల్మ్ 'సరిపోదా శనివారం'. ప్రియాంక అరుల్‌మోహన్ హీరోయిన్‌గా నటిసునతనన ఈ మూవీలో ఎస్‌జె సూర్య పవర్‌ఫుల్ రోల్ ప్లే చేసునతనానననరు. ఈ చినరతాన్ని డివివి ఎంటర్టైన్‌మెంట్ బ్యానర్‌పై డివివి దానయ్య కళ్యాణ్ దాసరి హై బడ్జెట్, భారీ కాన్వాస్‌తో నిర్మిస్తున్నారు. ఈ అడ్రినలిన్ ఫిల్డ్ యాక్షన్ అడ్వెంచర్ ఇపనపటికే ప్రతి ప్రమోషన్ కంటెంట్‌తో హ్యూజ్ బజ్ క్రియేట్ చేసింది. ఆగస్టు 29న తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం, హిందీ భాషల్లో గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ నేపథనయంలో నేచురల్ స్టార్ నాని విలేకరుల సమావేశంలో 'సరిపోదా శనివారం' విశేషాలని పంచుకున్నారు.

**'సరిపోదా శనివారం'లో మీకు ఎక్సయిట్ చేసిన పాయింట్?**

ట్రైలర్‌లో ఏదైతే చూపించామో అది నాకు బాగా ఎక్సయిట్ చేసింది. దాని నెరేటివ్ ఎలా ఉంటుందనే మీరు సినిమాలో చూడాలి. ఐడియాని ట్రైలర్‌లో చెప్పాం. ఆ ఐడియాని ఎలా ఎగ్జిక్యూటివ్ చేసామనేది తెలియాలంటే సినిమా చూడాలి.

**సరిపోదా శనివారం'లో మీకు ఛాలెజింగ్‌గా అనిపించిన పార్ట్ ఏమిటి?**

ఛాలెజింగ్ అంటూ ఏమీ లేదు. చాలా రిఫ్రెషింగ్‌గా అనిపించింది. జనరల్‌గా నా సినిమాలన్నిటిలో తెలియని ఒక బరువును



మోస్తుంటాను. అది ఈసారి ఎస్జే సూర్యమీద, వివేక్‌మీద వుంది. నేను కొంచెం బ్యాక్‌సీట్ తీసుకున్నాను.

**జేక్స్ బిజోయ్ మ్యూజిక్ గురించి?**

'సరిపోదా శనివారం' చాలా రేసీ ఫిలిం. నెగేటివ్ కూడా రేసీగా వుంటుంది. సినిమా పరిగెడుతుంటుంది. ఇలాంటి పరిగెడుతున్న సినిమాకి ఏం స్కోర్ చేస్తాడనే ఒక క్యురియాసిటీని వుండేది. నిన్న వెళ్లి ఆర్‌ఆర్ చూశా. బేసిగ్గా సినిమాల్లో హీరోకి ఇంట్రోసాంగ్ వుంటుంది. తర్వాత మేలోడీలు, ఎమోషనల్ సాంగ్స్ వస్తాయి.

**సినిమాకి ఎలాంటి ఇబ్బంది రాకుండా చూసుకున్నారని నిర్మాత దానయ్య చెప్పారు?**

నా ప్రతి సినిమాకి ఇలానే చేస్తానండి. నా డైరెక్టర్‌కి ఒక అసిస్టెంట్ డైరెక్టర్‌లా పనిచేసానతను. నా నిర్మాతలందరూ హ్యాపీగా వుండాలని కోరుకుంటాను. సినిమా రిలీజైన తర్వాత అందరూ హ్యాపీగా వున్నారని తెలిస్తేనే సక్సెస్ అని ఫీలౌతాను.

**ఇందులో యాక్షన్ పార్ట్ ఛాలెజింగ్‌గా అనిపించిందా?**

ఇందులో 20 పర్సెంట్ యాక్షన్, 80 పెర్సెంట్ యాక్షన్ మూడ్ వుంటుంది. ఇందులో యాక్షన్‌మూడ్‌ని ఆడియన్స్ చాలా ఎంజాయ్ చేస్తారు.

**దసరా తర్వాత ఇతర రాష్ట్రాల్లో కూడా రిలీజ్ చేస్తున్నారు కదా..అపనపటికి ఇప్పటికి రెస్పాన్స్ ఎలా వుంది?**

నిజంగా అంత ప్రేమని నేను ఊహించలేదు. వేరే రాష్ట్రాలలో ఈవెంట్‌కి వస్తున్న జనాలని చూస్తుంటే ఇలా ఎలా వస్తున్నారని సర్‌ప్రైజింగ్‌గా అనిపిస్తుంది. సినిమా సినిమాకి చాలా ఆదరణ పెరుగుతోంది. ఇది బాధ్యతని మరింత పెంచుతోంది.

**మీ జర్నీలో మోస్ మెమరబుల్ మూమెంట్?**

పర్సనల్ లైఫ్‌లో అయితే జున్ను బర్త్‌డే. సినిమాల విషయానికి వస్తే మారుతూ వుంటుంది. దసరా సినిమాని సుదర్శన్‌లో చూసినప్పుడు చాలా మెబరబుల్‌గా అనిపించింది. ఈ సినిమాతో మరో ఫ్రెష్ మెమరీ రాబోతుంది.

# 'కన్నప్ప' ఫస్ట్‌లుక్ విడుదల



కృష్ణాష్టమి సందర్భంగా 'కన్నప్ప' నుంచి అవ్రామ్ మంచు ఫస్ట్ లుక్‌ను విడుదల చేసిన మోహన్‌బాబు విష్ణుమంచు డ్రీమ్ ప్రాజెక్ట్‌గా 'కన్నప్ప' చిత్రం రాబోతోంది. ఇప్పటికే కన్నప్ప మీద భారీ అంచనాలు నెలకొన్నాయి. టీజర్‌తో ఒక్కసారిగా కన్నప్ప టీం హైప్ పెరిగింది. ప్రతీ సోమవారం కన్నప్ప నుంచి ఒక్కో పాత్రను రివీల్ చేస్తూ ఇస్తున్న అప్డేట్ అందరినీ ఆకట్టుకుంటున్నాయి. ఈ క్రమంలో కృష్ణాష్టమి సందర్భంగా సోమవారంనాడు స్పెషల్ క్యారెక్టర్‌ను పోషించిన మంచువారి మూడో తరం నుంచి అవ్రామ్ భక్త మంచు లుక్‌ను రిలీజ్ చేశారు. విష్ణు మంచు తనయుడు అవ్రామ్ భక్త మంచు కన్నప్ప సినిమాతో తెరపైకి ఎంట్రీ ఇస్తున్నారు. కన్నప్పలో అవ్రామ్ క్యారెక్టర్‌కు సంబంధించిన పోస్టర్‌ను డా॥ మంచు మోహనబాబు రిలీజ్ చేశారు.

ఇక ఈ పోస్టర్‌లో అవ్రామ్ ఎంతో పవర్‌ఫుల్‌గా కనిపిస్తున్నారు. పోస్టర్ బ్యాక్ గ్రౌండ్‌లో కాళీమాత విగ్రహం డిజైన్ కూడా అదిరిపోయింది. తిన్నడు బాల్యానికి సంబంధించిన లుక్‌లో అవ్రామ్ కనిపించబోతున్నాడు. విష్ణుమంచు టైటిల్ రోల్‌లో కనిపించనున్న కన్నప్ప అత్యంత ప్రతిష్టాత్మక ప్రాజెక్టుగా రాబోతోంది. అవా ఎంటర్టైన్‌మెంట్స్, 24 ఫ్రేమ్స్ ఫ్యాక్టరీ బ్యానర్లపై మోహన్‌బాబు నిర్మిస్తున్న ఈ చిత్రానికి ముఖేష్‌కుమార్ సింగ్ దర్శకత్వం వహించారు. డిసెంబరులో ఈ సినిమా పాన్ ఇండియా వైడ్‌గా విడుదల కానుంది.

# మెగాస్టార్ అభిమానికి సత్కారం



అభిమాని ఈశ్వరయ్య కుటుంబాన్ని సత్కరించిన మెగాస్టార్ చిరంజీవి ఆగస్ట్ 22న మెగాస్టార్ చిరంజీవి పుట్టినరోజు. ఈ సందర్భంగా ఈశ్వరయ్య అనే అభిమాని తిరుపతి నుండి తిరుమల కొండ వరకు పొర్లు దండాలు చేస్తూ వెళ్లి తన అభిమానాన్ని చాటుకున్న సంగతి అందరికీ తెలిసిందే. ఈ విషయం తెలియగానే చిరంజీవి, ఈశ్వరయ్యను, ఆయన కుటుంబ సభ్యులను హైదరాబాద్‌లోని తన ఇంటికి ప్రత్యేకంగా పిలిపించుకుని మాట్లాడారు. వారి కుటుంబానికి పట్టుబట్టలు పెట్టి సత్కరించటం విశేషం. ఈసందర్భంగా ఈశ్వరయ్య కుటుంబానికి అండగా ఉంటానని మెగాస్టార్ హామీనిచ్చారు. సోమవారం మెగాస్టార్ చిరంజీవి అయ్యప్ప మాలను ధరించారు. ప్రతీ ఏటా అయ్యప్ప మాలను ధరించే ఆయన ఈ ఏడాది కూడా మాలను ధరించారు. మాలధారణలోనూ ఈశ్వరయ్య కుటుంబంతో చిరంజీవి కలిసి మాట్లాడారు. సాధారణంగా చిరంజీవి తన హార్డ్ కోర్ అభిమానులకు ఎప్పుడూ అండగా నిలుస్తుంటారు. చాలాసందర్భాల్లో ఇది నిరూపణ అయ్యింది. ఇప్పుడు ఈశ్వరయ్య గురించి తెలియగానే మరోసారి మెగాస్టార్ చిరంజీవి ఆయన్ని, ఆయన కుటుంబాన్ని ప్రత్యేకంగా కలుసుకున్నారు. గతంలో ఈశ్వరయ్య తిరుపతి నుంచి మెగాస్టార్ ఇంటివరకు సైకిల్ యాత్రను నిర్వహించారు. అదేవిధంగా తమ్ముడి పవన్‌కళ్యాణ్ పుట్టినరోజుకు, జనసేన గెలుపుకు పొర్లుదండాలు చేయటం విశేషం.




# తల్లిమనసుకు అద్దంపట్టే చిత్రం



'ముత్యాల మూవీ మేకర్స్ పతాకంపై ప్రముఖ దర్శకుడు ముత్యాల సుబ్బయ్య సమర్పణలో ఆయన తనయుడు ముత్యాల అనంత కిషోర్ నిర్మాతగా తొలిసారి సినీ రంగంలోకి అడుగుపెట్టి నిర్మిస్తున్న చిత్రం 'తల్లిమనసు'. రుచిత మహాలక్ష్మి, కమల్ కామరాజు, సాత్విక్, సాహిత్య ప్రధాన పాత్రధారులు. పలువురు ప్రముఖ దర్శకుల వద్ద దర్శకత్వ శాఖలో విశేష అనుభవం గడించిన వి. శ్రీనివాస్(సిప్పీ) దర్శకుడిగా పరిచయమవుతున్నారు. కొద్ది రోజుల క్రితం ఈ చిత్రం షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. హైదరాబాద్, బిహెచ్‌ఈఎల్‌లో హీరోయిన్ ఇంటికి సంబంధించిన సన్నివేశాల్ని చిత్రీకరించారు. ఇందులో భాగంగా రచిత మహాలక్ష్మి, సాత్విక్, సాత్విక్, సాహిత్య, దేవీప్రసాద్, శుభలేఖ సుధాకర్‌లపై చాలా కీలక సన్నివేశాలను చిత్రీకరించారు. ముత్యాల సుబ్బయ్య మాట్లాడుతూ "30 శాతం షూటింగ్ పూర్తయిందని, సింగిల్ షెడ్యూల్‌లో షూటింగ్ పూర్తి చేస్తామని" చెప్పారు. చిత్ర సమర్పకులు ముత్యాల సుబ్బయ్య మాట్లాడుతూ "వాస్తవిక కుటుంబ అంశాలకు దగ్గరగా తల్లిమనసుకు అద్దం పట్టే చిత్రమిదని అన్నారు. దర్శకుడు వి.శ్రీనివాస్(సిప్పీ) మాట్లాడుతూ "ఓ మధ్య తరగతి తల్లి చుట్టూ తిరిగే చక్కటి కుటుంబ కథా చిత్రమిది. ఆమె మనోవేదన, సంఘర్షణను ఇందులో ఆవిష్కరిస్తున్నాం" అని చెప్పారు. ఈ చిత్రంలోని ఇతర ముఖ్య పాత్రలలో రఘుబాబు, శుభలేఖ సుధాకర్, సాహిత్య, వైష్ణవి, దేవీప్రసాద్, ఆదర్శ్ బాలకృష్ణ, శాంతకుమార్, గౌతంరాజు, దేవిశ్రీ, జబర్దస్త్ ఫణి తదితరులు నటిస్తున్నారు. ఈ చిత్రానికి మూల కథ, శరవణన్, కథా విస్తరణ, ముత్యాల సుబ్బయ్య, మరుధూరి రాజా, మాటలు: నివాస్, పాటలు: భువనచంద్ర; సంగీతం: కోటి, డి.ఓ.పి: ఎన్.సుధాకర్ రెడ్డి, ఎడిటింగ్, నాగిరెడ్డి, ఆర్ట్: వెంకటేశ్వరరావు; సమర్పణ: ముత్యాల సుబ్బయ్య: నిర్మాత: ముత్యాల అనంత కిషోర్; స్క్రీన్‌ప్లే, దర్శకత్వం: వి.శ్రీనివాస్(సిప్పీ).

# శివకార్తికేయన్ ద్విభాషా యాక్షన్ చిత్రం

ప్రిన్స్ శివకార్తికేయన్ ద్విభాషా యాక్షన్ చిత్రం అమరన్. ఈ సినిమాకు రాజ్‌కుమార్ పెరియసామి రచన, దర్శకత్వం వహించారు. ఉలగనాయగన్ కమన్‌హాసన్, ఆర్.మహేంద్రన్, సోనిపిక్చర్స్ ఇంటర్నేషనల్ ప్రొడక్షన్స్, గాడ్ బ్లెస్ ఎంటర్‌టైన్‌మెంట్‌తో కలిసి నిర్మిస్తున్నారు. ఈ దీపావళి అక్టోబర్ 31న చిత్రం థియేటర్‌లలో విడుదలకు సిద్ధంగా ఉంది. కాగా, హీరో నితిన్ తండ్రి సుధాకర్ రెడ్డి, అతని సోదరి నిఖితారెడ్డి ఈ సినిమా ఏపీ, టీఎస్‌ల థియేట్రికల్ హక్కులను సొంతం చేసుకున్నారు. తెలుగు రాష్ట్రాల్లో శ్రేష్ట్ మూవీస్ బ్యానర్ ద్వారా ఈ చిత్రాన్ని విడుదల చేయనున్నారు. సెన్సేషనల్ హిట్ విక్రమ్ తర్వాత కమల్ హాసన్ ప్రొడక్షన్ హౌస్‌తో శ్రేష్ట్ మూవీస్‌కి ఇది రెండవ చిత్రం కావడం విశేషం. విక్రమ్ చిత్రం సమయంలో చేసిన ప్రమోషన్లు, భారీ విడుదల కోసం సుధాకర్ రెడ్డి చేసిన ప్రయత్నానికి కమల్ హాసన్ తన సంతృప్తిని వ్యక్తం చేశారు. శ్రేష్ట్ మూవీస్ ఇక్కడ విడుదల చేయడంతో తన చిత్రం అమరన్ మరింతగా విజయపథంలోకి వెళ్లనున్నదనే నమ్మకాన్ని కమల్ హాసన్ వ్యక్తం చేశారు. భారీ బడ్జెట్‌తో తెరకెక్కుతున్న అమరన్‌లో శివకార్తికేయన్ మునుపు ఎన్నడూ చూడని సరి కొత్త గెటప్‌లో కనిపించనున్నారు. ఆయన సరసన సాయి పల్లవి కథానాయికగా నటిస్తోంది. అగ్రశ్రేణి సాంకేతిక బృందంలో సంగీత దర్శకుడు జి.వి.ప్రకాష్, ప్రొడక్షన్ డిజైనర్ రాజీవ్, సినిమాగ్రాఫర్ సిహెచ్ సాయి, ఎడిటర్ ఆర్.కలైవాసన్ మరియు యాక్షన్ డైరెక్టర్లు అన్బరివ్ మాస్టర్స్‌తో పాటు స్టీఫన్ రిక్టర్ ఉన్నారు. ఈ చిత్రం "ఇండియాస్ మోస్ట్" అనే పుస్తకంలోని "మేజర్ వరదరాజన్" కథ ఆధారంగా రూపొందించబడింది.




# బాక్సాఫీస్ చేరువలో 'తంగలాన్'

చియాన్ విక్రమ్ హీరోగా నటించిన భారీ పీరియాడిక్ యాక్షన్ డ్రామా 'తంగలాన్' ఇటీవల ప్రేక్షకుల ముందుకొచ్చి ఘన విజయం సాధించింది. చియాన్ విక్రమ్ కెరీర్‌లో 26 కోట్ల రూపాయల బిగ్గెస్ట్ ఓపెనింగ్ డే కలెక్షన్స్ అందుకుంది. కొత్త మూవీస్ రిలీజ్ అవుతున్నా 'తంగలాన్' సినిమా సెకండ్ వీక్‌లో తమిళనాడు, ఏపీ, తెలంగాణ అంతటా స్ట్రాంగ్ హోల్డ్‌తో బాక్సాఫీస్ వద్ద దూసుకెళ్తోంది. ఈ సినిమా తాజాగా 100 కోట్ల రూపాయల కలెక్షన్స్ మార్క్‌కు రీచ్ కానుంది. ఈ నెల 30న నార్త్‌లో 'తంగలాన్' రిలీజ్‌కు సిద్ధమవుతోంది. రెండో వారంలో తంగలాన్ సినిమాకు తెలంగాణ, ఏపీలో అదనంగా 141 థియేటర్స్ పెరిగాయి. తంగలాన్ చిత్రాన్ని దర్శకుడు పా రంజిత్ రూపొందించగా, నీలమ్ ప్రొడక్షన్స్‌తో కలిసి స్టూడియో గ్రీన్ ఫిలింస్ బ్యానర్‌పై ప్రముఖ నిర్మాత కేఈ జ్ఞానవేల్ రాజా నిర్మించారు. పార్వతీ తిరువోతు, మాళవిక మోహనన్ హీరోయిన్లుగా నటించారు. 'తంగలాన్' సినిమా భారీ నిర్మాణ విలువలు, చియాన్ విక్రమ్ అద్భుత నటనతో ప్రేక్షకులకు సరికొత్త అనుభూతిని కలిగిస్తోంది. చియాన్ విక్రమ్, మాళవిక మోహనన్, పార్వతీ తిరువోతు, పశుపతి, హరికృష్ణన్, అన్బుదురై మొదలైనవారు నటిస్తున్నారీ సినిమాలో.



# 'క్యూజి' కొటేషన్ గ్యాంగ్ మూవీ గ్రాండ్ లాంచ్

జాకీష్రాఫ్, ప్రియమణి, సన్నీలియోన్, సారా అర్జున్ ప్రధాన పాత్రల్లో నటించిన మూవీ 'క్యూజీ గ్యాంగ్ వార్'. ఎన్టీఆర్ శ్రీను సమర్పణలో వస్తున్న ఈ మూవీకి సంబంధించి తెలుగు వరల్డ్ వైడ్ రిలీజ్ హక్కులను రుషికేశ్వర్ ఫిల్మ్స్ బ్యానర్ కింద నిర్మాత వేణుగోపాల్ సొంతం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఈ సినిమాకు సంబంధించిన ట్రైలర్ లాంచ్ ఈవెంట్ ఘనంగా జరిగింది. ఈ ఈవెంట్‌లో ముఖ్య అతిథులుగా టి.ప్రసన్నకుమార్, దామోదర్, శ్రీను, శివనాగు, నిర్మాత వేణుగోపాల్, ఎన్టీఆర్ శ్రీను మొదలైనవారు పాల్గొన్నారు. ఈ నెల 30న ఈ సినిమాని ఐదు భాషల్లో విడుదల చేయడానికి సిద్ధమయ్యారు. ఈ సందర్భంగా నిర్మాత వేణుగోపాల్ "అడగగానే ఈవెంట్‌కి వచ్చి మమ్మల్ని సపోర్ట్ చేశారు. ప్రసన్నకుమార్, దామోదర్ ప్రసాద్‌గార్లకు ప్రత్యేక కృతజ్ఞతలు" అన్నారు. ఎన్టీఆర్ ప్రెజెంట్స్ ఎన్టీఆర్ శ్రీను మాట్లాడుతూ "నాకు గురువు, దైవం లాంటి వ్యక్తి ప్రసన్న కుమార్. ఆయన దగ్గర ఎన్నో విషయాలు నేర్చుకున్నాను. వివేక్ కుమార్, కన్నన్ బాలా గార్ల దగ్గ 15 సంవత్సరాలు దర్శకత్వం శాఖలో పని చేశాను. ఈ సినిమా పెద్ద విజయం సాధిస్తుందని ఆశిస్తున్నాను" అన్నారు. టి.ప్రసన్న కుమార్ మాట్లాడుతూ "జాకీష్రాఫ్, సన్నీలియోన్, ప్రియమణి లాంటి పెద్ద స్టార్స్‌ని పెట్టుకుని ఇప్పుడు కమర్షియల్ సినిమాకి ఏం కావాలో అలాంటి ఎలిమెంట్స్‌తో ఈ సినిమాని నిర్మించారు. శివపుత్రుడు లాంటి సినిమాకు దర్శకత్వం వహించిన బాలా దగనగర అసిస్టెంట్‌గా చేసిన వివేక్ కుమార్ కన్నన్ దర్శకత్వంలో ఈ సినిమా రాబోతుంది. ప్రేక్షకులందరికీ నచ్చుతుందని ఆశిస్తున్నాను" అన్నారు. దామోదర్ ప్రసాద్ మాట్లాడుతూ "క్యూజి ట్రైలర్ పెద్ద షాక్ ఇచ్చింది. ట్రైలర్ చాలా బాగుంది. ఈ సినిమా పెద్ద విజయం సాధించి, బాగా డబ్బులు తెచ్చిపెట్టాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను" అన్నారు. ఈ చిత్రంలో జాకీష్రాఫ్, ప్రియమణి, సన్నీలియోన్, సారా అర్జున్ తదితరులు నటిస్తున్నారు.



# బెంగాల్‌లో మళ్లీ పెల్లుబికిన ఆందోళనలు

## హత్యాచార ఘటనపై విద్యార్థుల నిరసన వెల్లువ: కోలకతాలో బారికేడ్లను బద్దలుకొట్టి దూసుకు వెళ్లిన ఆందోళన కారులు



**కోల్‌కతా, ఆగస్టు 27:** పశ్చిమబెంగాల్‌లో జూనియర్ వైద్యురాలిపై జరిగిన హత్యాచార ఘటన రాష్ట్ర ప్రభుత్వాన్ని ఉక్కిరిబిక్కిరి చేస్తోంది. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి మమతా బెనర్జీ రాజీనామా చేయాలంటూ విద్యార్థి సంఘం పశ్చిమ బంగా ఛారనరత సమాజ్ మంగళవారం నిరసన చేపట్టింది. నబన్నా అభియాన్ పేరుతో హౌవ్‌డా నుంచి విద్యార్థులు ర్యాలీని ప్రారంభించారు. అయితే వీరిని పోలీసులు అడ్డుకోవడంతో హౌవ్‌డాలోని సంతర్‌గాచి వద్ద ఉద్రిక్త వాతావరణం నెలకొంది. మార్చ్‌లో పాల్గొన్న ఆందోళనకారులు బారికేడ్లను బద్దలు కొట్టేందుకు ప్రయత్నించారు. కొన్నింటిని లాగి పడేశారు. పోలీసులపైకి రాళ్లు రువ్వారు. దీంతో పోలీసులు వీరిపై బాష్పవాయువు ప్రయోగించారు. లాఠీఛార్జి చేసి గాల్లోకి కాల్పులు జరిపారు. ప్రస్తుతం అక్కడ ఉద్రిక్తతలు కొనసాగుతున్నాయి. ఈ ర్యాలీ నేపథ్యంలో సిఎం మమతా నివాసం వద్ద భద్రతను కట్టుదిట్టం చేశారు. ఆందోళన నిర్వహించేందుకు అనుమతి కోరుతూ ఎలాంటి అభ్యర్థన రాలేదని పోలీసులు తెలిపారు. అలాగే ఈ మార్చ్ జరిగే సమయంలో హింసకు పాల్పడేందుకు కుట్ర పన్నారని ఆరోపిస్తూ నలుగురు విద్యార్థులను అరెస్టు చేశారు. ఆ విషయాన్ని ఎక్స్ వేదికగా వెల్లడించారు. ఆ విద్యార్థులు అర్ధరాత్రి సమయంలో అదృశ్యమ య్యారని బిజెపి నేత సువేందు అధికారి ఆరోపించారు. విద్యార్థులు మిస్ అయ్యారంటూ కొందరు రాజకీయ నేతలు తప్పుడు ప్రచారానికి పాల్పడుతున్నారని బెంగాల్ పోలీసులు ఎక్స్ వేదికగా స్పందించారు. ఎవరూ అదృశ్యం కాలేదన్నది నిజమని తెలిపారు. దీనికిసువేంద్ బదులిస్తూ ఆ విద్యార్థుల కుటుంబాలు హైకో ర్టును ఆశ్రయించాయి. మమతా పోలీస్ కోర్టులో కలుద్దాం అంటూ పోస్టు పెట్టారు. ఈ ఆందోళన నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా కోల్‌కతా పోలీసు విభాగం 6 వేల మందిని మోహరించింది. అలాగే ఈ పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించేందుకు 26 జిల్లాల కలెక్టర్లకు బాధ్యతలు అప్పగించింది. హేస్టింగ్స్‌లోని ఫోర్ట్ విలియం గేట్లకు సివిక్ వాలంటీర్లు గ్రీజ్ పూసిన దృశ్యాలు మీడియాలో వెలుగులోకి వచ్చాయి. నిరసనకారుల్ని అడ్డుకు నేందుకు అధికారులు ఈ విధంగా చేశారు. ఈ మార్చ్ నేపథ్యంలో ప్రజాజీవితానికి ఎలాంటి ఇబ్బంది లేకుండా ప్రభుత్వం ముందు జాగ్రత్త చర్యలు చేపట్టింది. పాఠశాలలకు సెలవులు ప్రకటించింది. నబన్నా ర్యాలీ బిజెపి, ఆర్ఎస్ఎస్ ప్రేరేపితమని వామపక్ష నాయకురాలు బృందాకారత్ తీవ్ర విమర్శలు చేశారు.

# బెంగాల్ రాజకీయాలను కుదిపేస్తున్న 'హత్యాచారం'

**కోల్‌కతా, ఆగస్టు 27:** దేశవ్యాప్తంగా సంచలనం సృష్టిస్తోన్న జూనియర్ వైద్యురాలిపై హత్యాచార ఘటన పశ్చిమబెంగాల్ రాజకీయాలను కుదిపేస్తోంది. ఈ ఘటనలోనిందితుడికి కఠిన శిక్ష పడాలంటూ గత కొంతకాలంగా వైద్య విద్యార్థులు, పలు విద్యార్థి సంఘాలు ఆందోళనలు చేస్తోన్న సంగతి తెలిసిందే. తాజాగా మంగళవారం మరోసారి తీవ్ర నిరసనలు చోటు చేసుకున్నాయి. అయితే, ఈ ఆందోళనలకు నాయకత్వం వహిస్తోంది పశ్చిమబంగ ఛాత్ర సమాజ్ అనే ఓ కొత్త స్టూడెంట్ యూనియన్. దీంతో ఈ పేరు ఇప్పుడు మార్మోగుతోంది. పశ్చిమబంగ ఛాత్ర సమాజ్ అనేది రికార్డుల్లో నమోదు కాని విద్యార్థి సంఘం. గత కొన్ని వారాల కింద తెరపైకి వచ్చింది. రవీంద్ర భారతి యూనివర్సిటీ మాస్టర్స్ విద్యార్థి ప్రబీర్ దాస్, కల్యాణి యూనివర్సిటీకి చెందిన శుభాంకర్ హల్దార్, రవీంద్ర ముక్త యూనివర్సిటీ విద్యార్థి సయన్ లాహిరి కలిసి నబన్నా అభియాన్ పేరుతో ఆందోళనలకు నేతృత్వం వహిస్తున్నారు. ఎలాంటి రాజకీయ పార్టీతో తమకు సంబంధం లేదని, కేవలం న్యాయం కోసం మాత్రమే తాము ఈ ఆందోళనకు పిలుపునిచ్చామని నిర్వాహకులు అంటున్నారు. ఈ సందర్భంగా మూడు డిమాండ్లను వినిపించారు. బాధితురాలికి న్యాయం జరగాలని, నిందితుడికి మరణశిక్ష విధించాలని, సిఎం మమతా బెనర్జీ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ముఖ్య విషయం ఏమిటంటే హత్యాచార ఘటనను నిరసిస్తూ ఆందోళన చేస్తున్న జూనియర్ వైద్యులు నబన్నా మార్చ్‌కు దూరంగా ఉండటం గమనార్హం. ఛాత్ర సమాజ్‌తో తమకు ఎలాంటి సంబంధం లేదని ప్రకటించిన జూనియర్ వైద్యులు బుధవారం కోల్‌కతాలో ర్యాలీకి పిలుపునిచ్చారు. మరోవైపు ఈ విద్యార్థి సంఘం ఆందోళనలకు బిజెపి వెలుపలి మద్దతు ఇవ్వగా వామపక్షాలు దూరంగా ఉన్నాయి. ఇతర విద్యార్థి సంఘాలు కూడా వీరికి ఎలాంటి మద్దతు ప్రకటించలేదు. ఛాత్ర సమాజ్ ఆందోళన నేపథ్యంలో బెంగాల్ ప్రభుత్వం అప్రమత్తమైంది. ర్యాలీకి ముందుగానే భద్రతను కట్టుదిట్టం చేసింది. ఈ మార్చ్‌కు ఎలాంటి అనుమతి లేదని చెబుతున్న పోలీసులు 6 వేల మందితో పటిష్ట భద్రతను ఏర్పాటు చేశారు. అయినప్పటికీ ఛాత్ర సమాజ్ ఆందోళనకు దిగింది.

ఈ మధ్యాహ్నం హౌవ్‌డా వంతెన వద్ద పోలీసులు ఏర్పాటు చేసిన బారికేడ్లను తొలగించేందుకు నిరసనకారులు యత్నించారు. పోలీసులపైకి రాళ్లు రువ్వారు. దీంతో పోలీసులు వారిని అడ్డుకున్నారు. లాఠీఛార్జి చేసి, భాష్పవాయువు ప్రయోగించి ఆందోళనకారులను చెదరగొడుతున్నారు. ఈ క్రమంలోనే ఉద్రిక్త వాతావరణం నెలకొంది.



# బిఎస్పీ జాతీయ అధ్యక్షురాలిగా మాయావతి ఏకగ్రీవం

**లక్నో, ఆగస్టు 27:** బహుజన్‌సమాజ్ పార్టీ జాతీయ అధ్యక్షుడుగా మామావతి ఏకగ్రీవంగా మళ్లీ ఎన్నికయ్యారు. బిఎస్‌పి కేంద్ర కార్యనిర్వాహక కమిటీ ప్రత్యేక సమావేశంలో ఈనిర్ణయం జరిగిందని పార్టీ నేతలు తెలిపారు. సీనియర్ జాతీయ కమిటీ సభ్యులు, రాష్ట్రపార్టీయూనిట్లు, పార్టీప్రతినిధులు మాయావతిని ఏకగ్రీవంగా ఎన్నుకుంటూ దేశవ్యాప్తంగా తమతమ ఏకాభిప్రాయాన్ని తెలిపారని పార్టీ ప్రకటన విడుదల చేసింది. 68ఏళ్ల మాయావతి ఉత్తర ప్రదేశ్‌కు నాలుగు సార్లు ముఖ్యమంత్రిగాపనిచేసారు. బిఎస్‌పి వ్యవస్థాపకుడు కాన్షీరామ్ మాయావతిని తన రాజకీయ వారసురాలిగా రెండుదశాబ్దాల క్రితమే ప్రకటించారు.

# భారత్ బయోటెక్ నుంచి కొత్త కలరా వ్యాక్సిన్



**హైదరాబాద్, ఆగస్టు 27:** ప్రైవేటురంగ ఔషధ తయారీ కంపెని భారత్ బయోటెక్ మంగళవారం కలరా కొత్త వ్యాక్సిన్‌ను విడుదలచేసింది. హిల్‌చాల్‌గా పేర్కొంటున్న ఈ మౌఖిక వ్యాక్సిన్‌ను విడుదలచేస్తున్నట్లు వెల్లడించింది. హిల్ చాల్ లేదా బిబివి131ను కంపెనీ అమెరికాలోని మెర్క్, వెల్‌కమ్ ట్రస్టుల సౌజన్యంతో అభివృద్ధిచేసింది. కలరాను తుదముట్టించేందుకు ఈ ఔషధం ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని వెల్లడించింది. ప్రపంచ వ్యాప్తంగా నోటిద్వారా వేసుకునే వ్యాక్సిన్‌కు ఎంతో డిమాండ్ ఉంది. 100 మిలియన్ డోసుల వ్యాక్సిన్ అవసరమని తెలుస్తోంది. అయితే ఆమేరకు ఈ డోసుల కొరత తీవ్రంగా ఉన్నట్లు తేలింది. కేవలం ఒకే ఒక్క తయారీ సంస్థ ఉండటంతో ఈఔషధానికి తీవ్ర కొరత ఏర్పడింది. భారత్‌బయోటెక్ హైదరాబాద్, భువనేశ్వర్‌లలో భారీ స్థాయి ఉత్పత్తి సౌకర్యాలను ఏర్పాటుచేసుకుంది. సాలీనా 200 మిలియన్ డోసుల హిల్‌చాల్ ఔషధం ఉత్పత్తిచేయనున్నట్లుప్రకటించింది. క్లినికల్ అధ్యయనం, బహుళ అంచెల్లో జరిగిన పరీక్షలు మూడోదశ పరీక్షలు వ్యాక్సిన్‌భద్రతను, వ్యాధినిరోధకశక్తిని పెంచుతున్నట్లు ధృవీకరించారు. ప్రస్తుతం ఉన్న నోటిద్వారా వినియోగించే మందులకు ఎంతమాత్రం తగ్గదని ప్రజారోగ్యానికి ఎలాంటి హాని ఉండదని వెల్లడించింది. ఈ వ్యాక్సిన్ సింగిల్ డోస్ వ్యాక్సిన్ అని 14 ఏళ్ల వయసువారి వరకూ ఈ వ్యాక్సిన్ వాడవచ్చని, మరీ ముఖ్యంగా ఏడాదిపైబడిన పసికందులకు ఈ వ్యాక్సిన్ వేయవచ్చని కంపెనీ వెల్లడించింది.

# 'అమ్మ'కు మోహన్ లాల్ రాజీనామా



**తిరువనంతపురం, ఆగస్టు 27:** మళయాళం చలనచిత్ర నటీనటుల సంఘానికి అధ్యక్షుడుగా కొనసాగుతున్న మోహన్‌లాల్ తన పదవికి రాజీనామాచేసారు. అమ్మగా పిలిచే ఈ అసోసియేషన్‌లో అధ్యక్షుడుగా కొనసాగుతున్న మోహన్‌లాల్ కొందరు మాలివుడ్ పెద్దప్రముఖలపై అత్యాచారం ఆరోపణలు రావడంతో ప్రముఖులు కొందరు ఇప్పటికే తప్పుకోగా అధ్యక్ష పదవిలో కొనసాగడానికి సుముఖత వ్యక్తం చేయని మోహనల్‌లాల్ రాజీనామా చేసారు. ఆరోపణలు ఎదుర్కొంటున్న వారిలో నిర్మాత రంజిత్ బాలకృష్ణన్, నటుడు సిద్దికీ కూడా ఉన్నారు. మొత్తం కార్యనిర్వాహక కమిటీ సభ్యులు కూడా రాజీనామాలు చేసారు. అనంతరం అమ్మ ఒక ప్రకటన విడుదలచేసింది. నైతిక బాధ్యత వహిస్తూ అసోసియేషన్‌ను రద్దు చేస్తున్నట్లు తెలిపింది. కమిటీలో కొందరిపైనా ఆరోపణలు రావడంతో నైతికబాధ్యతగా మొత్తం కమిటీ సభ్యులు రాజీనామాలు సమర్పించారు. జస్టిస్ హేమ కమిటీ నివేదిక బహిర్గతం కావడంతో మాలివుడ్ పరిశ్రమ ప్రతిష్ట మసకబారింది. పరిశ్రమలో మహిళా సాంకేతిక సిబ్బంది, నటులు ఎదుర్కొంటున్న అవమానాలతో సుదీర్ఘ నివేదికను అందించారు. 2019లో ఈ కమిటీ నివేదిక ఇచ్చినా ఇప్పటివరకూ వెలుగులోకి రాలేదు. న్యాయపరమైన సవాళ్లను అధిగమించి తాజాగా ప్రభుత్వం విడుదలచేసింది. నటుడు బాబూరాజ్‌తో సహా అనేకమంది మళయాళం నటులపై వచ్చిన ఆరోపణలతో వారంతా కూడా రాజీనామాలుచేసారు. అమ్మకు బాబూరాజ్ కార్యదర్శిగా ఉన్నారు. ప్రస్తుతం రంజిత్ బాలకృష్ణన్, సిద్ధిఖీ, బాబూరాజ్‌ల తోపాటు మరో నటి మిను మునీర్‌కూడా ఎం ముకేష్, జయసూర్య వంటి మరో ఇద్దరుప్రముఖ నటులపై ఆరోపణలు చేసింది. తనపై భౌతికంగాను, అసభ్యకరంగా ప్రవర్తించారని, 2013లో ఒక సినిమా సెట్‌లో తనపట్ల అసభ్యంగా వ్యవహరించినట్లు తెలిపింది. మనియన్‌పిల్లరాజు అనే మరో చలనచిత్ర సంఘం సభ్యుడిపైనా మినూమునీర్ ఇదే ఆరోపణలుచేసారు. కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ ప్రత్యేక దర్యాప్తు కమిటీ సిట్‌ను ఏర్పాటుచేసి లైంగిక ఆరోపణలన్నింటిపైనా సమగ్రదర్యాప్తు చేయాలని ఆదేశించారు.

# 29 మందితో బిజెపి మూడో జాబితా



**శ్రీనగర్,ఆగస్టు 27:** జమ్ముకాశ్మీర్ ఎన్నికలకోసం భారతీయ జనతాపార్టీ మంగళవారం మరో 29 మంది అభ్యర్థులతో జాబితానుప్రకటించింది. దీనితో మొత్తం 45 స్థానాలకు బిజెపి జమ్ము కాశ్మీర్‌లో అభ్యర్థులను ప్రకటించినట్ల యింది. ముందురోజే పార్టీ 44 మందిని ప్రకటించినా తర్వాత రద్దుచేసి కేవలం 15 మంది అభ్యర్థులను మాత్రమే తొలివిడత పోలింగ్ జరిగే ఎన్నికల కోసమని ప్రకటించింది. ఆ తర్వాత మరో జాబితాను కేవలం ఒకే ఒక్క పేరుతో విడుదలచేసింది. పార్టీ రెండో విడత ఎన్నికలకోసం పది మంది అభ్యర్థులనుప్రకటించగా మూడోదశ ఎన్నికలకోసం 19 మంది అభ్యర్థులను ప్రకటించింది. రోహిత్ దూబే స్థానంలో ఈసారి బల్‌దేవ్‌రాజ్ శర్మను శ్రీమాతా వైష్ణోదేవి స్థానం నుంచి పోటీకి దించింది. దేవేందర్‌సింగ్ రాణాను నగ్రోటానుంచి సతీష్‌శర్మను భిల్లావర్‌నుంచి పోటీకి దించింది. మాజీ డిప్యూటి ముఖ్యమంత్రి నిర్మల్ సింగ్ ఈస్థానంనుంచి గత ఎన్నికల్లో పోటీచేసారు. అయితేనౌషేరాకు తన అభ్యర్థిని ఇప్పటికీ ప్రకటించలేదు. 2014లో ఇక్కడ బిజెపి అభ్యర్థి ప్రాతినిధ్యం వహించారు. ప్రస్తుత రాష్ట్ర అధ్యక్షుడు రవీందర్ రైనా ఆనాడు ఈస్థానం నుంచే గెలిచారు. గాంధీనగర్ స్థానంలో సీనియర్ నాయకుడు డిప్యూటి సిఎం కవీందర్ గుప్తా కూడా గత ఎన్నికల్లో గెలిచారు. కాంగ్రెస్; నేషనల్ కాన్ఫరెన్స్ పార్టీలు కూడా సోమవారం సీట్ల వాటాలను కూడా ఖరారుచేసుకున్నాయి. జమ్ముకాశ్మీర్‌లో 51స్థానాలకు ఎన్సీ, 32 స్థానాల్లో కాంగ్రెస్ పార్టీలు పోటీచేయాలని నిర్ణయించాయి. 90మంది సభ్యులున్న జమ్ము కాశ్మీర్ అసెంబ్లీకి మూడుదశల్లో ఎన్నికలు జరుగుతున్నాయి. సెప్టెంబరు 18, అక్టోబరు ఒకటవ తేదీమధ్యలోమూడు విడతలుగా జరుగుతున్నాయి. అక్టోబరు నాల్గవ తేదీ ఓట్లలెక్కింపు జరుగుతుంది. 2014లో బిజెపి ఆనాడు పిడిపి మెహబూబా ముఫ్తీతో కలిసి సంకీర్ణ ప్రభుత్వం ఏర్పాటుచేసింది. తర్వాత మద్దతును ఉపసంహరించుకుని రాష్ట్రపతి పాలన రావడం ఆపై 370వ అధికరణం రద్దు, రెండు ప్రాంతాలుగా జమ్ముకాశ్మీర్‌ను విభజించింది. అసెంబ్లీతో కూడిన జమ్ముకాశ్మీర్ కేంద్ర పాలిత ప్రాంతంగాను, అసెంబ్లీలేని కేంద్రపాలిత ప్రాంతంగా లడక్‌ను ఏర్పాటు చేసింది.

# హర్యానాలో జట్టుకట్టిన జేజేపీ, ఆజాద్ సమాజ్ పార్టీలు!

## 70 సీట్లలో జేజేపీ, 20 స్థానాల్లో ఆజాద్ సమాజ్ పోటీ



**చండీగఢ్, ఆగస్టు 27:** అసెంబ్లీ ఎన్నికలవేళ హర్యానాలో కొత్త పొత్తులు తెరపైకి వస్తున్నాయి. జన్‌నాయక్ జనతాపార్టీ, చంద్రశేఖర్ ఆజాద్ స్థాపించిన ఆజాద్ సమాజ్‌పార్టీలు మంగళవారం కూటమిగా జట్టుకట్టాయి. 90 అసెంబ్లీ స్థానాలకు పోటీచేయనున్నట్లు ప్రకటించాయి. 90 స్థానాల్లో దుష్యంత్ చౌతాలా జెజెపి 70 స్థానాల్లో పోటీచేయనుండగా ఆజాద్ సమాజ్ పార్టీ మిగిలిన 20 స్థానాల్లో పోటీ చేస్తుంది. జెజెపి చీఫ్ దుష్యంత్ చౌఐతాలా ఈ కూటమి ఏర్పడినట్లు ఆజాద్‌సమాజ్ పార్టీతోకలిసి అసెంబ్లీ ఎన్నికల్లో పోటీచేయనున్నట్లు ఢిల్లీలో ప్రకటించారు. చౌతాలా, చంద్రశేఖర్‌లు ఇద్దరూ కూడా రైతుల సంక్షేమానికి కట్టుబడి ఉంటామని, యువ ప్రభుత్వం ఏర్పాటుకు కృషిచేస్తామని హామీ ఇచ్చారు. మాజీ హోంమంత్రి అనిల్‌విజ్ ముందురోజే హర్యానాల్లో జరిగే ఎన్నికల్లో మళ్లీ బిజెపిదే గెలుపు అని ప్రకటించిన సంగతి తెలిసిందే. కాంగ్రెస్ పార్టీని సులువుగా ఓడించేస్తామని మంత్రి తెలిపారు. ఎన్నికలకు ముందు నలుగురు ఎమ్మెల్యేలు రాజీనామాచేసి బిజెపిలో చేరడం జెజెపికి ఒక షాక్ అనే చెప్పాలి. మొత్తం పదిమందిలో ఆరుగురు ఎమ్మెల్యేలు పార్టీని వీడారు. నలుగురు ఎమ్మెల్యేల్లో మాజీ మంత్రి అనేఊప్ ధనక్, దేవేందర్ బబ్లి, రామ్‌కరణ కాలా, ఈశ్వర్‌సింగ్‌లున్నారు. వ్యక్తిగత కారణాలతో రాజీనామా చేసినట్లు వారు ప్రకటించారు. కేవలం ఇపుడు జెజెపికి ముగ్గురు మాత్రమే ఉన్నారు. వారు నైనా చౌతాలా అంటే దుష్యంత్ చౌతాలా తల్లి భద్ర స్థానంలో కొనసాగుతున్నారు. దుష్యంత్ కూడా ఎమ్మెల్యేగా ఉఛ్‌నా కలన్‌నుంచి పోటీచేసి గెలిచారు.

# కేజ్రీవాల్ జ్యుడీషియల్ కస్టడీ సెప్టెంబరు 3వరకూ పొడిగింపు



**న్యూఢిల్లీ, ఆగస్టు 27:** ఢిల్లీ లిక్కర్‌పాలసీకి సిబిఐ నమోదుచేసినకేసులో సీఎం అరవింద్ కేజ్రీవాల్‌కు ఎలాంటి ఊపశమనం లభించలేదు. కేజ్రీవాల్ జ్యుడిషియల్‌కస్టడీని సెప్టెంబరు 3వ తేదీవరకూ రౌస్ అవెన్యూకోర్టుప్రత్యేక న్యాయమూర్తి కావేరి బవేజా మంగళవారం పొడిగించారు. అంతకుముందు విధించిన కస్టడీ గడువు నేటితోముగియడంతో కేజ్రీవాల్‌ను విడియె కాన్ఫరెన్స్ ద్వారా కోర్టుముందు హాజరుపరిచారు.సిబిఐ దాఖలుచేసిన నాలుగో ఛార్జి షీటుపై నిర్ణయాన్ని కూడా రౌస్‌అవెన్యూ కోర్టు రిజర్వు చేసింది.ఈ ఛార్జిషీటులో కేజ్రీవాల్, మరో ఐదు గురిపేర్లను సిబిఐ చేర్చింది. సెప్టెం బరు 3న దీనిపై కోర్టు విచారణ జరపనున్నది. సిబిఐ ఈడీ దర్యాప్తుచేస్తున్న ఎక్సైజ్ పాలసీ స్కామ్‌కు సంబంధించిన మనీలాండరింగ్ కేసులో ఆప్ చీఫ్‌కేజ్రీవాల్ ఢిల్లీలోని తీహార్ జైలులో ఉన్నారు. కాగా ఎక్సైజ్‌పాలసీ కేసులో బెయిల్‌కోరుతూ కేజ్రీవాల్ దాఖలుచేసిన పిటిషన్‌పై విచారణను సెప్టెంబరు ఐదవతేదీకి సుప్రీంకోర్టు వాయిదా వేసింది. అఫిడవిట్ సమర్పించేందుకు మరింత గడువు కావాలని సిబిఐ కోరడంతో సుప్రీం నిర్ణయం ప్రకటించింది.తనకు బెయిల్ మంజూరుచేయాలని కోరుతూ ఒక పిటిషన్, సిబిఐ తనను అరెస్టుచేయడాన్ని సవాల్ చేస్తూ మరో పిటిషన్‌ను కేజ్రీవాల్ దాఖలుచేసిన సంగతి తెలిసిందే.



# జపాన్‌కు తుఫాన్ ముప్పు..

# విమానాలు, బుల్లెట్ రైళ్ల రద్దు

**టోక్యో, ఆగస్టు 27:** టైఫూన్ షాన్‌షాన్ జపాన్‌ను వణికిస్తోంది. దేశంలోని పలుప్రాంతాలు ఈదురు గాలులతో అతలాకుతలమవుతున్నాయి. భారీ వర్షాల కారణంగా దేశప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. షాన్‌షాన్ ప్రభావంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. పలు విమాన సర్వీసులు, బుల్లెట్ రైళ్లను రద్దు చేసినట్లు స్థానిక మీడియా కథనాలు పేర్కొన్నాయి. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల వల్ల జనజీవనం అస్తవ్యస్తంగా మారింది. ప్రస్తుతం టైఫూన్ షాన్ షాన్ దక్షిణ అమామి వైపుగా కదులు తున్నట్లు తెలుస్తోంది. గంటకు 216 కిలోమీటర్ల వేగంతో వెళుతున్నట్లు వాతావరణ శాఖ పేర్కొంది. భారీ వర్షాల కారణంగా హామా మత్సు, తోయోహాషి మధ్య బుల్లెట్ రైళ్ల సర్వీ సులను రద్దు చేయాల్సి వచ్చింది. కొన్నిగంటల తర్వాత సేవలను పునరుద్ధరించారు. మరికొన్ని ప్రాంతాల్లో కూడా హైస్పీడ్, లోకల్ రైళ్ల ప్రయాణం ఆలస్యమైనట్లు జపాన్ రైల్వే ప్రకటనలో పేర్కొంది. అనేక విమాన సర్వీ సులు, బుల్లెట్ రైళ్ల రాకపోకలను రద్దు చేశారు. రెండు రోజుల వ్యవధిలోనే దేశీయంగా 116 విమాన సర్వీసులను, అంతర్జాతీయంగా ఆరువిమానాలను రద్దు చేసినట్లు జపాన్ ఎయిర్‌లైన్స్ వెల్లడించింది. టైఫూన్ షాన్‌షాన్ కదలి కలను బట్టి మరికొన్ని రైళ్ల సర్వీసులను రద్దు చేసే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

# పుతిన్‌కు మోడీ ఫోన్.. ఉక్రెయిన్ పర్యటనపై చర్చ



**న్యూఢిల్లీ, ఆగస్టు 27:** ఉక్రెయిన్‌లో ఇటీవల పర్యటించిన ప్రధాని నరేంద్రమోడీ.. చర్చలు, సంప్రదింపులతో వివాదాన్ని పరిష్కరించుకోవాలని సూచించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో రష్యా అధ్యక్షుడు పుతిన్‌కు ఫోన్ చేసిన ప్రధాని మోడీ.. ఉక్రెయిన్ పర్యటన వివరాలను పంచుకోవడంతోపాటు సంక్షోభానికి ముగింపు పలికే మార్గాలపై తన అభిప్రాయాలు పంచుకున్నారు. 'ఇరు దేశాల మధ్య ప్రత్యేక, వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయడానికి తీసుకోవాల్సిన చర్యలపై చర్చించాం. రష్యా-ఉక్రెయిన్ మధ్య నెలకొన్న వివాదంపై అభిప్రాయాలను పంచుకున్నాం. శాంతియుత మార్గాల్లో సంక్షోభానికి ముగింపు పలకడం, అక్కడ శాంతి-స్థిరత్వం కోసం భారత్ పూర్తి మద్దతు అందిస్తుందని పునరుద్ఘాటించా' అని ప్రధాని మోడీ 'ఎక్స్'లో పేర్కొన్నారు. మరోవైపు, ఉక్రెయిన్‌లో ఇటీవల పర్యటించిన ప్రధాని మోడీపై అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ ప్రశంసలు కురిపించారు. తన పర్యటన ద్వారా మోడీ శాంతి సందేశం పంపారని కొనియాడారు. అక్కడ కొనసాగుతున్న మానవతా సాయానికి మద్దతుగా నిలిచారని బైడెన్ వ్యాఖ్యానించారు.

# కాశ్మీర్ ఎన్నికలకు నిషేధిత సంస్థ మాజీ సభ్యుల నామినేషన్



**న్యూఢిల్లీ, ఆగస్టు 27:** జమ్మూకాశ్మీర్ శాసనసభకు మూడు దశల్లో ఎన్నికలు జరగనున్నాయి. తొలిదశ విడత పోలింగ్‌కు నామినేషన్ దాఖలు చేయడానికి మంగళవారమే చివరిరోజు కావడంతో పలువురు అభ్యర్థులు నామినేషన్లు సమర్పించారు. ఈ క్రమంలో నిషేధిత సంస్థ 'జమాతే ఇస్లామీ-జమ్మూకాశ్మీర్ (జెఐజెకె)'కు చెందిన పలువురు మాజీ సభ్యులు నామినేషన్ వేసి, ఎన్నికల్లో పోటీకి సిద్ధమయ్యారు. సంస్థ మాజీ చీఫ్ తలత్ మాజీద్, సర్జన్ బర్కతీ, సయార్ అహ్మద్ రేషీ తదితరులు స్వతంత్ర అభ్యర్థులుగా నామినేషన్‌లు సమర్పించారు.

జమాతే ఇస్లామీ.. జమ్మూ-కాశ్మీర్‌లో అతిపెద్ద రాజకీయ, మతపరమైన సంస్థ. దీనికి పాఠశాలలు, ఇతర సామాజిక మౌలిక సదుపాయాలతో కూడిన భారీ నెట్‌వర్క్ ఉండేది. అయితే, ఈ సంస్థ ఉగ్రవాదానికి మద్దతు ఇస్తోందన్న ఆరోపణలు ఉన్నాయి. 1990ల్లో కాశ్మీర్‌లో ఉగ్రవాద సంస్థ అయిన 'హిజ్బుల్ ముజాహిదీన్'కు సైద్ధాంతిక మార్గదర్శిగా దీనికి పేరుంది. ఈ క్రమంలోనే.. 2019 ఫిబ్రవరి 28న కేంద్రం దీన్ని చట్టవిరుద్ధమైన సంస్థగా ప్రకటించి నిషేధించింది. ఈ యేడాది ఫిబ్రవరిలో ఆ నిషేధాన్ని పొడిగించారు. దేశ భద్రత, సమగ్రత, సార్వభౌమాధికారానికి వ్యతిరేకంగా ఈ సంస్థ తన కార్యకలాపాలను కొనసాగిస్తున్నట్లు గుర్తించామని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా ఆ సందర్భంగా తెలిపారు. 2019లో ఆర్టికల్ 370 రద్దవడంతో రాష్ట్ర హోదా కోల్పోయి కేంద్రపాలిత ప్రాంతంగా మారిన తర్వాత జమ్మూకాశ్మీర్ అసెంబ్లీకి ఎన్నికలు జరగడం ఇదే తొలిసారి. చివరిసారి 2014లో ఐదు దశల్లో ఎన్నికలు జరిగాయి. ఈసారి మూడు విడతల్లోనే ఎన్నికల ప్రక్రియను పూర్తి చేయనున్నారు. మొత్తం 90 అసెంబ్లీ స్థానాలకు గానూ.. తొలిదశలో 24 అసెంబ్లీ స్థానాలకు, రెండు, మూడు దశల్లో వరుసగా 26, 40 స్థానాలకు పోలింగ్ జరగనుంది. సెప్టెంబరు 18న తొలి విడత, సెప్టెంబరు 25న రెండో విడత, అక్టోబరు 1న మూడో విడత పోలింగ్ నిర్వహించనున్నారు. అక్టోబరు 4న ఫలితాలు వెల్లడికానున్నాయి. ఇదిలా ఉంటే.. బిజెపి 29 మంది అభ్యర్థులతో కూడి మూడో జాబితాను తాజాగా విడుదల చేసింది.

# పక్కపక్కనే భారత్, చైనా యుద్ధ నౌకలు..

# శ్రీలంక తీరంలో అనూహ్య పరిణామం





**న్యూఢిల్లీ, ఆగస్టు 27:** ఓ వైపు లద్దాఖ్ సరిహద్దులో సైనిక ప్రతిష్టంభన మరోవైపు హిందూ మహాసముద్రంలో పట్టుకోసం ప్రయత్నాలు ఇలా అనేక అంశాల్లో గత కొంతకాలంగా భారత్, చైనా మధ్య ఉద్రిక్తతలు కొనసాగుతున్నాయి. ఈ పరిణామాల వేళ అనూహ్య సంఘటన చోటు చేసుకుంది. శ్రీలంక తీరంలో ఇరుదేశాల యుద్ధనౌకలు పక్కపక్కనే లంగరేశాయి. క్షిపణి విధ్వంసక భారత యుద్ధ నౌక ఐఎన్ఎస్ ముంబయి సోమవారం అధికారిక పర్యటన నిమిత్తం కొలంబో తీరానికి చేరుకుంది. అదే సమయంలో చైనాకు చెందిన మూడు యుద్ధ నౌకలు 'హీ ఫీ', 'వుజిషాన్', 'క్విలియాన్‌షాన్' కూడా ఇదే పోర్టుకు అధికారిక పర్యటనకు వచ్చాయని శ్రీలంక నేవీ ఓ ప్రకటనలో వెల్లడించింది. మూడు రోజుల పర్యటన నిమిత్తం ఐఎన్ఎస్ ముంబయి శ్రీలంక తీరానికి వెళ్లింది. 163 మీటర్ల పొడవైన ఈ డెస్ట్రాయర్‌లో 410 మంది సిబ్బంది ఉన్నారు. ఈ నౌకకు 2001లో భారత నేవీలోకి తీసుకున్నారు. ఈ నౌక శ్రీలంక పోర్ట్‌కు వెళ్లడం ఇదే తొలిసారి. శ్రీలంక నౌకాదళంతో కలిసి ఇది పలు కార్యక్రమాల్లో పాల్గొననుంది. ఇక ఐఎన్ఎస్ ముంబయి కొలంబో తీరంలోఉన్న సమయంలోనే చైనా యుద్ధనౌకలు కూడా అక్కడకు చేరుకోవడం ప్రాధాన్యం సంతరించుకుంది. హీఫీ యుద్ధనౌకలో 267 మంది, వుజిషాన్‌లో 872 మంది, క్విలియాన్‌షాన్‌లో 334 మంది చైనీస్ సిబ్బంది ఉన్నారు. ఇవి హిందూ మహాసముద్రంలోకి ప్రవేశించినప్పటికీ వీటి కదలికలను భారత నేవీ ఎప్పటికప్పుడు నిశితంగా పరిశీలిస్తూనే ఉన్నట్లు అధికారులు వెల్లడించారు.




# నేటి నుండి పారాలింపిక్స్ ప్రారంభం

## 22 క్రీడల్లో 4,400 మంది అథ్లెట్లు.. భారత్ నుండి 84 మంది

**ఢిల్లీ:** పారిస్ వేదికగా పారాలింపిక్స్-2024 క్రీడలు ఈ నెల 28వ తేదీ నుండి ప్రారంభం కాబోతున్నాయి. ఈ క్రీడల ఓపెనింగ్ ఈవెంట్‌కు భారత్ తరపున పతాకధారులుగా భాగ్యశ్రీ జాధవ్, సుమిత్ అంతిల్ వ్యవహరించనున్నారు. ఈ పారాలింపిక్స్ క్రీడా పోటీలు సెప్టెంబరు 8 వరకూ జరగనున్నాయి. ప్రపంచవ్యాప్తంగా 4,400 మంది అథ్లెట్లు మొత్తం 22 క్రీడల్లో పాల్గొననున్నారు. అదే సమయంలో ఈ ఒలింపిక్స్ కోసం భారత్ నుండి 84 మంది అథ్లెట్లు పోటీ పడుతున్నారు. ఇందుకు అనుగుణంగా పారా ఒలింపిక్స్ బరిలోకి దిగడం కోసం భారత్ అథ్లెట్లు సిద్ధమయ్యారు. పారిస్ ఒలింపిక్స్‌లో పతకాల పంట పంట పండిస్తారని భారత్ అథ్లెట్లపై పెట్టుకున్న ఆశలు అడియాలయ్యాయి. ఒక్క స్వర్ణమైనా సాధించ లేకపోయారు. ఇప్పుడా లోటు తీర్చేందుకు పసిడి పతక మోత మోగించేందుకు పారావీరులు సైఅంటున్నారు. దీంతో బుధవారం ప్రారంభమవుతున్న పారాలింపిక్స్‌లో పతకాలపై భారత్ అథ్లెట్లు కన్నేశారు. వీరిలో కొంత మంది ఏదో పతకం కాదు కచ్చితంగా స్వర్ణం సాధించే పట్టుదలతో ఉన్నారు. ఇక గత టోక్యో పారాలింపిక్స్‌లో 54 మంది భారత్ నుండి బరిలోకి దిగగా, అందులో 5 స్వర్ణాలు, 8 రజతాలు, 6 కాంస్యాలు వచ్చాయి. మొత్తం 19 పతకాలతో 24వ స్థానంలో నిలిచింది. ఈ సారి మరిన్ని పతకాలు లక్ష్య సాధన దిశగా భారత్ అథ్లెట్లు బరిలోకి దిగనున్నారు. పారాలింపిక్స్‌లో భారత్ అథ్లెట్లు అథ్లెటిక్స్ విభాగంలో అత్యధిక మంది పాల్గొననున్నారు. అలాగే ఆర్చరీ, బ్యాడ్మింటన్, కనావో, సైక్లింగ్, బ్లైండ్ జూడో, రోయింగ్, షూటింగ్, స్విమ్మింగ్, టేబుల్ టెన్నిస్ విభాగాల్లో పోటీలోకి దిగుతున్నారు.

# వరల్డ్ టెస్ట్‌లో పాక్‌కు షాక్

## ఫైనల్స్ నుండి ఔట్!

### బంగ్లా చేతిలో ఓటమితో ప్రణాళిక రివర్స్

### హ్యాట్రిక్ కొట్టనున్న టీమిండియా

**ఢిల్లీ:** వచ్చే వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ టోర్నీలో దాయాది దేశం పాకిస్థాన్‌కు ఆదిలోనే షాక్ తగిలినట్లయింది. ఛాంపియన్‌షిప్‌పై భారీ ప్రణాళిక వేసుకున్న పాక్ క్రికెట్ జట్టు బంగ్లాదేశ్ చేతిలో చావుదెబ్బతినడంతో అది రివర్స్ అయింది. ఇక భారత్ హ్యాట్రిక్ కొట్టేందుకు అవకాశాలు మరింత మెరుగుపడ్డాయి. త్వరలో జరిగే వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ టోర్నీకి కూడా ఫైనల్స్‌కు చేరిన అతి పెద్ద పోటీదారుగా భారత్ తలపడనుంది. మరోవైపు పాకిస్థాన్ జట్టు మొదటి సీజను నుండి నిరంతరం విఫలమవుతూ ఉంది. ఈ ఛాంపియన్‌షిప్ టోర్నీలో పాకిస్థాన్ ఫైనల్‌కు చేరాలంటే దాదాపు అసాధ్యాన్ని సుసాధ్యం చేయాల్సి ఉంటుంది. ఈ ఛాంపియనషిప్ సైకిల్‌ను పాక్ గొప్పగా ప్రారంభించింది. స్వదేశంలో శ్రీలంకను తన మొదటి సిరీస్‌లో 2-0తో ఓడించింది. అయితే ఆ తర్వాత కష్టతరమైన టెస్ట్ ఆస్ట్రేలియాలో జరిగింది. ఫలితం ఊహించిన విధంగానే ఉంది. 0-3 తతేడాతో క్లీన్ స్వీప్‌తో సిరీస్‌ను కోల్పోయింది. అయినప్పటికీ ఫైనల్‌కు చేరుకోవడానికి పాకిస్థాన్‌కు ఇంకా 3 హోమ్ టెస్ట్ సిరీస్‌లు మిగిలి ఉన్నాయి. అందులు మొదటి సిరీస్ బాంగ్లాదేశ్‌తో జరిగింది. రావల్పిండి వేదికగా జరిగిన తొలి టెస్టులో బాంగ్లా 10 వికెట్ల తేడాతో పాక్‌పై విజయం సాధించింది. దీంతో పాక్ పాయింట్ల పట్టికలో 8వ స్థానానికి పడిపోయింది. ఈ ఒక్క ఓటమితో పాకిస్థాన్ ఫైనల్ చేరే అవకాశాలు దాదాపు దూరమయ్యాయి. లార్డ్స్‌లో జరిగే ఫైనల్‌కు చేరుకోవడానికి పాకిస్తాన్ ఇప్పుడు తమ మిగిలిన 8 టెస్టులు లేదా కనీసం 7 టెస్టులు గెలవాల్సి ఉంటుంది. ఇది పాక్‌కు దాదాపు అసాధ్యమే అవుతుంది. పాక్ తదుపరి టెస్ట్ బంగ్లాదేశ్‌తో ఆడాల్సి ఉంది. ఆ తర్వాత ఇంగ్లండ్ జట్టు 3 మ్యాచ్‌ల సిరీస్ కోసం పాకిస్థాన్‌లో పర్యటించనుంది. పాక్ ఇంగ్లండ్ టూర్ గమనిస్తే ఇందులో కూడా మూడు మ్యాచ్‌లు గెలిచే అవకాశం కనిపించడం లేదు. తదుపరి 2వ టెస్టు కోసం దక్షిణాఫ్రికా పర్యటించాల్సింది. ఇక్కడ కూడా విజయం దాదాపు అసాధ్యం. వెస్టిండీస్‌తో 2 మ్యాచ్‌లు ఆడాల్సిన చివరి సిరీస్ స్వదేశంలో జరుగుతుంది. ఇక టీమిండియా ప్రస్తుతం మూడు సిరీస్‌లు ఆడి నంబర్ 1లో ఉంది. ఇప్పుడు బంగ్లాదేశ్‌తో 2 టెస్టులు, న్యూజిలాండ్‌తో 3 టెస్టులు ఆడాల్సి ఉంది. ఇందులో టీమిండియా కనీసం 4 మ్యాచ్‌లోనైనా సులువుగా గెలుపొందడం ద్వారా తన స్థానాన్ని మరింత పటిష్టం చేసుకుంటుంది. టీమిండియా చివరి సిరీస్ ఆస్ట్రేలియా పర్యటనలో ఉంది. ఇది చాలా ముఖ్యమ ఐన సవాల్. ఇక్కడ 5 టెస్ట్ మ్యాచ్‌లు జరగనున్నాయి. ఇవి నిర్ణయాత్మకమైనవిగా మారుతాయి. కనీసం ఇక్కడ జరిగిన టెస్టులో నైనా గెలిచి రెండు డ్రాలు సాధించడంలో టీమిండియా సఫలమైతే వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్ ఆడటం ఖాయం. గత ఆస్ట్రేలియా పర్యటనలో టీమిండియా సిరీస్ గెలిచినప్పటికీ ఈ సారి కూడా దానిని తేలికగా తీసుకునే పరిస్థితి మాత్రం లేదు.





# నెదర్లాండ్స్‌పై కెనడా సూపర్ విక్టరీ

**ఢిల్లీ:** వరుస విజయాలతో దూసుకుపోతున్న నెదర్లాండ్స్‌కు బిగ్ షాక్ తగిలింది. ముక్కోణపు టోర్నీలో ఆతిధ్య నెదర్లాండ్స్ జట్టు కెనడా చేతిలో మట్టికరిచింది. 8 పరుగుల తేడాతో కెనడా సూపర్ విక్టరీకొట్టింది. ఈ టోర్నీలో నెద ర్లాండ్స్‌కు ఇది తొఇ పరాజయం కాగా, కెన డాకు మొదటి విజయం. టోర్నీలో భాగంగా నెదర్లాండ్స్‌లో జరిగిన మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన కెనడా నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 132 పరుగులు చేసింది. ఆ తర్వాత బ్యాటింగ్‌కు దిగిన నెదర్లాండ్స్ 20 ఓవర్లలో 8 వికెట్లు కోల్పోయి 124 పరుగులకే పరిమితమై ఓటమిపాలైంది. తొలుత బ్యాటింగ్ చేసిన కెనడా శ్రేయయస్ మొవ్వ 33 పరుగులు, సాద్ బిన్ జాఫర్ 33 పరుగులతో రాణించడంతో జట్టు ఓ మోస్తరు స్కోర్ చేసింది. కెనడా ఇన్నింగ్స్‌లో ఆరోన్ జాన్సన్, పఠాన్, రవీంద్రపాల్ డకౌట్లు కాగా, నికోలస్ కిర్టన్ 13 పరుగులు, హర్ష్ ధాకర్ 10 పరుగులు, పర్వీన్ కుమార్ 4 పరుగులు, అచల్ కుమార్ 9 పరుగులు, డిల్లన్ హేలిగర్ 12 పరుగులు చేసి ఔటయ్యారు. డచ్ బౌలర్లలో కైల్ క్లెయిన్, వాన్ మీకెరెన్ తలో మూడు వికెట్లు పడగొట్టగా, డొరామ్ 2 వికెట్లు, విక్రమ్‌జిత్ సింగ్ ఒక వికెట్ దక్కించుకున్నారు. ఇక 133 పరుగుల స్వల్ప లక్ష్యాన్ని కెనడా బౌలర్లు విజయవంతంగా కాపాడుకున్నారు. కెనడా బౌలర్లు కట్టుదిట్టంగా బౌలింగ్ చేయడంతో పాటు, అత్యంత పొదుపుగా బౌలింగ్ చేయడంతో నెదర్లాండ్స్ 20 ఓవర్లలో 124 పరుగులకే పరిమితం కావాల్సి వచ్చింది. పర్వీన్ కుమార్, కలీమ్ సనా తలో రెండు వికెట్లు పడగొట్టగా, హేలిగర్, సద్ బిన్ జాఫర్ చెరో వికెట్ ను దక్కించుకున్నారు.



# జన్మాష్టమి సేల్స్ టర్నోవర్ రూ.25 వేల కోట్లు

**న్యూఢిల్లీ, ఆగస్టు 27:** శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా దేశవ్యాప్తంగా రూ. 25వేల కోట్ల వ్యాపారం జరిగిందని వ్యాపారుల సంఘాల సమాఖ్య కైయిట్ వెల్లడించింది. పూలు పండ్లు మిఠాయిలు, పూజాసామగ్రి అలంకరణ వస్తువులు పాలు పెరుగు వెన్న డ్రైఫ్రూట్స్ పెద్ద ఎత్తున అమ్ముడయినట్లు కెయిట్ జాతీయ కార్యదర్శి ఎంపి ప్రవీణ్ ఖండేల్వాల్ తెలిపారు. డిజిటల్ శకటాలు, సెల్ఫీ పాయింట్లు ఈసారి ఉత్సవాల్లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచినట్లుఖండేల్వాల్ తెలిపారు. దేశవ్యాప్తంగా ప్రధాననగరాలు, పల్లెల్లో ఈనెల 26న పెద్ద ఎత్తున జన్మాష్టమి వేడుకలు జరిగాయి. మరోవైపు రాఖీ పండుగకూడా వచినచంది. ఇందుకోసం సుమారు 12 వేల కోట్ల వ్యాపారం జరిగిందనికైయిట్ అంచనావేసింది. 2022లో ఈపండుగకు ఏడువేల కోట్లు, 2021లో ఆరువేల కోట్లు, 2020లో ఐదువేల కోట్ల విలువచేసే విక్రయాలు జరిగినట్లు తేలింది. పండుగల సందర్భంగా పెద్ద ఎత్తున కొనుగోళ్లు జరుగుతున్నాయని ప్రజలు వేడుకలు ఘనంగా నిర్వహించుకునేందుకు మొగ్గుచూపుతున్నట్లుఖండేల్వాల్ అన్నారు.

# ఏడువేల కోట్లతో బజాజ్ హౌసింగ్‌ఫైనాన్స్ ఐపిఒ!




**ముంబయి, ఆగస్టు 27:** ఐపిఒల్లోకి మరో భారీ సంస్థ వస్తోంది. బజాజ్ హౌసింగ్‌ఫైనాన్స్ ఏడు వేల కోట్ల ఐపిఒకు సిద్ధం అవుతోంది సెప్టెంబరులోనే దలాల్‌స్ట్రీట్‌కు వచ్చేవిధంగా కసరత్తులు ముమ్మరంచేసింది. బజాజ్ ఫైనాన్స్‌కు అనుబంధంగా ఉన్న హౌసింగ్‌ఫైనాన్స్ ఐపిఒ స్టాక్ మార్కెట్లను ఒక కుదుపు కుదుపుతుందని అంచనా. ఆర్థికరంగంలో ఈ ఐపిఒ ఒక కొత్త బజ్‌ను సృష్టించింది. ఇన్వెస్టర్లు ఇక ఇష్యూధర, బిడ్డింగ్ తేదీలకోసమే ఆశగా చూస్తున్నారు. వ్యూహాత్మక మూలధన సమీకరణలోభాగంగా బజాజ్ హౌసింగ్ ఫైనాన్స్ ఐపిఒకు రావాలనినిర్ణయించింది. ఆర్బీఐ నిబంధనలను పూరిస్తూనే క్యాపిటల్ మారెనకట్లకు వసానతమని చెపుతోంది. నాన్‌బ్యాంకింగ్ ఫైనాన్స్ కంపెనీలు విధిగా స్టాక్ ఎక్ఛేంజిల్లో వచ్చేనెల చివరినాటికి విధిగా లిస్టింగ్ కావాలని ఆర్బీఐ ఆదేశించింది. ఈ గడువు లోపే బజాజ్ హైసింగ్‌ఫైనాన్స్ తన ముసాయిదా ఐపిఒ దరఖాస్తులను సెబీకి అందచేసింది. గత జూన్‌లోనే ఏడు వేలకోట్ల ఐపిఒకు రావాలని దరఖాస్తులుచేసింది. షేర్ల తాజా విడుదల, ఆఫర్‌ఫర్ సేల్ విధానంలో కూడా నిధులు సమీకరిస్తుంది. ఇక బజాజ్‌ఫైనాన్స్ ఐపిఒ నాలుగువేలకోట్లకు జారీ అవుతోంది. అదనపు షేర్లను మూడువేల కోట్ల విలువైన వాటిని ఆఫర్‌ఫర్‌సేల్‌రూటులో జారీచేస్తోంది. ముందు బజాజ్‌హౌసింగ్ ఫైనాన్స్ మూలధన బేస్‌ను పెంచేందుకే ఈ ఐపిఒలతో నిధుల సమీకరణ చేపట్టింది. ఇందులో ఉద్యోగులకోసం కూడా కొన్ని షేర్లుకేటాయించాలనినిర్ణయించినట్లు సమాచారం. పదిరూపాయల ముఖవిలువ కలిగిన షేర్లను అర్హులైన ప్రమోటర్లకు కూడా కేటాయింపు ఉంటుంది. వ్యక్తులు, అవిభాజ్య హిందూ కుటుంబాలనుంచి ఉన్న ప్రమోటర్ల పబ్లిక్ ఈక్విటీ యాజమాన్యానికి వీటినికేటాయిస్తారు.




Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.